1

ధర్మవిప్లవం

(సాంఘిక నవల)

రమేశచంద్రదత్తు



వెరైటీ ఏజన్సీస్‌వారి
అరుణ ప్రచురణలు
గవర్నరుపేట, బెజవాడ.

ప్రథమ ముద్రణ '47

అనువాదకులు

శ్రీ పురాణం కుమారరాఘవశాస్త్రి, బి, ఏ.

ప్రతి వెల 1-4-0

శ్రీ అజంతా ఆర్టు ప్రింటర్సు

Q H. K. 111 for Q. H- K. 58. 1000 copies

ధర్మ విప్లవం

రమేశచంద్రదత్తు

4

అరుణ ప్రచురణలు

సంపాదకుడు

కంభంమెట్టు సత్యనారాయణరావు

[illegible]

ఆమె తన చంటిపుత్రుడిని దగ్గర కూచోబెట్టుకుని మాటలు నేర్పుతూ ఉంది. వాడు వచ్చీరాని ముద్దుమాటలు పలుకుతోంటే ఆ తల్లి హృదయం ఆనందంతో పొంగిపోతున్నది.

"మా బుజ్జినాన్నగాడే!"_అన్నదామె వాత్సల్యపిచ్చిలాగా కొడుకును అవలోకిస్తూ.

"పిచ్చినాన్నగాడే!"_అన్నాడు చంటి కుర్రవాడు అనుకరిస్తూ. అనుకరణ కాక వాడికేం తెలుసు?

"భలే ఉషార్!"

"భలే ఉషాల్!"

"మీ పెద్దమ్మగారింటికి వెళదాం"

"వెళదాం"

"పెద్దమ్మ నిన్ను వొళ్ళో కూచోబెట్టుకుని మీగడపాలు తాగిస్తుంది"

"పాలు తాగిత్తుంది"

"బర్ఫీ, జాంగిరీ పూరాగా తినిపిస్తుంది"

"పూరాగా తినిపిత్తుంది"

"మీ నాన్నగారు___"

"నాన్నగాలు___"

"ఇవాళ వచ్చేస్తారు. నీకు బొమ్మలూ అవీ తెస్తారు"

"బొమ్మలూ అవీ తెత్తాలు"

"నిన్ను ఎత్తుకుంటారు"

"ఎత్తుకుంతాలు"

"మోటార్లో [illegible] షికారు చేస్తారు"

"చేత్తాలు"

"నువ్వు కూడా వారికి ముద్దివ్వటం మరచిపోవద్దు సుమా"

ఈ విధంగా తల్లీకొడుకులు ఆనందాలాపంలో మునిగివున్నారు. "మరచిపోకుండా ముద్దివ్వటం ఎవరికేమిటి?" అంటూ ఒక [illegible] లికి వచ్చింది. వచ్చి నవ్వుతూ "అయితే ఆయన [illegible] ముద్దెట్టుకుంటాడు? భార్యనా? బిడ్డనా? అదే! ఇవాళ [illegible]

ఏమో కొత్తగా ఉందే! ఎక్కడ చూచినా ఏదో సింగారమే నే!" అన్నదామె.

ఔను; ఇటూబిడకూడా సింగారించుకుంటూనే ఉంది. ఒక అద్దం ముందు కూచుని దువ్వెన పుచ్చుకుని తల దువ్వుకుంటోంది. ఒకవైపున తమలపాకుల పళ్ళెం ఉంది. మరొకవంక శృంగారసామగ్రి అంతా ఉంది. విడి విడిగా ఆ వస్తుసామగ్రి పేర్లన్నీ పడుచుదనపు గడుసరిపడుచులకే గాని మనకు తెలియవు.

తుమ్మెదరెక్కలకన్నా నలుపెక్కి ఉన్న ఆ దీర్ఘ కేశపాశంలో మాటి మాటికీ దువ్వెనగుచ్చి లాగుతోంటే తామరతూడులకన్నా కోమలమైన ఆమె హస్తాల బంగారుగాజులు మంజులశబ్దం చేస్తున్నాయి. మెడలో బంగారు గొలుసు ఉన్నతవక్షోభాగంమీద మెరుగులు గ్రక్కుతోంది. ఎర్రని పెదవులమీద మందహాసం వెన్నెలలు చిలుకుతోంది. అద్దాలవంటి తనమధురమోహనస్వరూపమూర్తి అద్దములో ప్రతిఫలిస్తోంటే ఆమె చూచుకొని తనకు తానే ముగ్ధురాలయిపోతున్నది కాబోలు! ఆశ్చర్యచకితములౌతున్నవి ఆమె కళ్లు. అనేక దేవతల పటాలు గోడలకు తగిలించి ఉన్నాయి. వాటిలో శ్రీరామచంద్రమూర్తి పటం చాల శోభావంతంగా ఉంది. ఆయన సీతాసమేతుడై ఒక సింహాసనంపై ఆసీనుడై ఉన్నాడు. ఆ పటానికి అటూ ఇటూ సావిత్రీసత్యవంతుల, నలదమయంతుల — ఇంకా అనేక చిరస్మరణీయులైన పూర్వకాలపు యువతీయువకుల చిత్రాలుకూడా ఉన్నాయి.

కుర్రవాడు ఆప్రక్కనే ఒక మంచంమీద కూచుని ఆడుకుంటున్నాడు. వాడికి తల్లి ఏవేవో మాటలు నేర్పుతూ ఉంది. మధ్య మధ్య హృదయం ఏదో ఆవేశభరితమై ఆమె మెల్లగా పాడుతున్నది కూడాను. ఇదంతా చూచి ఆ వచ్చిన ప్రౌఢయువతి అడిగింది— "ఈ కుర్రవాడి తండ్రి వచ్చి ముందుగా ఎవర్ని ముద్దెట్టుకుంటాడో?" అని.

ఆ కుర్రవాని తల్లి లజ్జావనతయై మందహాసవికసితవదనయై జవాబు చెప్పింది— "నువ్వు ఏమాట మాట్లాడినా పరాచకమే నవ్వా వదినా!"

"ఊహూం నేనేమీ పరాచకాలాడటంలేదే మరదలా! నీ మనసులో ఏముందో దాచకుండా చెప్పు. ఏం ఇవాళ ఇంతగా ముస్తాబౌతున్నావు?"

"ముస్తాబేముందే? ఆడవాళ్ళు తల దువ్వుకోమా అయితే?"

"ఎందుకు దువ్వుకోరులే! అడిగాను నే నడిగేది. నీ చీర సింగారం లోనూ, ఆభరణాల శోభలోనూ ఏదో కొత్తదనం కనిపిస్తోంది ఇవాళ. ఒక వసంతోత్సవం తొంగి చూస్తోంది. అందుకోసం అడిగాను."

"అయితే స్త్రీలు సొమ్ములు పెట్టుకో రంటావా?"

"పెట్టుకుంటారులే! కాని ఇవాళ ఇక్కడ అందమైన పువ్వులు పూలమాలలు కూడా కనిపిస్తున్నాయే!"

"స్త్రీలు పూలచెండ్లు పెట్టుకో కూడదా?"

"పెట్టుకో వచ్చులే! కాని నువ్వేవో కూనిరాగాలు కూడా తీస్తున్నావే! చిరునవ్వులో హృదయవేగం దాగటం లేదు"

"సరే, అందుకు కారణం చెబుతానుండు. నాటకంలో పాట ఒకటి నీ దగ్గర సగం నేర్చుకున్నా నే—అదే ఇప్పుడు పాడుకుంటూ ఉన్నాను. అయితే ఇంతకూ నీ ఉద్దేశం ఏమిటి? ఆడవాళ్ళు నవ్వకూడదు; పాడకూడదు; ఎప్పుడూ ఏడుస్తూనే ఉండాలన్న మాట! అంతేనా?"

"నవ్వుతారులే. విశేషానందం కలిగినప్పుడు పురుషులుగాని, స్త్రీలుగాని నవ్వుతారు. నవ్వటమే కాదు; ఆ నవ్వుతో పాటు వారి హృదయం కూడా పొంగిపోతుంది. నిజమంటావా, కాదంటావా?"

మరదలు మాట్లాడలేదు. సిగ్గుతో తలవంచుకుంది. కాసేపు ఆగి నవ్వుతూ ఇలా అన్నది—"నీ కాళ్ళు పట్టుకుంటాను నన్ను పరిహాసం చెయ్యకమ్మా వదినా! జడవేసుకోటం మాని వేస్తున్నాలే"

"ఛీఛీ! ఎందుకూ మాని వెయ్యటం? ఈ యీడులో జడ వేసుకోక పోతే ఇంకెప్పుడు వేసుకుంటావు? సొమ్ములు నువు ధరించకపోతే ఇంక ఎవరు ధరిస్తారు? నీ ముఖంలో చిరునవ్వు వెలుగుతోంటే నాకళ్ళలో చల్లగా ఉంటుంది. కోపం తెచ్చుకోకు మరదలా! ఏదీ, ఇలారా. నీకు జడ నేను అల్లుతాను. చాల అందంగా అల్లుతాను"

వద్దు వద్దంటూ మరదలు సుష మారాం చేసినా వదినె అన్నపూర్ణ వదలి పెట్టలేదు. బలవంతాన కూచోపెట్టి జడ వేస్తోంది. ఆ జడ అల్లటానికే చాల సేపు పట్టింది. సాయంకాలమైంది. ఇంకా జడ పూర్తి కానేలేదు.

2

ఎనిమిదేళ్ళ తరవాత నేటికి అయింది సుధ పునర్వివాహం. మన దేశంలో స్త్రీ పునర్వివాహం జరగటమంటే సులభసాధ్యమైన విషయం కాదు. అట్టి వివాహం జరిగినదాదిగా మన సంఘంలో చాల కష్టాలు పడవలసి వుంటుంది.

శివచంద్రుని తల్లి బ్రాహ్మణులకు డబ్బు, వస్త్రం ఇచ్చి తన పంక్తిని భోజనాలు పెట్టింది. సుధ పినతండ్రి తారిణీబాబు చుట్టాల కాళ్ళుగడ్డాలు పట్టుకుని పగరాకుండా చేసుకున్నాడు. శివచంద్రుడుకూడా మంచి దేశభక్తుడు; ఊళ్ళో అనేకమందికి అనేక ఉపకారాలు చేశాడు. సుధ చాల [illegible] మనిషి. బీదవాళ్ళకు రోగం వచ్చినా, కష్టం వచ్చినా ఒక తోబుట్టువులా వచ్చి సేవచేసేది; కష్టాల్లో ఆదుకుంటూ ఉండేది. అందుచేత గ్రామ ప్రజలంతా సుధాశివచంద్రుల సౌజన్యాన్ని, పరోపకారబుద్ధినీ, దేశభక్తినీ ప్రశంసిస్తూ ఉండేవారు. ధర్మపురంలోనూ, చుట్టుపక్కల గ్రామాల్లోనూ సనాతనధర్మాభిమానులు కొందరు మాత్రం వారంటే కోపంగా ఉంటున్నారు. "ఇలా విధవావివాహాలు జరుగుతూంటే హిందూధర్మం మంటగలసిపోవటం లేదూ!"_అంటారు వారు_సంఘంలో ప్రముఖులువారే.

"విధవావివాహాలు గర్హ్యములు. అవి శాస్త్రవిరుద్ధములు" _ అంటున్నారు మరి కొందరు పండితశ్రేష్ఠులు.

ఇట్టి సమాజపెద్దలతోగాని, విధవావివాహ విరోధులతోగాని విశేషమైన సంబంధం లేకుండానే హేమచంద్ర_శివచంద్రులు కాలక్షేపం చేస్తున్నారు. హేమచంద్రునికి ధర్మపురగ్రామంలోనే సుక్షేత్రమైన భూమి ఉంది; వ్యవసాయం చేసుకుంటూ సుఖంగా కాలక్షేపం చేస్తున్నాడు. శివచంద్రుడు కలకత్తాలో ఉంటూ కాలేజీలో ప్రత్యేక పరీక్షలందు ఉత్తీర్ణుడైనాడు. బుద్ధిమతియైన సుధను భార్యగా పడసి ఆనందంగా ఉంటున్నాడు. నలుగురిలో తిరగదగ్గ గౌరవం సంపాదించుకున్నాడు. తారిణీ ప్రసాదబాబు మాత్రం ఇటు బంధువులతో విరోధం పెట్టుకోలేక, అటు సంఘంతో దెబ్బలాడలేక___చతురుడు, దేశకాలజ్ఞుడు గనుక ___ అదొకరకంగా కాలక్షేపం చేస్తున్నాడు. సుధ, సుమిత్ర___ఈ యిద్దరే తప్ప అతనికి మరెవరూ లేరు. అందుచేత వాళ్ళను వొదలుకోలేడు. ఎవరికీ తెలియకుండా వాళ్ళయింటికి

కలుస్తూంటాడు, చూచిపోతూంటాడు. కాని ఆ సంగతి ఇంకెవరూ తెలియకుండా జాగ్రత్తపడతాడు. తన యింట్లో కాకుండా వాళ్ళను వేరే మరో యింట్లో వుంచాడు.

శుభ పెళ్ళిఅయిన మూడు సంవత్సరాలకు తారిణీబాబు మూడు నెలలు సెలవుతీసుకుని ఇంటికివచ్చాడు. ఆయన గదికి మళ్ళీ శోభవచ్చింది. ఇంటి వ్యవహారాలన్నీ చక్కదిద్దుకోవటంలో పడ్డాడు. ఉదయం మొదలు మధ్యాహ్నం వరకూ—ఏవో మాట్లాడిపోవటానికో, వడ్డీ చెల్లించటానికో, అప్పు అడిగి పుచ్చుకోటానికో—ఎవరో ఒకరు వస్తూనేవుంటారు. సమాజపు పెద్దలనబడే వారుకూడా సావకాశంగా వచ్చి కూర్చుని అతని బంధువులు ఇలాచేశారు, అలాచేశారని ఆడిపోసుకుంటూవుంటారు కూడాను. తరచు పండితప్రకాండుల మనుకునేవారుకూడా వచ్చి ఆయనతో గోష్ఠిసలుపుతూ వుంటారు; సంఘ నియమాల నతిక్రమించిపోతూన్నవారి నేరాలను నిర్ధారించి, అందుకు శిక్షలు ప్రతిపాదించి, తమ హిందూధర్మరక్షణ బాధ్యతను ప్రకటించుకుంటూ వుంటారు. తమ కూతుళ్ళ కన్నెరికం విడిపించి కృతార్థుల మౌదామన్న ఆతృతతో వున్న ఆచారపరాయణులుకూడా తారిణీబాబు సలహాకోసం వచ్చిపోతూ వుంటారు. కోర్టు తగాదాల విషయమైకూడా కొంతమంది ఆయన సలహాల కోసం వస్తూంటారు. మొత్తంమీద తారిణీబాబు ఒక జ్ఞానిగా, గౌరవనీయుడుగా చెలామణి ఔతూనేవున్నాడు. అందరూ అతన్ని గౌరవిస్తున్నారు; అతని ఆచారపరాయణత్వాన్ని ప్రశంసిస్తున్నారు.

సంఘంలో ఇంత గౌరవం సంపాదించుకోగలిగినప్పటికీ తారిణీబాబుకు మనశ్శాంతి లేకుండాపోయింది. ఎప్పుడూ చింతాక్రాంతుడై వుంటున్నాడు. ఏకమాత్ర పుత్రికామరణశోకం అతన్ని ఎక్కువరోజులు బాధించలేదు. కాని తాను చని పోయాక ధర్మపురంలో తన వంశం రూపుమాసిపోతుందే అన్న చింతమాత్రం రాత్రింబవళ్లు హృదయాన్ని వేధిస్తోంది. ఆ విషయంలో ఆయన్ను చాలమంది పరామర్శించి పోతూనేవున్నారు.

“తారిణీబాబుకు ఏమంత పెద్ద వయసు వున్నదని! వెంట్రుకలు నెరసినంత మాత్రాన, పళ్ళు సడలినంత మాత్రాన ముసిలివాడైపోయినట్టేనా? ఆయన పెళ్ళిచేసుకునే ఈడే ఇది. ధనం, గౌరవం, జ్ఞానం, కులం, శీలం — అన్నీ వున్నాయి. ఆయనకు సాటి యెవరు? ఇట్టి సుయోగ్యుడైన భర్త దొరకడం ఆడపిల్లలకు అదృష్టం కాదూ!...వెంటనే పెళ్ళి చేసుకుని భార్యను ఇంటికి తెచ్చుకోండి. భగవంతుని దయ వుంటే తొందరలోనే మీకు పుత్రదర్శన

భాగ్యం లభించవచ్చు. ఇక్కడే మన మిత్రుడికి తొమ్మిదేళ్ళ కూతురొకత్తె ఉంది. చాల అందంగా ఉంటుంది పిల్ల. తక్షణం అతనికి కట్టబెట్టెయ్యండి. ఆపిల్ల పూర్వజన్మలో ఎంతో పుణ్యం చేసుకుని వుండాలి. అందుకనే మీలాంటి వరుడామెకు దొరుకుతున్నారు. మీ సంబంధం వల్ల ఆపిల్లతండ్రి తన పితృకులం ఉద్ధరింపబడినట్టుగా భావిస్తాడు" — అంటారు సంఘోద్ధరణ దీక్షాబద్ధకంకణులు, హిందూ ధర్మరక్షణపరాయణులు.

తొమ్మిది సంవత్సరాల పసిపిల్ల అధరామృతం గ్రోలటంలో వున్న పైశాచ్యం తారిణీబాబుకు స్ఫురించటం లేదు; అతను సిగ్గుపడటం లేదు. "అసలు తారిణీబాబు సెలవుపెట్టి ఇంటికి వచ్చింది ఇందుకే"—అనుకున్నారు గ్రామంలో అందరూను.

ఏమైనాగానీ తన వివాహవిషయమై ప్రస్తావన వచ్చినప్పుడల్లా తారిణీబాబేమీ బదులు పలకటం లేదు. ఆమౌనం స్వీకారలక్షణంగా పరిగణించి అతని పురోహితుడు మరీ బలవంతం చేయసాగినాడు — "మొదటిభార్య చనిపోతే మగవాడు మళ్ళీ పెళ్ళిచేసుకోవలసిందే. శాస్త్రంకూడా అలాగే చెబుతోంది. పురుషునికి వయోనిర్ణయం అక్కర్లేదు. పడుచువాడుగానీ, ముసలివాడుగానీ, వివాహం చేసుకోడానికి పురుషుడు సదా యోగ్యుడే. అయినా మీకిప్పుడేమంత వయసు మళ్ళిందనీ? ఇంకా మంచి పుష్టిగానే ఉన్నారు. ఆలస్యం చేయకండి. మీరు ధర్మం తెలిసినవారు; సద్దృష్టి కలవారు. ఒక కొడుకును కని వంశం నిలువబెట్టుకునేందుకు మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చునన్న ధర్మసూత్రానికి మీరే మార్గదర్శకులు కండి"—అంటూవుండేవాడు.

అందుకు తారిణీబాబు జవాబేమీ చెప్పలేదు. కాని తొమ్మిదేళ్ళపిల్లతోడి ప్రేమక్రీడామాధుర్యం తలపుకువచ్చి అప్పుడతని హృదయం ప్రఫుల్లమైంది. ఆరోజున అతను సనాతన బ్రాహ్మణ పండితులకూ, పురోహితులకూ విశేషంగా కానుకలిచ్చి పంపించాడు. తారిణీబాబు అంతరంగిక మిత్రులు కూడా అదే సలహా ఇస్తున్నారు. అందుకు లోలోపల సంతోషిస్తూ తారిణీబాబు పైకిమాత్రం అసమ్మతి తెలుపుతూ ఇలా అంటాడు— "నేను మౌనంగా ఉంటున్నందుకు మీరంతా నేను ఇష్టపడుతున్నాననే భావిస్తున్నారు కాబోలు! కాని మరి నేనేమి చెయ్యను? పెళ్ళిచేసుకోకపోతే గత్యంతరం లేదు. మా 'ముఖర్జీ' వంశం ఇంతటితో అంతరించి పోతుందేమో నన్న తలంపు కలిగినప్పుడల్లా అమితదుఃఖం కలుగుతోంది"

"ఔను, నిజమే. మీ నిస్వార్థం ధర్మప్రచారంలో ఆబాలగోపాలం ఎరుగుదురు. వంశోన్నతి అవశ్యక ధర్మం కదా! అట్టి ధర్మనిర్వాహణకోసం మీరు కాస్త కష్టించుకోవాలి. మీరు స్వార్థసౌఖ్యం కోరటంలేదు; ధర్మపాలనకోసం పెళ్ళిచేసుకుంటున్నారు. తప్పేముందీ?" — అన్నారు మిత్రులు.

ఆ సమయంలో పక్కింటి చిలిపికుర్రవాడొకడు అక్కడే ఉండి ఆ సంభాషణ యావత్తూ విన్నాడు. వివాహం చేసుకోవడంలో ఉన్న 'మహా కష్టాన్ని' ధర్మపాలనయన్న మిషతో తారిణీబాయి స్వీకరించనుండుట — ఆ కుర్రవాడికి అత్యంత హాస్యాస్పదంగా కనిపించింది కాబోలు, పొంగివస్తోన్న నవ్వు ఆపుకోలేకపోయాడు. గబగబా పరుగెత్తుకొంటు బైటికిపోయి బిగ్గా నవ్వేశాడు.

తారిణీబాయి మిత్రులకు జవాబు చెబుతూ—"మీరందరూ ఎరిగిన సంగతేకదా! మా అన్నగారి యిద్దరు కూతుళ్ళనూ నా చేతులమీదుగా పెంచాను, పెద్దచేశాను. నాకు ఉన్నదికూడా వాళ్ళకే యిచ్చి చచ్చిపోదా మనిపిస్తూంటుంది నాకు. కాని ఈ కాలపు పిల్లలు కేవలం స్వేచ్ఛాచారిణులు; ధర్మమార్గాన నడవరు; ఎంత తోస్తే అంత చేస్తూంటారు"—అన్నాడు.

"ఔనౌను. ఆ సంగతులన్నీ మీరు చెప్పనక్కర్లేదు; మేము ఎరుగుదుము. సుమిత్రకూ, సుషమకూ మీరు చేసినమేలు మేము కళ్ళారా చూచాం కాదూ! మీరే లేకపోతే ఆ యనాథబాలికల గతి ఏమయ్యేది? వాళ్ళను ఎవరు పోషించేవారు? మీ హృదయం నవనీతం వంటిది. కనుకనే వాళ్ళకంత ఉపకారం చేశారు. మీరు గనుక చేశారు. మరెవరు చేస్తారండీ! కాని ఆ యిద్దరు పిల్లలూకూడా ఆడవాళ్ళో, రాక్షసులో మరి మీరు అంతగా సంరక్షణచేస్తే, మీ మాట వినకుండా ధర్మానికి తిలాంజలులు విడిచి, అకార్యకరణం చేశారు. విధవావివాహం! ఛీ. ఛీ. ఇటువంటి ధర్మచ్యుతి తలుచుకుంటేనే వొళ్ళు కంపరమెత్తినట్టు వుంటుంది. ఆ పాపిష్ఠి వాళ్ళ పేరెత్తకండి. మీరు చాలా ఉదారులు. కనుకనే వాళ్ళను 'ఊళ్ళో' ఉండనిచ్చారు. ఇంకెవరన్నా అయితే తలకాయలు పగలగొట్టి బైటికి నడిపించేవారే."

"మీకింకా చాలా విషయాలు తెలియవు. ఇవాళ చెబుతున్నాను. మీకుగాకపోతే ఇంకెవరికి చెప్పుకుంటాను? మా ఆవిడకు క్షయరోగంకదూ! రోజురోజుకూ కృశించిపోతూంది, ఆమెను సేవచేసేందుకు ఒక మనిషి అవ

సుఖం. నేనేమో నాజర్ ఉద్యోగం చేస్తూ ఇంటిదగ్గిరే ఎలా కనిపెట్టుకొని ఉండను? కాస్త పనుచుపిల్ల ఒకతె ఆత్మీయురాలు ఇంట్లో ఉంటే ఎంత ఉపయోగంగా ఉంటుంది చెప్పండి! సేవాశుశ్రూషల లోపం లేకుండా ఉంటుందికదా? అదంతా తలుచుకునే నేను యిప్పుడు వివాహానికి ఒప్పుకుంటున్నాను. లేకపోతే ఈ ముసలితనంలో నాకు పెళ్ళెందుకు? కృష్ణా! రామా! అని భజనచేసుకునే రోజులు!''

''మీరు చెప్పాలా? మీ దయాళుత. నిస్పృహ మేము ఎరుగమా? మీరెన్నడు మీ భార్యకు ఎంతగా శ్రమపడి చికిత్సచేయిస్తున్నదీ, ఆమె ఆరోగ్యం కోసం మీరెంత తపిస్తున్నదీ మాకు తెలుసు. ఈ కాలంలో ఎవరండీ అంత శ్రద్ధగా భార్యకు ఉపచారం చేసే మగవాడు! పుత్రుని ప్రసవించని భార్యను త్యజించవలెనని శాస్త్రం చెబుతున్నది. అయినా మీ రామెను ఇంత కాలం ఇంట్లో ఉంచుకున్నారు, అన్నం పెట్టారు, బట్టయిచ్చారు. ఎంత ఔదార్యం మీది! పైగా ఇప్పుడామె సేవా శుశ్రూషల కోసం మరో క్రొత్త యేర్పాటు చేయబోతున్నారు కూడాను. ఎంత దయమీకు!'' అన్నారు మిత్రులు.

ఇలా చాలాసేపు మిత్రుల పరామర్శ జరిగింది. దాని పర్యవసానం ఇప్పుడు చెప్పవలసిన అవసరంలేదు. తారిణీబాబు తనకుతానే ఒక నిర్ణయం చేసుకునే స్వగ్రామం వచ్చాడు. ఇక మిత్రుల పరామర్శవలని ఫలితం మాటుందుకూ?

ఇంట్లో తారిణీబాబు భార్యకు సేవాశుశ్రూషలు చేస్తూ కొందరు స్త్రీలు (బంధువులే) ఉన్నారు. వారు తారిణీబాబుకూ, మిత్రులకూ జరిగిన సంభాషణ యావత్తూ విన్నారు. విని తారిణీబాబు భార్యకుకూడా చెప్పారు.

ఆమెకు దుఃఖం పొంగివచ్చింది. ''నేను ఒక్క ఆడపిల్లను కన్నాను. ఆ పిల్ల కూడా చచ్చిపోయింది; దానితోనే నా స్వాస్థ్యమూ పోయింది. ఈ జీవితంలో నాకింక సుఖంలేదు. ఆయనకు ఇష్టమైతే మళ్ళీ పెళ్ళిచేసుకుని సుఖంగా ఉండనీయండి. నావల్ల ఆయన సుఖపడిందిలేదు. మరో పెళ్ళిచేసుకుంటే ఆయనకు సుఖం లభించవచ్చు''—అన్నదా యిల్లాలు.

3

మిత్రబాబు పరిస్థితులు ఒకప్పుడు బాగానే ఉండేవి. ఇప్పుడు అంతా తారుమారైపోయింది. ఉన్న జమీందారీ కాస్తా అమ్ముడుపోయి చాలరోజులైంది. ఏదో కాస్త పొలంమాత్రం మిగిలింది. అదే సాగుచేసుకుని ఎలాగో జీవిస్తున్నాడు. తారిణీబాబు కూతురు ఉమ చనిపోయిన సంవత్సరమే మిత్రబాబుకూడా తన భార్యనూ, ఇద్దరు బిడ్డలనూ విడిచిపెట్టి పరలోకానికి వెళ్ళిపోయాడు. ఆ ఇద్దరుబిడ్డలలో ఒకడు కుమారుడు; అతనిపేరు గోపాల చంద్రుడు; మరొకతె కూతురు; ఆమెపేరు సుభద్ర.

మిత్రబాబు చనిపోయాక కుటుంబస్థితి మరీ అధ్వాన్నమైపోయింది. రోజు గడవటమే దుస్తరమైపోయింది. అప్పుడప్పుడు ఊళ్ళో దయామయులు జాలిపడి భోజన సామగ్రి పంపిస్తూవచ్చారు. సుమిత్ర కలకత్తానించి తిరిగి వచ్చాక మిత్రబాబు కుటుంబానికి చాల సహాయంచేసింది. వారికి మిగిలివున్న ఆ కాస్త పొలాన్ని ఎరువు గిరువు పెట్టించి, అవసరమైన ఏర్పాట్లన్నీ చేసి, ఎంతో బాగుచేయించింది. ఇప్పుడాపొలంలో కాస్తో కూస్తో బాగానే పండుతోంది. అప్పుడప్పుడు సుమిత్ర బియ్యం, పప్పు, కూరలు వగైరా స్వయంగా పంపిస్తూ ఉన్నది. తొలకరి పడగానే సుమిత్ర వాళ్ళింటిదొడ్లో వంకాయలు, ముల్లంగి, ఇంకా అనేకరకాల ఆకుకూరలు మొక్కకట్టి పండించేది; శీతాకాలంలో వాళ్ళ పిల్లలకు చొక్కాలు, టోపీలు కుట్టిపెట్టేది. అ సమాచారం వాళ్ళకేమీ తెలుసుకుంటూనేఉండేది. ఎక్కువగా పరిచయమైన హేతువుచేత సుభద్ర ప్రతిరోజూ ఆమె యింటికి ఆడుకోటానికి వస్తూండేది.

ఆ వూరి బడిలోనే గోపాలచంద్రుడు చదువు కుంటున్నాడు. కాని తండ్రి చనిపోవటంతో చదువుకు ఆశ్వాసాంతమైంది. ఏదైనా బ్రదుకు తెరువుకోసం వెదకటంలో పడ్డాడు. పదహారేళ్ళ అశిక్షిత బాలునికి ఏమి ఉద్యోగం దొరుకుతుంది? కుర్రవాడు బుద్ధిమంతుడే, ఎనిమిది రూపాయల జీతానికి ఒక గుమాస్తాగిరీ సంపాదించి కాస్త డబ్బు నిలువజేశాడు. తరువాత రోడ్డు కంట్రాక్టు చేస్తూ చాల డబ్బు సంపాదించాడు. తల్లికి అప్పుడప్పుడు కాస్త డబ్బు పంపిస్తూనే ఉన్నాడు. మనిషి దూరదర్శి, మంచి చతురుడు. డబ్బు ఎలా సంపాదించాలో బాగా నేర్చుకున్నాడు.

గోపాల చంద్రుని తల్లి, సోదరి ధర్మపురంలోనే ఉన్నారు. పొలం మీద వచ్చేపంట, సుమిత్రచేస్తూన్న సహాయం—అంతే వారికి ఆధారం.

సుమిత్ర కూతురు సుశీలకు ఏడేళ్ళు. అప్పుడు సుభద్రకు తొమ్మిదేళ్ళు, ఇద్దరూ కలిసి సుమిత్ర యింట్లో ఆడుకుంటూ ఉండేవాళ్ళు. సుశీల స్వభావం మంచిదే, కాని అంత పెద్ద అందగత్తె మాత్రం కాదు. సుభద్ర బంగారు ఛాయలో చూడ్డానికి చాల అందంగా ఉంటుంది. మంచి లావణ్యవతి, బుద్ధిమంతురాలని పించేటట్టుగా ఉంటుంది. అంత రూపవతి ఆ ధర్మపురంలో మరి కానరాదు. ఆ పిల్ల తన స్నేహితురాళ్ళతో కలిసి ఏ తోటలోనైనా ఆడుకుంటూన్నప్పుడు చూస్తే నందనవనవిహారం చేస్తున్న దేవకన్యయా? అనిపిస్తుంది. రైతులు పొలాలకు వెళ్తూ దారిలో ఆ అమ్మాయిని పలుకరించి, ఆమె నోటి పలుకులు విని, ఆనందించి మరీ వెళతారు. నీళ్ళకోసం వచ్చి బిందెలెత్తుకుని స్త్రీలు ఇళ్ళకు పోతూ మధ్య దారిలో బిందెలు దించుకుని, ఆ అమ్మాయిని లాలించి, ముద్దెట్టుకుని మరీ వెళతారు.

సుభద్ర అందగత్తే కాదు. బుద్ధిమతి కూడాను. అంత చిన్నయీడులో ఆ బుద్ధివికాసం చూచి పెద్దవాళ్ళుకూడా ఆశ్చర్యపోతూ ఉంటారు. ఇంటి పనులన్నీ సుభద్ర ఒక్కతే నిమ్మళంగా చేస్తుంది.

సుశీల మాత్రం వట్టి అమాయకురాలు. సుభద్ర హృదయపులోతులు ఆమెకు తెలియవు. సుశీలను సంతోషపెట్టే నిమిత్తం సుమిత్ర ఆటవస్తువులన్నింటినీ వెదకి తెచ్చి ఒకచోట అమర్చి పెడుతుంది; సుమిత్రను, సుధనూ కూడా అమ్మా అని పిలుస్తుంది. "సుభద్ర చాల శాంతురాలు, వినయవతి, బుద్ధిశాలి"_అంటూ సుమిత్ర అందరితో చెబుతూవుంటుంది. ఆపిల్లనుచూస్తే ఆమెకు కన్నులు చెమ్మగిలుతాయి.

తారిణీబాబు ఒక స్త్రీని పంపించాడు సుభద్ర తల్లిదగ్గరికి. ఆ స్త్రీ వచ్చి తారిణీబాబు పంపిన కబురు వెళ్ళబెట్టింది. సుభద్ర తల్లికి చాల కోపం వచ్చేసింది. "సిగ్గులేకుండా ఇలాంటి సంబంధం ఎలాతెచ్చావమ్మా, నా బిడ్డను చూస్తూచూస్తూ ఎట్లావాళ్ళకిచ్చుకుంటానా? యాభైయేళ్ళ ముసలివాడికి నా తొమ్మిదేళ్ళ పసిదాన్ని ఇచ్చేదా? రూపాయల కోసమని కూతురి బ్రతుకు పాడు చేస్తానా? ఐహిక సౌఖ్యాలు ఉంటేమాత్రం ఎందుకూ? వాటితోనే అన్ని మనోరథాలూ తీరుతాయా? బీదవాళ్ళమైతే బీదవాళ్ళలాగే ఉంటాం. డబ్బుకోసమని బిడ్డను అమ్ముకొంటానా! ఛీ, ఛీ ఏం ఘోరాలా! ఇదా కబురు నువ్వు తెచ్చింది? ఆయన మా సుభద్ర తండ్రికన్నా పెద్దవాడు. ఆయన కూతురు ఉమ బ్రతికివుంటే, ఆ ఉమకు ఒక కూతురు పుట్టివుంటే _ సరిగా మా సుభద్ర అంత ఉంటుంది. సుమిత్రకు పినతండ్రి! అంత ముసలివాడు మా

సుమిత్రను పెండ్లాడాలని కోరుతున్నాడా? యమునర్సరాజు ఇంకా ఆయనకు కబురు పంపించటం మరచిపోయాడు కాబోలు! ఈ కాలంలో ముసలివాళ్ళు కూడా రసికులైపోతున్నారే! తనకు మనుమరాలులా ఉన్న ఈ పసిదాని అందం చూసేసరికి ఆయనకుకూడా ప్రేమలు గిప్పినాయి కాబోలు! ముసలాడి నోరు పడ! ఛీ, ఛీ ఇలాంటి కబురు మరెప్పుడూ తేవద్దసుమీ! తెలుసునా? అన్నపూర్ణను ఒక ముసలాడికిచ్చి పెళ్ళిచేశారు; దాని ఫలితం ఏమైందో నీవు ఎరుగవా? ఎరిగివుండీకూడా నాకు మళ్ళీ అదే ఉపదేశం చేయవచ్చావా? నేనెప్పటికీ అలాచేయను. ఆయనతోపాటు నేనూ చచ్చిపోతే బాగుండి పోయేది. బ్రతికేవున్నాను ఇలాంటి మాటలన్నీ వినటానికి!"—అంటూ ఆమె తల్లిని తలచుకుని కన్నీరు పెట్టుకుంది. సందేశం తెచ్చిన యువతి వచ్చినదారినే వెళ్ళిపోయింది. తలుపుచాటునే ఉండి సుమిత్ర అన్నమాటలూ విన్నది. "నేను ధనవంతుల యింటికోడలినౌతాను. మా అమ్మ అక్క చెబుతుందేమోననా?"—అని ఆ పిల్ల మనసులో అనుకుంది.

ఒకసారి సంకల్పించిన పనినుండి మధ్యలో విరమించుకోవటం తారిణీ బాబు స్వభావం కాదు. మర్నాడు సుమిత్రవద్దకు వచ్చిందాయువతి. ఆ యువతి వచ్చి సుమిత్రకు ఒక చీటీ అందించింది. పినతల్లి స్వహస్తంతో రాసిన ఆ ఉత్తరం సుమిత్ర చదువుతుంది—

"అమ్మా! సుమిత్రా! మీ బాబాయికి పుత్రసంతానం లేదు. కనుక మళ్ళీ వివాహం చేసుకోగోరుతున్నారు. అందుకు నేనూ ఒప్పుకున్నాను. మిత్రవాయి కూతురు సుమిత్ర ఆయనకు నచ్చింది. పిల్ల మంచి వినయశీల అని తెలుస్తున్నది. ఆ పిల్ల తల్లి నీ ఆప్తురాలు; నీ మాట తప్పకుండా వింటుంది. నువ్వు ఎలాగైనా ఆమెను ఒప్పించాలి. నా మాట మన్నిస్తావని ఆశిస్తున్నాను. నా కడుపు పండనినాటినుంచీ నువ్వే నా కూతురిలా భావిస్తున్నాను. అవసరం వచ్చినప్పుడు నీ తల్లికి నీ యింట్లో ఆశ్రయం ఇవ్వాలి సుమా!"

ఉత్తరం మొదటిభాగం చదువుతున్నంతసేపూ సుమిత్రకు నవ్వు ఆగలేదు. కాని చివరి రెండు వాక్యాలూ చదివేసరికి ఆమె కన్నులు చెమ్మగిల్లినవి.

సుమిత్ర మళ్ళీ ఇలా జాబు రాసింది—

"పిన్నీ, బాబాయికి మతిపోయిందే అనుకుందాం. నీకుకూడా మతి పోయిందా యేమిటి? అన్నపూర్ణ అవస్థ కళ్ళారా చూచికూడా మరొక పిల్లను మళ్ళీ అలాంటి అవస్థలకే పాలుచేద్దామా? నేను తెలివితక్కువదాన్ని;

నీకు నచ్చచెప్పలేను. ఈ వివాహం చేసుకొని బాబాయి సుఖపడగల డంటావా? నువు నీ స్వాస్థ్యంకూడా చూచుకోకుండా మాబాయికి సేవ చేస్తున్నావు. ఒక లేత వయసుపిల్ల నీకులాగే ఆయనకు సేవ చేస్తుందా? ఆ పిల్ల దుఃఖదాయినిగా పరిణమించేటట్లయితే చివరకు ఈ వృద్ధాప్యంలో బాబాయి అవస్థలు నువు చూస్తూ దుఃఖపడవలసివుంటుంది సుమా! నువు అందుకోసం ఏమీ ప్రయత్నం చెయ్యకు. నే నీ విషయంలో ఏమీ సహాయం చెయ్యలేను."

ఈ రాసిన వుత్తరాన్ని మరొకసారి చదువుకుని కవరులో పెట్టేసి ఆ యువతికిచ్చింది సుమిత్ర.

చీటీ తీసుకుని ఆ యువతి వెళ్ళిపోయింది. ఆ వెనక తెరమరుగుననే సుభద్ర దాగివుంది. రెండు వుత్తరాలూ సుమిత్ర నెమ్మదిగా చదువుతోంటే ఆ పిల్ల విన్నది. "నేను ధనవంతుల యింటి కోడలినౌతాను. అందుకు ఈ సుమిత్రాదేవికూడా అడ్డుతగులుతూనే ఉందే! ఇలా ఎందుకూ అడ్డుతగలటం?_" అనుకుంది మనసులో.

సాయంత్రమప్పుడు సుధ వచ్చింది సుమిత్రను చూచిపోదామని. సుధను చూడగానే సుమిత్ర పకపకానవ్వి—"మన కొత్త పిన్నిని నువు చూచావుటే సుధా!"—అని అడిగింది.

"ఊహుం. కొత్తపిన్ని ఎవరూ?"

"అయితే నీకింకా తెలియదన్నమాట! వెళ్ళి చూడు! మన పెరటి తోటలో సుశీలతో ఆడుకుంటూ వుంటుంది"

"అంటే? నా కర్థం కాలేదు. సుశీలతో ఆడుకుంటున్నది సుభద్ర. సుభద్ర మనకు పిన్నిఔతుందా? ఎలాగ?"

"అలాగే; ఈ సంబంధం కాకతప్పదు."

"ఏమిటే అక్కా! పరిహాసాలా? నీ మాటలేమీ నా కర్థం కావటం లేదు. ఊరికే ఒక టేఇదిగా నవ్వు ఆపుకుంటూ వున్నావు. ఏమిటి అసలు కథ ఇంతకూ?

"కథ ఏమీలేదు. కాని నిజమే నేనుచెప్పింది. ఒక్క మాసంలో అంతా అయిపోవచ్చు బహుశః"

"ఏమైపోతుందంటావు? సరిగ్గా చెప్పు"

"అయితే చెబుతావిను. కొద్దిరోజుల్లోనే యీ సుభద్ర మనకు పిన్ని ఔతుంది. బాబాయి దాన్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడు. సంబంధం మాట్లాడుతూ ఉన్నారు."—అంటూ సుమిత్ర సుభద్రను కేకవేసి పిల్చింది.

"ఎందుకమ్మా పిల్చావ్?"_అనుకుంటూ సుభద్ర పరుగెత్తుకుంటూ వచ్చింది.

"ఇలారా; నావొళ్ళో కూచో, నిన్నొకమాట అడుగాలి"—అంటూ సుమిత్ర సుభద్రను దగ్గరకు తీసుకొని, ముద్దుపెట్టుకుని, బుజ్జగిస్తూ అడిగింది— "సుభద్రా! నువ్వు ఎప్పుడేనా మా బాబాయిని చూచావా?"

"ఔనమ్మా! చూడకేం?"

"ఎప్పుడు?"

"నిన్ననే. చెరువుదగ్గర ఆడుకుంటున్నాను. తారణీబాబు అటువైపు షికారు వచ్చారు"

"అయితే పరమేశ్వరుని కృపవల్ల వధూవరుల పరస్పరాలోకనం అయిందన్నమాట! అయితే సుభద్రా! మా బాబాయి నిన్ను పలకరించాడా?"

"పలకరించారమ్మా! చుట్టూ ఒకసారి చూచారు. ఎవరూ లేరు. నాదగ్గరకువచ్చి నన్ను ఎత్తుకుని, ముద్దుపెట్టుకున్నారు; చాల ప్రేమ చూపించారు."

సుమిత్ర విరగబడి నవ్వింది. "చూచావా సుధా! నిన్న వధూవరులకు ప్రేమాలాపంకూడా జరిగిపోయింది. ఈ కాలపు ముసలివాళ్ళు ఏమైనాచేయగలరు. సుభద్ర ఆయనకు మనుమరాల్లా వుంటుంది. ఈపిల్లనా వివాహంచేసుకోటం? ఛీ ఛీ — అయితే సుభద్రా మరి, మాబాబాయినీకు నచ్చాడాచెప్పు!"

"ఆ"— అంటూ సుభద్ర పరిగెత్తివెళ్ళిపోయింది.

"పాపం! పిల్ల అమాయకురాలు! పెళ్ళిఅంటే యేమిటో దానికేం తెలుసు! ప్రపంచజ్ఞానం దానికేముందిగనుక! బాబాయివచ్చి ఎత్తుకుని ముద్దెట్టుకున్నాడు. అందుకని అతడు దానికి నచ్చాడు. పిల్ల అజ్ఞానురాలు; పోనీ ఆయన జ్ఞానికదా! దూరదృష్టిగలవాడాయెను! ఈఅమాయకురాల్ని దుఃఖసముద్రంలో ముంచుతాడా! బుద్ధి తెచ్చుకుని ఆయన ఆలా చేయకుండుగాక!" —అనుకుంది సుమిత్ర మనసులో.

కాని ఒక్క విషయంమాత్రం సుమిత్ర సరిగా గ్రహించలేదు. సుభద్ర మరీఅంత తెలియని పిల్లేమీ కాదు. పెళ్ళిఅంటేకొంచెం ఆమెకూ తెలుసు. ధనం మీద ఆమెకు లోభం ఉంది. మంచిమంచి బట్టలు, సొమ్ములూఅంటే పిల్లకు ఆశే, ఈదరిద్రంలోనుంచి బైటపడి ధనవంతుల ఇంటికోడలి నౌదామన్న ఉబలాటం పిల్లకుంది.

4

తలపెట్టిన కార్యాన్నుంచి తారిణీబాబు ఒకపట్టాన వెనక్కుతగ్గిపోయేవాడు కాదని ఇంతవరకే చెప్పాం. అతను గోపాలచంద్రుడింటికి ఒక విశ్వాసపాత్రుడైన నౌకర్ని పంపించాడు. వాడు వెళ్ళి "ఏమయ్యో! నీమీద మేనేజర్ గారికి చాలా కోపంవచ్చింది" అని చెప్పాడు. ఆకోపం ఎందుకువచ్చిందోమాత్రం చెప్పలేదు.

అకారణంగా మేనేజర్ గారికి ఎందుకు కోపం వచ్చిందా అని గోపాలచంద్రుడు చాల విచారితుడైనాడు. తారిణీబాబు బ్యాంకి పెద్ద కొట్టులో మేనేజర్ ఉద్యోగం చేస్తున్నాడు. బ్యాంక్‌లో అతడంటే మంచి పేరుంది. ఆఫీసర్లందరికీ ఇష్టుడు. గోపాలచంద్రుడిమీద ఏదో నాలుగుమాటలు కల్పించి ఆఫీసర్లకు చెప్పాడంటే అతని కంట్రాక్టుపని ఊడిపోగలదు. అందుకేత గోపాలచంద్రుడు ఆ మర్నాడే బండియెక్కి పట్నానికి వచ్చాడు. ఇంటికైనా వెళ్ళకుండా మొకామొక తారిణీబాబు దగ్గరకుపోయి ప్రణామంచేసి అపరాధిలా చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

తారిణీబాబు గోపాలచంద్రుడు రావటం చూశాడు. కోపంగా ముఖం ప్రక్కకు తిప్పుకున్నాడు. ఏమీ మాట్లాడలేదు. గోపాలచంద్రుడు చాలాసేపు అలాగే నిల్చుని, చివరకు వినయంగా ఇలా మనవిచేసుకున్నాడు—

"అయ్యా! బాబూ! మీ కృపవల్లనే నేను బ్రతుకుతున్నాను. మీరు పెట్టిన భిక్షే నా ఉద్యోగం. మీ దయవల్లనే నాకీ కంట్రాక్టుపని లభించింది. మీ సహాయం నేనెన్నడూ మరచిపోలేను. మీ సేవకుణ్ణి. నావల్ల ఏదైనా అపరాధం వస్తే చెప్పండి. మీరు చెప్పినట్లు చేస్తాను. ఎప్పుడైనా యీ సేవకుడు తమ ఆజ్ఞ జవదాటేడా?"

"ఏమీ, కాదులేవయ్యా! ఇప్పుడు నువ్వు ఎవరికిందా లేవు. కంట్రాక్టు పని బాగావుంది; డబ్బు పూరాగా వచ్చేస్తున్నది. సరే చూద్దాంలే. దొరగారితో మాట్లాడి నీకీ పని యిప్పించిందెవరో తెలుస్తుంది. ఇకముందు మళ్ళీ నీకీ కంట్రాక్టులు ఎవరిస్తారో చూస్తాను"—అన్నాడు తారిణీబాబు.

"మీ అనుగ్రహంవల్లనే కదండీ నాకింత బ్రతుకుతెరువు ఏర్పడింది! అంత మాత్రం మరచిపోతానా? అటువంటప్పుడు మీకు నేనెన్నడైనా అపకారం చేస్తానా? మీ చెప్పుచేతలలో మెలగటమే మహాభాగ్యంగా తలుస్తున్నవాణ్ణి మీ మాట వినకపోతే ఇంకెవరిమాట వింటానండీ బాబూ!"

"నీకు మా మాటలెందుకు రుచిస్తుందిలే, సరే, ఇంటికిపో. పోయి మీఅమ్మ నన్నెలా అవమానించిందో తెలుసుకో. ఆవిడ నా మనిషిని చీపురుతో బాది గేటికి వెళ్ళగొట్టింది. అంతకన్నా నాకు మరేమి అవమానం కావాలి ? మీ నాన్న మిత్రుడాయె నన్నెంతో గౌరవించాడు. మీఅమ్మకు నా సంగతేమి తెలుస్తుంది ? కష్టాల్లో వున్నప్పుడు చూడలేక అన్నవస్త్రాలిచ్చి పోషించాను; నన్నే అలా అవమానిస్తుందా ? సరేలే కానీ అప్పుడే ఏమైంది !"

"ఏమన్నారూ మా అమ్మ దరిద్రురాలు. మీ వంటి ధనవంతులను ఎందుకు అవమానించింది ? విషయమేమిటో చెప్పండి ?"

"నీతోకూడా చెప్పి నిన్నుకూడా అవమానించమన్నదా ? పోనీలే ఎందుకూ మళ్ళీచెప్పటం ? చెప్పినమాత్రాన ఏం లాభం ? నువ్వు గొప్పవాడివై పోయావు; బాగా ధనం ఆర్జించావు. నేను మామూలుమనిషిని నువ్వు నాముఖం ఎందుకుచూస్తావు ? నాతో ఎందుకు సంబంధం చేస్తావు ?"

" ఏమన్నారూ ? మీతోటి సంబంధమా ? అంతకన్నా నాకు సౌభాగ్యం మరేం కావాలి ? మీఐశ్వర్యం తిని బ్రతకటమే ప్రతిష్ఠగా ఎంచు కుంటూన్న దరిద్రుడికి మీచుట్టం అని చెప్పుకోగల మహదవకాశం దొరకు తుందా ?"

తియ్యని మాటలతో దేవతలుకూడా ప్రసన్నులౌతారు. తారిణీబాబుకు కోపం జారిపోయింది. నౌకరును పిల్చి 'ఒరే, మోహన్ ! కాస్త పొగాకు పట్టుకురా' అని ఆజ్ఞాపించాడు. గోపాలచంద్రుణ్ణి చూసి తిరిగి—"కూర్చో, నిల్చు న్నావే ? చాల దూరప్రయాణంచేసి వచ్చావు కాబోలు ! ఇంకా నువ్వు ఇంటికి వెళ్ళినట్టులేదే ! యెకాయెకి ఇక్కడికే వచ్చేసినట్టున్నావు. నీవంటి నెమ్మదిగల యువకులనుచూస్తే నాకు సంతోషం"—అన్నాడు.

"పరవాలెండి; నేను నిల్చునేవుంటాను. ఇంతవరకూ మీ ఆజ్ఞ ఏమిటో చెప్పారుకాదు మరి! మీ ఆజ్ఞ పాలించాక గాని నేను కూర్చోను, అన్నం తినను, నీళ్లు త్రాగను."

తారిణీబాబు ముఖంలో సుప్రసన్నత తొణికిసలాడింది. ఆయన హృదయం ఆనందంతో నిండిపోయింది. గోపాలచంద్రుని బలవంతాన కూర్చో బెట్టాడు. "నువ్వేమీ గాభరాపడకు. ఏమీ లేదులే. మీ నాన్నమీద నాకెంత ప్రేమ వుండేదో నువు ఎరుగుదువు కదా !"—అన్నాడు.

"ఎరుక్కేమండి; బాగా ఎరుగుదును"

"కష్టాలలో ఆయనకు సహాయం చేసినవాడ్నీ వూళ్ళో ఎవరూ లేరు. అవసరం వచ్చినప్పుడల్లా నాదగ్గిరకే వస్తూండేవాడు. ఆసంగతికూడా నువ్వు ఎరుగుదువు."

"చిత్తం"

"ఆయన చనిపోయినతరువాత మీఅమ్మకు అప్పుడప్పుడు ఏవో సహాయం చేస్తూనేవచ్చాను. బర్ద్వాన్‌లో ఆఫీసర్లకు సిఫార్సుచేసి నీకునౌకరీ చూపించాను. నీచెల్లెలికి చొక్కాలు, పరికిణీలు కుట్టిస్తూవచ్చాను. అటువంటి నాసహాయమంతా నువ్వు మరచిపోయివుండవనుకుంటాను. నన్నుగురించి నేను ప్రశంసించుకోవటం బాగుండదు. కాని మిత్రబాబు కుటుంబానికి నేను చేసినఉపకారం నీకు తెలుసు"

"చిత్తం, తెలియకేమండి"

"మీకు నేను ఎందుకు సహాయంచెయ్యాలి? మీవంశం మంచిది; మీరు ఆచారవంతులు; మీగుణసంపత్తి మంచిది, ఏ సహాయమైనా అటువంటి మీకు చెయ్యకపోతే మా నాస్తిక సోదరుని అల్లుడికి చేస్తానా? ఔను, గోపాల్! ఈ ఘోరకలికాలంలో కూడా ధర్మం లేకపోలేదు. ఇంకా సూర్యుడు తూర్పునే ఉదయిస్తున్నాడు. మీవంటి సద్వంశ్యులకు ఉన్నతి రాకమానదు"

"మీదయ"

"నాకు పట్టుకున్న చింతయేమంటే – నేను సంపాదించిన ధనం, భూమి, ఇళ్ళు – ఈసంపదంతా ఎవరికిచ్చిపోదామా అని. ఉన్నఒక్కకూతురూ ఉమ మమ్మల్ని దుఃఖంలో ముంచి వెళ్ళిపోయిందికదా! ఆదుఃఖంతోనే నాభార్యేమో మంచంపట్టి చావుకు సిద్ధంగా ఉంది. నాకు ఎంతఆలోచించినా ఈధర్మపురంలో కాస్త ఆచారం వ్యవహారం గుణసంపత్తీ కలది ఒక్క మీమిత్రబాబు వంశమే కనిపిస్తోంది. ఏదోవిధంగా నాతో మీకుసంబంధం కలిసిందంటే నా యీ ఆస్తి యావత్తూ మీకే చెందగలదు ___ నీకుగాని మీచెల్లెలికి గాని ___"

గోపాలచంద్రుడు తెలివితక్కువవాడు కాడు. ఆ మాటల తీరునుబట్టి తారిణీబాబు ఆంతర్యం పసిగట్టాడు. సరే, మనసులో ఒక నిశ్చయానికి వచ్చాడు. పిల్లకు ఇష్టమేనా, కాదా ___ అన్న విషయంతో పనేమిటి? ఆడది పురుషుని సుఖపెట్టేందుకూ, వంశగౌరవం కాపాడేందుకూ మాత్రమే జన్మిస్తుంది. ఆడదాని సుఖంగురించి ఆలోచించేవాడెవరూ లేరు. చెల్లెలిని తారిణీబాబు

ఇంట్లో పడవేయటంద్వారా మిత్రబాబు వంశానికి సిరి, సంపద, గౌరవమర్యాదలు లభ్యమయ్యేట్లయితే అంతకన్నా పరమసౌభాగ్యం ఏంకావాలి?

"బాబూ! మీరలా సెలవివ్వటం మాపై దయారసం వర్షించటమే, నాకు అంతకన్నా కావలసినగౌరవం ఏముంది? మేము చాల దీనస్థితిలోవున్నాం మీతో సంబంధం కలిసే మాకీప్రపంచం స్వర్గతుల్యమైందన్నమాటే"— అన్నాడు గోపాలచంద్రుడు.

"భేష్! నీలాంటి వినయవంతుడు, మధురభాషి ఈకాలంలో ఎవరున్నారోయ్! నిన్ను నాహృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను. ఇక నాయావదాస్తీ నీదన్నమాటే. నాకున్నదంతా నీకే ఇచ్చివెయ్యాలని సంకల్పించుకున్నాను. మీవంశం ఉన్నతి చెందగలదు. నీచెల్లెలు నాగృహలక్ష్మియై నాయింటికి శోభతేగలదు. మీరెల్ల వెయ్యేళ్లు బ్రతకాలి. నువ్వుత్వరలో వివాహంచేసుకుని నీకూలిపోయిన యిల్లు మళ్లీబాగా కట్టించుకుందువుగాని"

"మేము మీసేవకులం. మీఆజ్ఞ అయితే నాచెల్లెలు మీకు దాసి కాగలదు. కాని మీవంటి వారితో సంబంధంచేయగల స్థితిగతులు మాకు లేవు. సగంపడిపోయిన యింట్లో వుంటున్నాం. మరమ్మతులు చేయలేక పోయాం. పాడుబడిన కొంపలావుంది. మీదయలేకుండా అది ఎలా బాగుపడుతుంది చెప్పండి. మీరు ఇంత దయతో మాసంబంధం చేసుకోటానికి ఇష్టపడుతున్నారు మీవల్లనే అది బాగుపడాలి. మీమాటాన్ని అని నేను నలుగురికి చెప్పుకుని గర్విస్తాను."

గోపాలచంద్రుడు ఇన్నాళ్ళనించీ బర్ద్వాన్‌లో వుంటూ కంట్రాక్టుపని చేయటమే కాదు, మాటలచతురతకూడా నేర్చుకున్నాడన్న సంగతి తారిణీబాబు గ్రహించకపోలేదు. లౌకిక వ్యవహారాల్లో కుర్రవాడు మంచిపాండిత్యమే అర్జించాడు. చెల్లెలిని అమ్మివేసి డబ్బు చేతిలో వేసుకోవాలని చూస్తున్నాడు. తారిణీబాబు సంకోచించాడు. కాని సుఖదరిసౌందర్యం జ్ఞాపకంవచ్చింది. ఆబాలిక అధరామృతపానం చేయాలని అతని రసనాగ్రం ఉవ్విళ్ళూరుతోంది. అన్నాడు పరియాచకంగా—"సరే, చెప్పు. అయితే నీఅభిప్రాయం ఏమిటి? అసలు నా సర్వస్వమూ నీకే యిస్తా నంటున్నాను. సరే నీయిష్టంవచ్చినట్టే తీసుకో. ఒక పదిరోజుల తరువాత ఇస్తాను. అభ్యంతరం ఏముంది?"

"నా అభిప్రాయం మీకు తెలియకుండావుందా? ఇల్లు నాలుగువైపులా పడిపోయింది. మీచరణ ధూళితో పవిత్రము కావలసిన ఆయిల్లు మరమ్మతు

చెయ్యాలి. మీరువచ్చి స్నానం చెయ్యటానికి పెరటితోటలో దిగుడుబావి కూడా బాగుచేయించాలి. మాయిల్లు శివాలయంలా ఉంది ఇప్పుడు. మీరువస్తే కూచో టానికి కుర్చీఅయినా ఎక్కడినుంచి తెచ్చేది? మంచాలు, కుర్చీలు, పరుపులు దిండ్లు — అన్నీ కావలసిందే. ఇంకో సంగతి కూడా ఉంది. మీవంటి అల్లునికి మాఅమ్మి రాగికంచంలో ఎలా అన్నం పెడుతుంది? ఒక వెండికంచం కావలసిందే, పెళ్ళికివచ్చిన మా చుట్టాలనందరినీ సంతృప్తిపరచి పంపించాలికదా! అన్నీ తెలిసినవారు మీరే సంగతులన్నీ ఎరుగరుకనుకనా? మీరే ఆలో చించండి. అయిదువేలరూపాయలన్నా లేకపోతే మేము ఈ పెళ్ళికి తూగలే మనిపిస్తోంది."

భూగర్భంలో ద్రవపదార్థా లెన్నో ఉంటాయనీ, ఆవిరి హెచ్చినప్పు డవి అగ్నిపర్వతముఖంగా ఒక్కొక్కప్పుడు విస్ఫోటనంగా పైకి వస్తాయనీ శాస్త్రజ్ఞులు చెప్తారు. అట్లాగే కట్నప్రసంగం వచ్చేసరికి తారిణీబాబు క్రోధం విజృంభించసాగింది. కాని అతడాకోపాన్ని పైకి ప్రకటించలేదు. అణచుకున్నాడు. వెయ్యి - పది హేను వందలతో పరిష్కారం చేసుకోవచ్చులే అన్న ధైర్యంతో ఉన్నా డిది వరకు. పేదవాడికి ఒక్కసారిగా వెయ్యిరూపాయలు వస్తూంటే చాలదూ? అంతటితోనే వాడు తృప్తిపడి చెల్లెలిని అమ్మివేస్తాడు — అని తారిణీబాబు భావించాడు. కాని ఇప్పుడు గోపాలచంద్రుడు అయిదువేలు అడిగేసరికి ఆయ నకు కోపం మండిపోయింది. అన్నాడు కఠినంగా — "ఏమన్నావ్! అయిదు వేలా? మాట్లాడితే అందరికీ నచ్చేలా మాట్లాడాలి? మీవంశగౌరవం నేనెరగ నిదా? యావజ్జీవమూ అడుక్కుతిన్నాడు మీనాన్న. ఇప్పుడు నువ్వుకూడా బిచ్చమే ఎత్తుతున్నావన్నమాట! అయిదువేల రూపాయలు నీకంత తేలిగ్గా కనిపిస్తున్నాయేం? అయిదువేల రూపాయలు ఒక్కసారిగా మీవంశంలో ఎవరయినా కళ్ళతో చూచారా అసలు? నన్నే నువ్వు అలా అడగటం నీకు సిగ్గనిపించలేదూ? నీవంటిస్వార్థపరునితో సంబంధం చేయటం నరకయాతన లనుభవించటమే. నీవంటి కులము చెడబుట్టిన వానిముఖం చూడరాదు. ఛీ"

నాజర్ గారి కోపంచూచి గోపాలచంద్రుడు శాంతంగా ఒక నమస్కారం మాత్రంచేసి మౌనంగా ఉండిపోయాడు.

నాజర్ గారు అలా కోపగించుకున్నందువల్ల లాభం ఉండదని వేరుగా చెప్పనక్కర్లేదు. ఒక లేతపిల్లపిచ్చి మనసు పోయిన ముసలివాని హృదయం లేతగా తిరిగింది. సుమిత్రను చెరువుగట్టు దగ్గర చాలసార్లు పనిమీద వెళ్ళిచూ చాడు. ఆ విశాలనేత్రాలు, వంకర కనుబొమలు, ఎర్రని పెదవులు, నల్లని సోగ

వెక్కుటికలు చూచాడు, అతనిమనసు జారిపోయింది. ఆ పిల్ల అందం తన హృదయంలో అంకితమైపోయింది. తన రక్తం వెచ్చించి రూపాయలు సంపాదించాడు. ఆ రక్తం ఇచ్చియైనా ఆ పిల్లను పొందవలెనని సంకల్పించుకున్నాడు. డబ్బు ముందుగా వాడికిచ్చినంత మాత్రమేం? పిల్లను తనయింటికి తెచ్చుకున్న తరువాత వడ్డీతో సహా వసూలు చెయ్యవచ్చు. "ఈ పిల్లను కాస్త వేలం వెయ్యించకపోతే నా పేరు తారిణీబాబు కాదు"—అనుకున్నాడు మనసులో.

చాలరోజులవరకు బేరం సాగింది. తారిణీప్రసాద్ తరఫువారు ఒకటి రెండు, చివరకు మూడువేల రూపాయలవరకూ ఇస్తామన్నారు. "మేము చాల బీదవాళ్లం. మామీద తారిణీప్రసాద్‌గారు కాకపోతే ఇంకెవరు దయ చూపిస్తారు?" అంటూ వచ్చాడు గోపాలచంద్రుడు. ముసలితనంలో పెళ్లికుమారుడు కావాలని ఉబలాటపడుతూన్న మనిషి డబ్బుకు లెక్కచూడడని గోపాలచంద్రునికి బాగా తెలుసు. బేరం అయిదువేల కన్నా తగ్గించటం అతనికిష్టంలేదు.

చివరకు నాలుగు వేలిస్తానని తారిణీబాబు ఒక దూతచేత కబురు పంపించాడు. గోపాలచంద్రుడు అంతకుకూడా ఒప్పుకోకపోతే సనాతనపురంలో వసుబాబు కూతురొకతె, పదిపన్నెండేళ్లది ఉన్నది; ఆ సంబంధం మాట్లాడి ఏమైనా కుదుర్చుకొమ్మని దూతను ఆదేశించాడు. మొత్తంమీద ఈ నెలలోనే వివాహమై పోవాలని సంకల్పించుకున్నాడు తారిణీబాబు.

గోపాలచంద్రుడు మరి ఇంకా బెట్టుచేస్తే బాగుండదని చిన్న వాదంతో నాలుగువేలకు ఒప్పుకున్నాడు. ఆ ఖర్చులకని ఈ ఖర్చులకని ఎలాగో ఇంకో అయిదు వందలు ఎక్కువగానే అడిగి పుచ్చుకున్నాడు! పెళ్లియేర్పాట్లు అయిదువందలతో ముగించేశాడు. నాలుగువేలరూపాయలూ తన పేర కంట్రాక్టు లెక్కలలో జమకట్టుకున్నాడు.

5

నగేన్‌గారు రెండో పెళ్లి చేసుకోబోతున్నారని ప్రస్తుతం వార్త గుప్పుమన్నది. గ్రామంలో కెల్లా అందమైనపిల్లే తారిణీబాబు ప్రాణేశ్వరి కాబోతున్నది; మిత్రబాబు కుటుంబానికి మంచిరోజులు వచ్చాయి; పెళ్లికి దేశంలోని జమీం

దారులంతా వస్తారు; బీదవాళ్ళకు సంతర్పణలు, వస్త్రదానాలు జరుగుతాయి—ఇలా వీధి వీధినా, ఇంటింటా ఆదే ప్రసంగమైపోయింది.

రైతులు పొలాలనించి ఇంటికి వెడుతూ తారిణీబాబు ఇంటివద్ద ఆగి రెండు మూడు మంచిమాటలు పలికి వెళ్ళిపోతున్నారు. స్త్రీలు నీళ్ళరేవునుంచి యింటికి వెడుతూ గోపాలచంద్రుని ఇంటిముందు ఆగి పెళ్ళికూతుర్ని చూచి పలుకరించి పోతున్నారు.

తారిణీబాబు గది ఉదయం మొదలు మధ్యాహ్నంవరకూ, రెండుగంటలు మొదలు రాత్రి ఝాము పొద్దుపోయేవరకూ వచ్చేపోయేవారితో కోలాహలంగానే ఉంటోంది. బంధువులు, మిత్రులు, సమాజపు పెద్దలు, పండితులు, సలహాదారులు – విరివిగా వచ్చిపోతున్నారు. వచ్చేవారందరికీ తారిణీబాబును ప్రశంసించటమే పని.

"తారిణీబాబు ఈపెళ్ళి ఎంతో ఆలోచించి చేసుకుంటున్నాడు. ఆయనలాంటి బుద్ధిమంతుడు, దూరదర్శి ప్రపంచంలో ఎవరూలేరు. లక్ష్మీ సరస్వతు లిద్దరూ ఆయనయెడ నిత్యప్రసన్నలు. చక్రవర్తులకుకూడా లేని గౌరవం ఉంది ఆయనకు అందరిలో. ఈ ధర్మపురంలో ఎవరికి ఏ ఆపదవచ్చినా ఒక్క తారిణీబాబు తప్ప ఎవరాదుకుంటున్నారూ? ఆయన చిరంజీవియౌగాక! శీఘ్రమే పుత్రసంతానలబ్ధికలిగి సుఖించుగాక!"—అంటాడొక సమాజపు పెద్ద.

"తారిణీబాబు పరమధార్మికుడు. ఆయన బుద్ధి ఎప్పుడూ ధర్మమార్గాన్నే అనుసరిస్తూ ఉంటుంది. కులశీలాదిసులక్షణసమన్వితమైన పిల్లనే పెళ్ళాడబోతున్నాడు. శాస్త్రానుసారంగా నడచుకుంటూ ధర్మపాలన చేస్తున్నాడు. ఈ కాలంలో ధర్మబాహ్యులు ఎన్ని అకార్యాలైనా చేస్తున్నారు. కొందరు రజస్వలానంతర వివాహాలు చేసుకుంటున్నారు. మరి కొందరు విధవలను పెళ్ళాడుతున్నారు. మరికొందరు వర్ణాంతర వివాహాలకుకూడా దిగుతున్నారు. ఛీ, ఛీ, ఇలాపతితమైపోయిన సమాజం తారిణీబాబు ధర్మాచరణమును చూచి బుద్ధి తెచ్చుకోవాలి. ఆయన కేవలం పుత్రార్థియై తొమ్మిదేళ్ళ శీలవతిని పాణిగ్రహణం చేస్తూ మన సంఘగౌరవాన్ని ఇతోధికం చేస్తున్నాడు"— అంటాడు ఒక పండిత శిఖామణి.

"తొమ్మిదేళ్ళ బాలికను మీరెందుకు చేపట్టకూడదూ? మీకమంత పెద్ద వయసు ఉందని? యాభైయేళ్లుకూడా దాటలేదు. అసలు వివాహం చేసుకో వలసిన వయసు ఇప్పుడే. మీ అందం, పటుత్వం—ఈనాటి యువకులకుకూడా

లేదని చెప్పవచ్చు. పెళ్ళికూతురు ఎన్నిజన్మల తపస్సో పండి మిమ్మల్ని భర్తగా పడయబోతున్నది."—అన్నారతని మిత్రులు.

ఈ మాటలన్నీ వింటూ తారిణీబాబు ఆనందపులకితుడైపోయాడు. చాటున మాటిమాటికీ తన ముఖం అద్దంలో చూచుకుంటాడు. రంగు వేయటం చేత తల వెంట్రుకలు, మీసాలు, నల్లగానే వున్నాయి. మంగలికి ఎక్కువ జీతం ఇచ్చి రోజూ క్షవరం చేయించుకుంటున్నాడు. ఇంకా గడ్డం, మీసాలు రాని బాలకుమారుడులా కనిపించాలని ఉబలాటం!

కంసాలి వాళ్ళకోసం రోజూ తారిణీబాబు ఇంటికి వస్తున్నాడు. పాత సొమ్ములన్నీ కరగేసి కొత్తసొమ్ములు చెయ్యమని తారిణీబాబు ఆజ్ఞ అయింది. కొత్తసొమ్ములతో కొత్తభార్యను అలంకరించాలని అతని కోరిక. ఆమె పాపటపై సీమంతం అలంకరిస్తాడు. బాహువులకు కేయూరాలు పెడతాడు. నూతన ఉరోజాలమీద చంద్రహారం వేస్తాడు. ఆమె చేతుల బంగారుగాజుల చప్పుడు విని తన జన్మ కృతార్థమైనట్లు భావిస్తాడు. ఇలాటి ఆలోచనలతో ముసలివాని హృదయం ఆనందంతో నృత్యంచేస్తోంది. శరీరమంతా పులకాంచితమౌతోంది. ప్రేమలో పిచ్చివాడైపోతున్నట్టున్నాడు.

ఒకనాడు తారిణీబాబు యింట్లో ఇసుకవేస్తే రాలకుండా జనం క్రిక్కిరిసి వున్నారు. దాసదాసీజనులుకూడా కొత్తబట్టలు కట్టుకొని బహువ్యగ్రులై ఉన్నారు. బజారునించి సరుకులు బుట్టలనిండా ఇంటికి చేరుతున్నాయి. కలకత్తానించి పలురకాల పళ్ళూ, బర్ద్వాన్‌నించి మిఠాయిలూ వచ్చాయి; అంబారఖానా నిండిపోయింది. ఇంటి వివిధ వస్తువుల సంగ్రహం జరుగుతోంది; బైట బాజాలు మ్రోగుతున్నాయి. గ్రామమంతా ఆనందభరితమై ఉంది.

సుమిత్ర, సుధ - ఇద్దరూ ఒకరినొకరు కావలించుకుని ఏడ్చారు. ఒకనాడు సుమిత్ర బాబాయిగారింటికి వెళ్ళింది. పిన్ని మృత్యుశయ్యపై పడి ఉంది. సుమిత్రను ఆమె చూచి గాఢం కౌగిలించుకున్నది. కాని అది ఆనంద సమయం; అందరూ ఆనందమగ్నులై ఉన్నారు. సుమిత్ర ఏడుపు ఎవరూ వినలేదు. మంగళవాయిద్యాలు మిన్నగా మ్రోగినవి. ముసలితారిణీబాబు వివాహంకదా మరి!

ఇక్కడ పెళ్ళికూతురు ఇల్లుకూడా కోలాహలంగానే ఉంది. ఒకప్పుడు మిత్రబాబు ధనవంతుడైయున్న రోజుల్లో పేరుప్రఖ్యాతులు కలవాడే. చుట్టుపట్టు గ్రామాల్లో ఆయనకు బంధువులు చాలామంది ఉన్నారు. కాని చీకటి

పడగానే పక్షులన్నీ తమతమ గూళ్ళకు వెళ్ళిపోతాయి; అలాగే ఆ బంధువులంతా తనకు దరిద్రదశ రాగానే త్యజించి తమతమ యిళ్ళకు వెళ్ళిపోయారు. ఒక్కసారికూడా ఎవరూవచ్చిచూచిపోలేదు. కాని సూర్యోదయం కాగానే పక్షులన్నీ కలరవం చేసుకుంటూ ఆకాశమంతా ఆక్రమిస్తాయి; అలాగే మిత్రబాబు వంశసౌభాగ్య సూర్యోదయం చూచి చుట్టాలందరూ వచ్చి సుభద్ర తల్లిగారిల్లు చుట్టుముట్టారు!

సుభద్రకు పెద్దమ్మవరుస అయిన ఒకావిడ ఉంది. ఆమె ఒక ధనవంతుని భార్య. ఆమె స్థూలశరీరంనిండా బంగారపు సొమ్ములే. ఇన్నాళ్ళకా యిల్లాలికి చెల్లెలి యిల్లు జ్ఞాపకం వచ్చింది. పల్లకీ యెక్కి పెళ్ళికి హాజరయింది. ఇంట్లోకి నవ్వుతూవచ్చి—“చెల్లెలా! ఎన్నాళ్ళనించో అనుకుంటాను: ఒకసారి వచ్చి సుభద్రను చూచిపోదామని. కాని యింటిదగ్గర అస్తమానం, ఏదో తీరని పని ఉంటూనేఉంటుంది, రోజూ బయలుదేరదామనుకుంటాను. కాని నేను కదిలి రావటమంటే సామాన్యమా? ఇవాళ పనులన్నీ వదలివేసి సుభద్రను చూచి పోవటానికి వచ్చాను. భగవంతుడు దానికి దీర్ఘాయువు ప్రసాదించుగాక! భర్తగారి యింటికి గృహలక్ష్మి యౌగాక! తొందరలో సుపుత్రప్రాప్తి కలుగుగాక! నేను అప్పుడప్పుడు తారిణీబాబుగారి యింటికి వస్తూపోతూనే ఉంటాను. అమ్మాయి కబురు తెలుసుకోకుండా ఉంటానా? నేనుమాత్రం దానికి అమ్మను కామా!”—అంటూ ప్రియవచనాలు నాలుగు పలికింది.

సుభద్రకు వేలువిడిచిన మేనత్తకూడా ఒకతె పెళ్ళికివచ్చింది. తమ్ముడు చనిపోయినతర్వాత మళ్ళీ ఒక్కసారైనా ఈమె ఇటుతిరిగి చూడలేదు. ఒక సామాన్య కుటుంబీకురాలు. సరసమైన మనిషి కాదు. మరీ దరిద్రావస్థలో ఉన్నప్పుడొకసారి సుభద్ర తల్లికి ఆమె అయిదురూపాయలు అప్పు ఇచ్చింది. ఆసొమ్మును వడ్డీ అసలు ఫాయిదాలతో మళ్ళీ వసూలుచేసుకునేదాకా ఆమెకు నిద్రపట్టలేదు. అటువంటి మనిషి ఇప్పుడు పెళ్ళికివచ్చి ఎంతో ప్రేమపొంగిపోయినట్టు మాట్లాడింది; పెండ్లి పనులన్నీ స్వయంగా చేస్తోంది.

సుభద్ర కొక పినతల్లి ఉంది. ఆమె భర్తకూ, సుభద్ర తండ్రికీ వారి వారి జమీందారీల విషయమై చాలకాలం ఏదో తగాదా సాగింది. సుభద్ర తండ్రి చనిపోయిన తరువాత ఆ పినతల్లి సుభద్ర తల్లి సౌదామిని దగ్గరనించీ తన రావలసిన బాకీ అంతా వసూలుచేసింది; సౌదామిని యింట్లో వస్తువులన్నీ వేలం వేయించింది. ఆవిడ తన పిల్లకు మిఠాయిపెట్టి—“సుభద్రను చూపించ

తీసుకొర్రా"—అని పంపించేది. సౌదామిని చాల సహనశీలి. చెల్లెలి అత్యాచారమంతా కిమ్మనకుండా సహిస్తూవుండేది; తన అభాగ్యానికి తానే లోలోపల కృశించిపోతూ ఉండేది; ఈ ప్రపంచంలో రూపాయికి భలే శక్తివుంది. నేడు సౌదామిని ఒక గొప్పయింటివారితో సంబంధం చేస్తోంద నేటప్పటికి ఆ చెల్లెలు పూర్వపు శతృత్వమంతా మరచిపోయింది. ఆమెకు సౌదామినియెడ ఎక్కడలేని ప్రేమ పొంగుకుంటూ వచ్చింది. చాలచాల ప్రియవచనాలు పలికింది. సుభద్రను ఎంతగానో ఆదరించి ఆశీర్వదించింది.

ఇలా ఒకప్పుడు దూరమైపోయిన బంధువులంతా వచ్చి పెళ్ళి పనులలో నిమగ్నులైయుండటం సౌదామినికి సంతోషదాయకంగానేవుంది. పిలవక పోయినా అనేకమంది దయదలచి వచ్చారు. ఈ బంధువర్గమంతా ఇప్పుడు చూపుతూన్న ప్రేమలో కనీసం నాలుగోవంతైనా ఇదివరకు చూపించియున్నట్టయితే సౌదామిని సుధా సుమిత్రలపై ఆధారపడియుండవలసిన గతి పట్టేది కాదు. సుభద్ర కాస్త తల్లికన్నా చతురురాలు. తండ్రినిబోలిన తెలివితేటలా పిల్లది. ప్రౌఢయువతులవద్ద సుభద్ర ఏమీ మాటాడేదికాదు. వాళ్ళు చూపే ప్రేమకూ, పలికే నెయ్యపుమాటల కామె నేత్రాలు చెమ్మగిల్లేవి. ఒకనాడామె ఇంట్లో బావిదగ్గర స్నేహితురాళ్ళతో కలసి ఆడుకుంటోంది. ఒక సందర్భంలో సుభద్ర పకపకానవ్వింది. "జోసేమర! గొప్పయింట్లో పోయి పడుతున్నావు. ఆనందం ఆపుకోలేక పోతున్నావే మరీను?"—అన్నదొక స్నేహితురాలు.

"అబ్బే! అందుకు కాదే నేను నవ్వింది!"—అన్నది సుభద్ర.

"మరియెందుకూ నవ్వుతున్నావు? దాచకుండా చెప్పు"

"ఎందుకంటే—మా పెద్దమ్మ, మేనత్త, పిన్ని, అందరూ నామీద చూపిస్తూన్న అత్యంతఅపేక్షాభావాన్ని తలుచుకొని నవ్వుతున్నాను"

"ఆలోచించుకొని చెప్పావులే ఒక కారణం ఎలాగైతేనేం? పెళ్ళిజౌతున్నప్పుడు బంధువులు రారా? వాళ్ళందరూ నీమీద ప్రేమ ప్రకటించటంలో తప్పేముంది? అంతమాత్రానికే నవ్వెందుకు వస్తుంది?"

"అదికాదు; వాళ్ళందర్నీ చూస్తోంటే నాకొక కథ జ్ఞాపకంవచ్చి నవ్వాను. ఆకథ మీకు చెప్పనా?: ఒకవూళ్ళో ఇద్దరన్నదమ్ములున్నారు. అన్నగారు చాల ధనవంతుడు. తమ్ముడేమో మరీ బీదవాడు. అన్నగారి భార్యకు గీర్వాణం బలిసిపోయింది. పండుగ వచ్చినా, పరం వచ్చినా తోడికో

దగ్గిరి పిల్చేది కాదు; అసలు ఆమెతో ఎప్పుడూ పలుకరించేదే కాదు. ఎప్పుడైనా ఎదురుపడినా కన్నెత్తి చూసేదే కాదు. పాపం ఆ తమ్ముడు కటిక దరిద్రంలో అవసలు పడుతూనే ఉన్నాడు. చివరకు తన భార్యాబిడ్డల దైన్యం చూడలేక ఉద్యోగం వెతుక్కోటానికి వెళ్ళాడు.

"ఏదో పట్నంచేరి ఒక వ్యాపారం చేసి అతను చాల ధనం ఆర్జించాడు. ఏడు సంవత్సరాల తర్వాత ఇంటికి తిరిగివచ్చాడు. ఇల్లు బాగా కట్టించుకున్నాడు. పెరట్లోపల అందమైన దిగుడుబావి త్రవ్వించుకున్నాడు. కొంచెం భూమి, పుట్రి కొనుక్కున్నాడు. పెద్ద పెద్ద ధనవంతులలో తిరుగ నేర్చాడు. భార్యాబిడ్డలతో సుఖంగా కాలక్షేపం చేస్తున్నాడు.

"ఈ వచ్చిన ఐశ్వర్యం చూసి పెద్ద తోడికోడలు చెల్లెల్ని తన యింటికి ఆహ్వానించి పల్లకీ పంపింది. ఆవిడ యింటికి రాగానే ఎక్కడలేని ప్రేమా ఒలికించి గాఢంగా కౌగిలించుకుంది; కూర్చోటానికి ఆసనం ఇచ్చింది; ఒక దాసీదానిచేత ఆమెకు సేవలు చేయించింది; స్వయంగా ఒక వెండి పళ్ళెంలో షడ్రసాన్నాలు వడ్డించి తెచ్చి ముందు పెట్టింది.; సుగంధి శీతలజలములు త్రాగటానికి ఇచ్చింది.

"చెల్లెలు ఆ భోజన సామగ్రిని నాలుగు భాగాలు చేసి, పీటమీద నించి లేచి ఇవతలికి వచ్చేసింది.

"అదేమిటి? నువ్వేమీ తిన్నావు కాదే' అని అడిగింది పెద్ద తోడికోడలు.

"అక్కా! నువ్వు ఎవరికోసమని ఉద్దేశించి యీ భోజనసామగ్రి తెచ్చావో, ఆ నలుగురికే నాలుగు భాగాలు ప్రత్యేకించేశాను. నాకోసం నువ్వేమీ తీసుకురాలేదు' _ అన్నది చెల్లెలు.

"నీకోసం కాకపోతే ఎవరికోసం తెచ్చానూ!'

"ఒక భాగం మా కొత్త భవనానికి; రెండో భాగం మా దిగుడు భావికి; మూడో భాగం మేము కొన్న జాగీరుకు; నాలుగో భాగం మా యితర వస్తు సామగ్రికి. అవన్నీ చూసే నువ్వు ఇవాళ ఈ వంటకాలన్నీ తయారుచేసి తెచ్చావు. అంతేగాని నాకేమైనా పెట్టాలన్న ఉద్దేశమే నీకు ఉన్నట్లయితే _ నేను దరిద్రంలో ఉన్నప్పుడు, నా బిడ్డలు ఆకలితో విల విల లాడినప్పుడు _ నువ్వు ఒక్కనాడైనా నన్నుగాని, నా బిడ్డల్నిగాని పిల్చి ఏమైనా పెట్టావా?' అంది.

"పెద్దతోడికోడలు మాటాడలేకపోయింది. కథ చెప్పి సుభద్ర మళ్ళీ కిలకిలానవ్వింది. సూర్యాస్తమయమైంది; మంగళవాద్యాలు మ్రోగుతున్నాయి. ప్రౌఢ స్త్రీలంతా ఒకచోట కూచుని పరియాచకాలాడుకుంటున్నారు. దాసదాసీజనంతో సౌదామిని గృహం కళకళలాడుతోంది.

బైట గోపాలచంద్రుడు సభావేదిక నిర్మిస్తున్నాడు. పందిరి కడుతున్నారు. దీపాలు వెలిగిస్తున్నారు. లోపల వివాహ మండపందగ్గర కావలసిన వస్తుసామగ్రిఅంతా అమరుస్తున్నారు. కొందరు ముత్తయిదువులు సుభద్రను అలంకరిస్తున్నారు. సుభద్ర నతవదనయై గంభీరంగా కూచునిఉంది. ఆమె హృదయం ఆనందంతో గంతులు వేస్తోంది.

6

స్థూలశరీరుడు, దీర్ఘకాయుడు తారిణీబాబు లలాటమున భాషికం ధరించి హిమాలయ పర్వతంలా స్థిరంగా వివాహవేదికపై ఆసీనుడై ఉన్నాడు. అతని నల్లటి దేహంమీద ఎరుపురంగుమస్తులు శోభావంతంగా ఉన్నాయి. కాళిదాసేఉంటే అప్పటి యతని అద్భుతరూపాన్ని ఎంతగానో వర్ణించి ఉండేవాడు.

పెళ్ళిఇల్లు జనంతో నిండిపోయింది. పిల్చినవారు, పిలువనివారు చాలామంది హాజరైనారు. వచ్చిన ముత్తయిదువల గానాలాపములతో, పరిహాస వాక్యాలతో ఇల్లు ఆనందవికసితమై ఉంది.

"ఒసే, ఇలారా! చూడు, అతడేనా పెళ్ళికొడుకు! నల్లరాతి బండలా ఉన్నాడే!"—అంటోంది ఒక నవయువతి ప్రక్కనవున్న చెలికత్తెతో.

"ఎబ్బే, అలా అనకూడదు. పెళ్ళి జరుగుతోంటే పెళ్ళికొడుకును అలా అనవచ్చా?"—అని మందలిస్తోంది ఆ చెలికత్తె.

"మరీ అంత నల్లగా ఉన్నాడే! చెక్కిళ్ళు పండిపోయిన వంకాయలాగ ఎండుబారి ఉన్నాయే!"—అన్నది మొదటియామె.

"దూరంనించి నీకు సరిగా కనిపించటంలేదులే. ఇంకా నాలుగు రోజుల్లో ఆ చెక్కిళ్ళు మామిడిపళ్ళలాగ చేవతేలగలవులే."

"పెళ్ళికొడుకు ఓష్ఠం దీపపు కమ్మిలా మోటగా వుందేమిటి?"

"నీకు నచ్చకపోతేయేం? ఆ ఓష్ఠమే చుంబించి సుభద్ర ఇక క్రింద నిలువదు. అత్తగారింటికి వెళ్ళాక చూడాలి ఆమె సౌభాగ్యం"

"చూడవే; కళ్లు మరీఅంత లోతుగా ఉన్నాయేం!"

"ఛీ, ఊరుకో. ఎందుకూ అలా వాగుతావు?"

"ఓయిబాబో! పెళ్ళికొడుకు బొజ్జ ఎంత లావుగా ఉందో! బాగా నీళ్ళు నింపిన పెద్ద తోలుతిత్తిలాఉందే!"

"నువు పెళ్ళికొడుకును అలా నిందించటం బాగులేదు. సుభద్ర విన్నదంటే కోపగించుకుంటుంది. నీకు తెలీదు. అంత లావుపాటి భర్తను పొంది సుభద్ర ప్రపంచమే మరచిపోతుంది."

"నువు ఊరికే అలా అంట్లావుగాని అతగాడి అరికాళ్లు చూడు ఎలా పగిలిపోయాయో! వృద్ధాప్యంవల్ల శరీరం ముడుతలుపడి పోయింది. ఈ వయసులో పెళ్ళిచేసుకోవాలన్న బుద్ధి ఎందుకు పుట్టిందో ఈయనకు! సిగ్గయినా లేకపోయె!"

"రేపటినించీ చూడు—సుభద్ర ఆ పాదాలనే శ్రద్ధతో పూజించుకుంటుంది"

"ఏమీ పూజించదు. తన యెర్రనిపాదాలు తీసె అతని తలపై పెడుతుంది; అంతే. సుభద్ర సంగతి నాకు తెలియదా? పైకె అమాయకురాలిలా ఉంటుంది. కాని నిజంగా కత్తిలాంటి మనిషి"

ఇంతలో పెళ్ళికుమారుడు లేచి నిల్చున్నాడు. ఒక లోహపు పర్వతం నిల్చినట్టుగా ఉంది. వివాహమప్పుడు మామూలుగా జరగవలసిన ఆచారం ప్రకారం స్త్రీలంతా అతన్ని చుట్టుముట్టి పరిహాసాలకు దిగారు. పెళ్ళికొడుకు తమ మాటలకు సరిగా జవాబు చెప్పలేక పోయినప్పుడల్లా స్త్రీలంతా కలకల నవ్వారు. ఒక తమాలవృక్షం చుట్టూ కలరవాలు చేసుకుంటూ పిట్టలు ఎగురుతున్నట్టు ఉన్న దాదృశ్యం. ఒక స్త్రీ గంతువేసివచ్చి తారిణీబాబు రెండుచెవులూ పట్టుకుని పిండివేసింది గట్టిగా. మరొకతె పకపకా నవ్వుతూవచ్చి అతని పొట్టమీద పెరుగు కుమ్మరించి పారిపోయింది. మరొక విలాసవతి ఇంత పసుపు తెచ్చి అతని వీపుకు కొట్టింది; అది నల్లని మేఘంలో విద్యుత్తులా శోభించింది.

తారిణీబాబు హృదయం ఆనందంతో నృత్యం చేసింది. వధూవరులలో ఎవరు బాగుంటారు?—అన్న ప్రశ్న వచ్చినప్పుడు వధువు పక్షంవారు కూడా 'పెళ్ళికొడుకే బాగుంటాడు' అని ఏకగ్రీవంగా అన్నారు.

తరువాత వధూవరులు సరసన కూచున్నారు. తారిణీబాబు మోటు పిడికిలిలో సుభద్ర కోమలహస్తం ఇమిడిపోయింది. గోత్రోచ్చారణపూర్వకంగా కన్యాదానవిధి జరిగిపోయింది. తారిణీబాబు శరీరం పులకాంచితమైంది. ఆ సమయంలో పెళ్ళికూతురు మనోహరముఖమండలమూ, ముత్యాలబాసికంతో సుశోభితమైయున్న ఆమె లలాటకాంతులూ, తాంబూలారుణరంజితములైన ఆమె పెదవులు చూస్తోంటే ఆ ముసలాడికి గుండె జారిపోతూఉంది.

వివాహమైపోగానే ధర్మపురంలోని యువతీసమూహమంతా చూడగలందులకై తారిణీబాబును సభామండపంలోనికి తెచ్చారు. ఒక ప్రౌఢ అతని చేయిపట్టుకుని కూచోబెట్టి—"ఆహా! మీ వియోగబాధ సహించలేక సుభద్ర పాపం పాలిపోయింది"—అన్నది పరిహాసంగా.

రసికుడు తారిణీబాబు ఒకసారి నాలుగువైపులా ఆలోకించాడు. వేలమంది యువతులు అతనికేసి కుతూహలదృక్కులు బరపుతున్నారు.

7

ఒక సుఖస్వప్నంలా తారిణీబాబు సెలవుదినాలు గడచిపోయాయి. బయలుదేరి బర్ద్వాన్ వెళ్ళిపోయాడు. అప్పుడప్పుడు స్వగ్రామం వచ్చి నవవధువును చూచి పోతుండేవాడు. తదీయదర్శనభాగ్యంవల్ల తన జీవితం సార్థకమైనట్టు భావిస్తూ ఉండేవాడు.

మూడు నాలుగు సంవత్సరాలు గడచిపోయాయి. ఇప్పుడు తారిణీబాబు తన ఆఫీసుపని సరిగా నిర్వహించుకోలేకపోతున్నాడు. వృద్ధాప్యంవల్ల శరీరంలో బలమూలేదు; మనస్సుకు ఉత్సాహమూలేదు. ఆఫీసుపనులలో ఏదో ఒకటి మరచిపోతూనేఉన్నాడు.

"నాజర్ గారికి యాభైయేళ్లు దాటినవి. ఇక పెన్షన్ పుచ్చుకోవచ్చు" అన్నారు డాక్టరు.

"నాజర్ గారి మనస్సు ఏ లలన మీదనో లగ్నమై ఉంది; ఆఫీసుపనులు ఎలా నిర్వహించగలరు?" — అన్నారు కొందరు పరియాచకంగా.

ఎవరికైనా చప్పున చేస్తూ చేస్తూన్న నౌకరీ వొదులుకుని రావాలనిపించదు. పై యజమానుల మందలింపులు సహిస్తూ ఎలాగో మరొక సంవత్సరం

ఉద్యోగంలోనే ఉన్నాడు తారిణీబాబు. చివరకు పాసం, పెన్షన్ పుచ్చుకుని ఇంటికి వచ్చేశాడు. సుభద్రకిప్పుడు పధ్నాలుగు సంవత్సరాలు. నవయౌవనం కదా! ఆమె శరీరశోభ పూర్వంకన్నా శతాధికంగా ఉంది. పసుచుపసపు మదం ప్రతి అంగంలోనూ తొణికిసలాడుతోంది. స్వర్ణకాంతులు చిలుకుతున్న దామె శరీరం. లేత ఆకుపచ్చరంగుచీర ధరించి అరూపగర్వితై ఇంట్లో తిరుగుతోంటే ఇల్లంతా దేదీప్యమానమై పోతున్నది. "ఇంటి పనులన్నీ నౌకరతో చేయించుకుంటాను; ఇక ఈ పడుచుపిల్ల సాంగత్యంలో కృతార్థుడ నౌతాను" — అనుకున్నాడు తారిణీబాబు. "ముసలాయన ఇంటికి చేరాడు నా యిష్టం వచ్చినట్టు ఆడిస్తాను. గానుగ యెద్దునులా ముక్కుకు తాడుపోసి లాగుతాను. నా చేతిలో చిక్కి ఎలా తప్పించుకుంటాడు?" — అనుకుంది సుభద్ర.

తారిణీబాబు స్వాధమ భార్య రోగగ్రస్తమై వుంటున్నందున, ఇంటి వ్యవహారాల్లో ఏమీ జోక్యం కలుగజేసుకోటంలేదు. రెండు పూటలా సమయానికి భోజనం మాత్రం చేసి తన గదిలోకివెళ్ళి పడుకుంటుంది. ఆమెను చూచిపోవటానికి సుమిత్ర కనీసం రోజుకు ఒకసారైనా వచ్చిపోతున్నది. ఆమె రావటం సుభద్రకు మాత్రం అసహ్యంగా ఉంటోంది. సుమిత్ర కనిపిస్తే ఆమె ముఖం త్రిప్పుకుని వెళ్ళిపోతుంది. "జాతి భ్రష్టురాలు! ఆచారంలేదు, పాడూలేదు, మాటిమాటికీ ఆమె మాయింటికి వస్తోంటే లోకులు మమ్మల్ని నిందించరూ!" — అంటూంది చుట్టుపక్కల వారితో.

కొన్ని సంవత్సరాలక్రితం కట్టుకోటానికి సరైన బట్టలేక, సొమ్ములు అసలే లేక సుమిత్రయింటికి ఆడుకోటానికి వస్తూవుండే సుభద్ర — కడుపు నిండా కూటికికూడా లేని సుభద్ర ఈనాడు గొప్పవారింటి కోడలైంది. సుమిత్రను మించిన ఆధిక్యత వచ్చేసిం దామెకు. సుభద్ర మాటలు విని సుమిత్ర లోలోన నవ్వుకుంది; పినతల్లిగారింటికి తరచు రావటం మానేసింది; ఆమె ఎప్పుడన్నా కబురు చేస్తేమాత్రం చూచిపోయేది.

తారిణీబాబు పెద్ద భార్యవద్ద చాలకాలం నించీ ఒకదాసి ఉంటున్నది. అదే అస్తమానం ఆమెను కనిపెట్టుకొని ఉండి ఉపచారాలు చేస్తున్నది. సవితి పట్ల అది అంత శ్రద్ధాభక్తులతో వుండటం చూచి సుభద్ర కోపగించుకోసాగింది. ఒకనాడది ఏడుస్తూ తారిణీబాబు దగ్గరకు పోయి — "నేనిక ఈ ఇంట్లో పని పాటలు చేయలేనండి బాబయ్యా! విధాత నాముఖాన దుఃఖమే రాసిపెట్టాడు; మీరేమి చేస్తారులెండి" — అన్నది.

ఆ మర్నాటినించే అది పనిలోనికి రాలేదు. పెద్దభార్యకు మంచినీళ్ళు అందించేవాళ్ళుకూడా కరువైనారు.

చుట్టుపట్టుల స్త్రీలు అప్పుడప్పుడు వచ్చి ఆ రోగగ్రస్తురాల్ని చూచి పోతూ వుండేవాళ్ళు. కాని తమ రాక సుభద్రకు ఇష్టంలేకపోవటం కనిపెట్టి వాళ్ళు తరచు రావటం మానివేశారు. తారిణీబాబు తన పెద్దభార్య పథ్యపానాదులకోసం ప్రతినెలా కొంతడబ్బు ఇస్తూవుండేవాడు. ఇప్పుడు తన చిన్నభార్య కన్నీటిబొట్లు జూచి అదికూడా మానివేశాడు. కాని అంతమాత్రానికికూడా కొత్తభార్య చిత్తాన్ని హస్తగతం చేసుకోలేకపోయాడు. సుభద్ర ఎప్పుడూ ముఖం చిట్లిస్తూనే వుండేది. ఒక్క నిమిషమైనా ప్రసన్నవదనయై మాట్లాడేది కాదు.

బర్ద్వాన్‌లో దొరగార్ల సేవచేయటంకన్నా సుభద్ర సేవచేయటం కష్టతరమైనదని తెలుసుకున్నాడు. రాత్రింబవళ్ళు తానామె సేవలోనే తత్పరుడై యుంటున్నాడు; కాని ఆమె తనయెడ ప్రసన్నురాలు కావటమేలేదు. ఆమె మనస్సంతోషంకోసం కొత్తకొత్త చీరెలు, కొత్తకొత్త సొమ్ములు కొనితెచ్చి యిస్తున్నాడు; వాటితో ఆమె చరణాలను పూజిస్తున్నాడు. కాని ఆ చరణకమలాల రజఃకణముకూడా పొందలేకున్నాడు. జమీ ఉన్నదాయెను; కావలసినంత డబ్బుతెచ్చి ఆమె చేతుల్లో పోస్తున్నాడు. ఆ ధనమంతా యౌవనమదగర్వితసుభద్ర పెట్టెలో పెట్టి భద్రంచేసుకుంటున్నదేగాని భర్తకేసి మొగమెత్తి చూడటంలేదు. పలకరిస్తే పలకదు. ఒకవేళ పలికినా వ్యంగ్యవాక్యాలే విసురుతుంది. "నామీద ఎంతో ప్రేమవున్నట్టు మీరు పైకే అలా మాట్లాడతారు; నిజానికి మీకు ఆమెగారిమీదే మక్కువ జాస్తి. ఎందుకూ నామీద ఇలాంటి లేనిప్రేమ నటించటం? నేను బీదవాళ్ళ పిల్లను. అందుకనే ఇలా నన్ను మీరు చిన్నచూపు చూస్తున్నారు. మీ తప్పేముందిలెండి!"—అంటుంది; కల్లబొల్లి కన్నీరు కారుస్తుంది.

ఆ ముసలివాడు ఆమె కన్నీరు తుడిచి — "అదేమిమాట! ప్రాణప్రియా! నిన్ను నిజంగా నా నెత్తిమీద పెట్టుకుంటాను. నువు చెప్పినట్టు చేస్తాను. నీ సుఖమే నాకు కావాలి. నిన్ను మినహా నేనింకెవర్నీ ప్రేమించటంలేదు, నాతోడు"— అంటాడు.

సుభద్ర ఏడుపు మానదు. "నేను స్త్రీని; అబలను. ఏమిచేస్తే నేను సుఖపడగలనో నాకేంతెలుసునూ? ఆ పైవీధిలో భూధరమల్లుగారి సంగతి మీ రెరుగుదురుకదా! ఆయన ముసలితనంలో రెండో పెళ్ళి చేసుకున్నాడు. కొద్ది

కాలంలోనే మరణించాడు. చిన్నభార్యను పెద్దభార్య పోషణలో విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. పెద్దభార్య ఆమెను అస్తమానం తిట్టిపోస్తూనేవుంది; దాసీ దాన్నిలా ఉపయోగించుకుంటోంది; ఇంటిపనులన్నీ ఆమెచేతనే చేయిస్తున్నది; కడుపునిండా అన్నంకూడా పెట్టటంలేదు. పాపం ఆమె లోలోన కుళ్ళికుళ్ళి ఏడుస్తున్నది. నా గతికూడా అంతేగా! కాదంటారా? పేదవాళ్ళింట్లో పుట్టాను. పుట్టినప్పటినించీ దుఃఖాలే అనుభవించాను. బిచ్చమెత్తుకోవలసిన గతి నాకుగాకపోతే ఇంకెవరికి పడుతుంది? ఇంతకూ నా కర్మ! మిమ్మల్ని అని ఏం ప్రయోజనం?"

"నువ్వు అనవసరంగా భయపడుతున్నావు. నీ సవితి నిన్నేమంటానికి గుండెలున్నాయా?"

"మీరు అమాయకులు గనుక అలా అంటారు. కాని మీ కామె సంగతి ఏమి తెలుసు? నే నామెను ఒక్కనాటికీ నమ్మలేను. ఇంతవరకూ ఒక్కసారికూడా ఆమె కళ్ళువిప్పి నాకేసి చూడలేదు. ముున్ముందు ఆమె నన్నేమి చేస్తుందో ఎవరు చెప్పగలరూ?"

ఇలాగ సుభద్ర కన్నీరు కారుస్తూ ఏమేమో వలబోస్తుంది. ఒక్కొక్కప్పుడు మూతిముడుచుకుని మౌనంగా కూచుంటుంది. ఎంత పలుకరించినా ఉలకదు, పలకదు. తారిణీబాబు ఆమెను సంతోషపెట్టాలని వ్యర్థప్రయత్నాలు చేశాడు. ఆమె హృదయకాఠిన్యం ఎంతకూ తగ్గటంలేదు; పైగా నానాటికీ అధికమౌతోంది.

బహుశః ఈ కొత్తభార్య తన భవిష్యత్తుకోసం కొంత అర్థసంచయం చేసుకోవాలని వాంఛిస్తున్నది కామాలు! అనుకున్నాడు తారిణీబాబు. అంత చిన్నవయసులోనే ఆ పిల్ల కంత భవిష్యత్తునుగూర్చి ఆందోళన పడవలసినంత జ్ఞానం ఎక్కడినించి వచ్చిందో అతని కర్థంకాలేదు. అప్పుడప్పుడు బర్ద్వాన్ నించి వచ్చి చెల్లెల్ని చూచిపోతూన్న గోపాలచంద్రుడే ఆమె కీ దూరపు చూపు ప్రసాదించి వెళ్ళాడేమోనన్న అనుమానంకూడా తారిణీబాబుకు కలుగలేదు.

పడుచుభార్య నేత్రాశ్రువులు చూచి విచలితుడు కాని పురుషుడు ప్రపంచంలోన భూతోన భవిష్యతి. తారిణీబాబు హృదయం నీరుగారిపోయేది. తాను బ్రతికివున్నా, చచ్చినా కొంత సంపద సుభద్ర చేతుల్లో పెట్టటం మంచిదనుకున్నాడు. తానుగాకపోతే ఆ పిల్లకు ధనం ఎవరిస్తారు పాపం? తన

తరువాత తన ఆస్తి అంతా ఆ అల్లుళ్ళు కాజేయటం ఎందుకూ? తన ప్రాణ ప్రియకే ఇచ్చిపోవాలి. దైవకృపవల్ల దానికే ఒక కొడుకు కలిగాడంటే ఆస్తి అంతా అతనికే చెందుతుంది. కుర్రవాడికిస్తేయేం? కుర్రవాడి తల్లికిస్తేయేం? రెండూ ఒకటేకదా?

ఇలా ఏమేమో ఆలోచించుకుని ముసలివాడు బర్ద్వాన్ వెళ్ళాడు. అక్కడ వకీళ్ళతో ఆలోచించి ఒక విల్లునామా రాసి, రిజిష్టరు చేయించుకుని ఇంటికి వచ్చాడు. హర్షఫుల్లతగద్గదస్వరాన సుభద్రను పిల్చి ఆ విల్లునామా ఆమె చేతిలో పెట్టాడు. ఇంకేం, ఎగిరిపోతూన్న పిట్టను పంజరంలో పట్టేశానను కున్నాడు.

విల్లునామా చేతిలో తీసుకునికూడా సుభద్ర ఒక్క కటాక్షంకూడా పరుపలేదాతనిమీద.

“ప్రియా! మాట్లాడవేం?”—అనిపలుకరించాడు తారిణీబాబు.

“పలికి ఏంలాభం?”—అన్నది సుభద్ర నేలచూస్తూ.

“నీకు నేనిచ్చినది ఏమిటో తెలుసా?” “ఊహుఁ”

“నా విల్లునామా!”

“ఆలాగా!”

“ఆదస్తావేజు చాల విలువైనది సుమా!”

“అయితే మీ పెట్టెలో దాచుకోండి!”

“నా తదనంతరం నావిజయపురం తాలూకా అంతా నీకే చెందుతుంది”

“నాకక్కర్లేదు”—అంటూ సుభద్ర ఆదస్తావేజును అతని ముందుకు విసరివేసింది.

“అదేమిటి? అంతకోపం దేనికి?”

“నాకెందుకులెండి కోపం? ఇలా అబద్ధపుప్రేమ చూపిస్తూ నన్నెందుకూ ఊడికిస్తారు మీరు? ఇలా నన్ను బ్రతుకనీయండి. మీ విల్లునామాకోసం నేను తహతహలాడ్డంలేదు.”

తారిణీబాబు నిర్ఘాంతపోయాడు. సుభద్ర కన్నీళ్ళు తుడుచుకుంది. ముసలివాడు దస్తావేజుతీసి బలవంతాన ఆమె చేతుల్లో పెట్టాడు. ఆమె దాన్ని నేలకుకొట్టి, కాళ్ళక్రింద నలిపి, ఏమేమో గొణుక్కుంటూ అక్కడి నించి వెళ్ళిపోయింది.

ఆ రాత్రి సుభద్ర భోజనం చేయలేదు. గదిలో పరుపువేసుకుని పడు కుంది. తారిణీబాబు కది అశనిపాతంలా ఉంది. గదిబైట వటిసేలమీద కూచుని అనునయవాక్యాలు పలుకుతున్నాడు. ఒకగంట అయాక సుభద్ర తలుపుతీసి— "మళ్ళీ ఎందుకు వచ్చారు నన్నేడిపించటానికి?"—అని అడిగింది.

"ప్రియా! నా అపరాధం ఏమిటో చెప్పు"— అని ఆమె పాదాలు పట్టు కున్నాడు.

"అపరాధం ఏముంది?"

"అయితే దస్తావేజు నలిపి పారేశావెందుకూ?"

"ఏం దస్తావేజు?"

"విజయపురం తాలూకా నీ పేర వ్రాసిన దస్తావేజు"

"అయితే ఇటీవల మీరుకొన్న జమీందారీఅంతా ఆమెగారికి ఇచ్చే స్తారన్నమాట! అంతేనా? ఔనుమరి! ఆమె మీహృదయరాణి! అంతాకూడా ఆమెకే ఇచ్చుకోండి. నేను బీదవాళ్ళపిల్లను. మీజీవనమార్గంలో ఒక కంటకంగా వచ్చిపడ్డాను. నాకు ఒక భిక్షాపాత్రిచ్చి బైటికి వెళ్ళగొట్టేసెయ్యండి. దరిద్రు రాలైన మాఅమ్మ దగ్గరకే వెళ్ళిపోతాను. ఇరుగు పొరుగువాళ్ళ యిళ్ళలో పనిపాటలు చేసుకుని కాలక్షేపం చేస్తాను. ఇక నే నీ ఇంట్లో ఉండలేను. ఈ అవమానాలు సహించలేను. మీ అబద్ధపుప్రేమ నాకక్కర్లేదు"—అంటూ ఏడుపు ఆరంభించింది.

తారిణీబాబు అత్యంత ఆశ్చర్యాన్వితుడైనాడు. ఇటీవల తానొక జాగీ రును వేలంలో కొన్నసంగతి ఇంట్లో ఎవరికీచెప్పాడుకాదు? మరి ఆసంగతి సుభద్రకెవరుచెప్పారబ్బా! ఆమె ఈకొత్త గాకొన్న జాగీరుకూడా తనపేర రాయించేసుకోవాలని చూస్తున్నదన్నమాట! అయితే సాళి (ప్రథమభార్య) గతి యేమికాను? తారిణీబాబుకు ఏమీ పాలుపోక శతమతమైపోయాడు.

తెలివితేటల కేమీ తక్కువకాదుగా! సుభద్ర భర్త ఆలోచన నిమి షంలో పట్టేసింది. వెక్కివెక్కియేడుస్తూ ఇలా అన్నది— "నన్ను వెళ్ళగొట్టే యండి; బిచ్చమెత్తుకు తింటాను. మీకే నామీద విశ్వాసం లేకపోయినప్పుడు నే నిక్కడ వుండటం ఎందుకూ? ఏ చెట్టుక్రిందనో పోయి పడివుంటాను. ఎవరిమీద మీకు ఎక్కువ విశ్వాసమో — ఎవరికోసం మీరు రాత్రింబవళ్ళు తపిస్తూవున్నారో — ఆ ప్రాణేశ్వరి దగ్గరికే వెళ్ళండి. నన్ను వొదిలిపెట్టండి.

ఏ తప్పూ ఎరగని నన్నెందుకిలా యాతన పెడతారు? నన్ను చావనీయండి"_ అంటూ ఆమె మొదలు నరికిన కదళీవృక్షంలా నేలపడిపోయి కాళ్ళూ, చేతులూ విలవిల కొట్టుకోవటం సాగించింది. చూస్తోంటే హిస్టీరియారోగం వచ్చినట్టుంది. అవసరంపడితే రోగం నటించగల చాకచక్యం సుభద్రకు లేక పోలేదు.

విషయలోలుడు తారిణీబాబు ఒకవంక వినయపూర్వకంగా ప్రార్థించాడు. మరొకవంక ఆ పడుచుపిల్ల అతికఠినంగా, భయంకరంగా ప్రవర్తించింది. సాధారణ భిక్షుకునికికూడా జాలిగొలిపే పరిస్థితిలో ఉన్నాడు తారిణీబాబు. సుభద్ర ఏకమైన అశ్రుబాణం, వినయబాణం, క్రందనబాణం, హిస్టీరియాబాణం, ప్రేమబాణం _ అన్నీ పుంఖానుపుంఖములుగా ప్రయోగిస్తూ ముసలివాని శరీరాన్ని మరింత జర్జరితం చేస్తోంది. ఒకసారి కోపం; మరొకసారి తీయని పలుకులు, మరొకసారి దండాలు _ అనేక వగలుపోతూ ఆమె తన కోరిక నెరవేర్చుకో చూస్తోంది. కలకత్తాలో తమ భార్యలకు సర్వస్వమూ ఇచ్చివేసిన మగవాళ్ళ పేర్లన్నీ ఏకరువు పెట్టింది. వారి తదనంతరం వారి భార్యలు ఎంత యోగ్యతగా కాలక్షేపం చేశారో ప్రశంసించింది. "అందరు స్త్రీలూ విశ్వాసఘాతుకులుగానే ఉంటారా? భర్త ధనాన్ని దుర్వ్యయంచేసి, ఆయనకు అప్రతిష్ఠ తెచ్చే అధమురాలు ఉంటుందా అసలు? భర్తృగృహం తప్ప మర్యాద తెలిసిన ఆడదానికి వేరే శరణ్యం ఉంటుందా? భర్తే స్త్రీకి ప్రాణం, సర్వస్వమునూ"_ అంటూ ఇలా పలికి ముసలి తారిణీబాబును మాయావాగురలో పట్టేసింది.

రాత్రిఅంతా అలాగే ఆమె తన స్వార్థం సాధించుకోటానికి యుద్ధం చేస్తూనే ఉంది. అరుణోదయం అయేసరికి తారిణీబాబు ఓటమి అంగీకరించాడు. "ప్రియతమా! నువ్వు నాహృదయేశ్వరివి. నాసంపత్తి అంతా నువ్వే. ఈ తుచ్ఛ ధనంఅంతా నీకుగాకపోతే ఎవరికిచ్చిపోతాను? నా ఆస్తి యావత్తూనీకే రాసి యిస్తాను. నీకన్నా నాకీ జమీందారీ ఎక్కువా?"__అన్నాడు.

అప్పుడు సమరవిజయిని సుభద్ర కన్నీళ్ళు తుడుచుకుని లేచినిల్చుంది. ముసలి మొగుణ్ని చెయిపట్టుకుని తీసుకుపోయి తనప్రక్కన కూర్చోబెట్టుకుంది. అతనికంఠం కావిలించుకుంది. "మీరే నాప్రాణం, నా జీవనసర్వస్వం, ఆస్తి పాస్తులు నాకెందుకు? మీప్రేమ ఉంటే నాకు స్వర్గం ఉన్నట్టే"__అన్నది.

సుభద్ర కన్నుల్లో అశ్రువులు, మనసులోనవ్వు జాలువారుతున్నాయి. "మిత్రబాబు కూతురంటే ఎలాంటిదో ముసలివాడికి యివాళ తెలిసింది. లేక

పోతే ఈయనగారి రూపం జూచి నచ్చి పెండ్లిచేశాడా మా అన్న? ఎందుకు పెళ్ళిచేసుకున్నానో ఆ పని ఇవాల్టితో పూర్తి అయింది?"— అనుకున్నదామె మనసులో.

ఒకవారంరోజుల్లో అంతా అయింది. తారిణీబాబు యావజ్జీవం ఉద్యోగంచేసి, న్యాయంగానో, అన్యాయంగానో ఆర్జించిన ధనంఅంతా— వంశపారపర్యంగా సంక్రమించిన ఆస్తి అంతా— సుధాసుమిత్రల తల్లిదండ్రులను మోసగించి కాజేసిన సొత్తుఅంతా— గ్రామప్రజలను కోర్టుల కెక్కించి సంపాదించిన దంతా— అప్పుడప్పుడు వేలములో చౌకధరలకు తనపేర కొట్టి వేయించుకున్న భూములన్నీ— ఇవాళ ముద్దులభార్య పేర వ్రాయించి, రిజిష్టరు చేయించాడు. చిరపతివ్రత, శోకగ్రస్త, వ్యాధిపీడితఅయిన ప్రథమభార్య సరళను సుభద్ర దయాదాక్షిణ్యాలకు విడిచిపెట్టేశాడు, సుధాసుమిత్రల విషయమై రవంతయినా ఆలోచించాడు కాదు.

ఈసమాచారం సరళకు తెలిసింది. మరినాలుగు రోజులకు తాను సవితికి దాసీగా వుంటూ, పొట్టగడుపుకోవలసి వుంటుందని ఆమె గుర్తించుకుంది. ఆమె చాలబాధపడింది. ఆబాధతోనే ఆమె చివరకు ఈలోకం విడిచివెళ్ళిపోయింది. చివరరోజుల్లో సుధాసుమిత్రలే ఆమెకు ఎక్కువగా ఉపచారాలు చేశారు. ఆమెచనిపోతే ఎక్కువగా ఏడ్చినది వాళ్ళిద్దరే.

సవతి చనిపోయిన తర్వాత సుభద్రమనస్సుకు నిశ్చింతగా ఉన్నది. భర్త బ్రతికి ఉండగానే ఆయన ఆస్తి అంతటిమీద తానే అధికారం చలాయించుకుంటోంది. తారిణీబాబు ఏమీ అడ్డుచెప్పలేక పోతున్నాడు. ఆమె ఏమిచేసినా, కాదనటానికి గుండెలేదు.

తారిణీబాబు బైట ఊళ్ళో—వాళ్ళతో వీళ్ళతో పోట్లాడుతూఉంటాడు; ఇతర్లను మాపిస్తూఉంటాడు; ఇరుగు పొరుగువాళ్ళచేత పనిపాటలు చేయించుకుంటూ ఉంటాడు. కాని ఇంట్లోకి రాగానే పిల్లిలా ఒకమూల పడివుంటాడు. తన ఆస్తియావత్తూ ఇచ్చికూడా సుభద్ర హృదయాన్ని పొందలేక పోయాడు. ఆమె సర్వాన్ని అందుకలేకపోయాడు.

ఇంటివ్యవహారాలూ, బయటి వ్యవహారాలూ కూడా సుభద్రే నిర్వహిస్తోంది. తారిణీబాబు రెండుపూటలూ కడుపునిండా భోజనంచేసి వసారాలో ఒక్కడే కాలం వెళ్ళబుచ్చుతాడు. ఆయనతో మాటాడేందుకుకూడా ఎవరూ రావటంలేదు. వసారాలో ఒక్కడే కూచుని కూచుని విసిగెత్తినప్పుడు లోనికి పోతాడు; సరళ ఉపయోగించుకుంటూఉండిన గదిలోకి వెళ్ళి, కన్నీళ్ళురించి

ఏమేమో ఆలోచించుకుంటూ ఉంటాడు. అతని కన్నీళ్ళు తుడిచి, తియ్యగా మాట్లాడి, ఓదార్చేందుకు సరళ లేదు. ఇప్పటికి కదా సరళ చనిపోయిందని ముసలివాడు ఏడుస్తున్నాడు!_ అని కొందరు అనుకున్నారు. సుమిత్రకు ఏమీ ఇవ్వకుండా సర్వమూ కొత్తభార్యకు రాసేసినందుకు ముసలివాడు పశ్చాత్తాప పడుతున్నాడు కాబోలు!_ అనుకున్నారు కొంతమంది. తారిణీబాబు ముసలి వాడైనాడు; వైరాగ్యం కలిగింది; అందుచేత అన్ని తాపత్రయాలూ వొదులు కున్నాడు _ అని మరికొంతమంది చెప్పుకున్నారు.

కాని తారిణీబాబుకు రవంతకూడా వైరాగ్యం కలుగలేదు. జరిగిన దానికి విచారిస్తూవున్నాడు. ఏదో మనసులో ఒక నిర్ణయానికి వచ్చాడుకూడా.

8

సుమిత్ర పుట్టినప్పటినించీ దుఃఖమే అనుభవిస్తోంది; ఎంత దారిద్ర్యంలో వున్నా నవ్వుతూనే కాలక్షేపం చేస్తోంది. ప్రేమగా తన యిద్దరుపిల్లలనూ సాకుకుంటూ రోజులు గడిపేస్తోంది. సుశీలకు పదకొండేళ్ళు వచ్చాయి. చామనచాయలో ఉన్నా మంచి లావణ్యవతి. పెద్దపెద్ద కళ్ళు. అందంగా ఉంటుంది. చాల నెమ్మదస్తురాలు. కుర్రవాడు సుబోధ్‌కు తొమ్మిదేళ్ళు. చేరువనే సనాతనపురంలో ఇంగ్లీషు పాఠశాల ఒకటి ఉంది. సుబోధ్ రోజూ అక్కడికి చదువుకోటానికి వెళ్ళివస్తూవుంటాడు. కుర్రవాడు తెలివిగలవాడే. తండ్రికిమల్లేనే శాంతస్వభావుడు. ఈ యిద్దరే సుమిత్ర సంతానం.

సుమిత్ర భర్త హేమచంద్రుడు పొలంపని చూసుకుంటూ వుంటాడు. తీరిగ్గావున్నప్పుడు ఇంట్లో కూచుని ఏవేవో పుస్తకాలు చదువుకుంటూ ఉంటాడు. బాల్యంనించీకూడా అతనికి ధర్మనిష్ఠ వున్నది. మనం ఇప్పుడు చదువుకునే స్కూళ్ళలో మన శాస్త్రాలు చెప్పరు. అందుచేత మన శాస్త్రాలంటేనే మనకు ద్వేషం పుట్టిపోయింది. హేమచంద్రుడికి సంస్కృతంలో శాస్త్రాలు చదువుకోవాలని కోరిక వుంది.

ఈ వయసులో సంస్కృతకళాశాలలకు వెళ్ళి శాస్త్రపఠనం చేయటం దుష్కరం. సనాతనపురంలో రమానాథ్ అని ఒక అధ్యాపకుడు ఉన్నాడు. ఆయన మంచిపండితుడు. ఆయనవద్ద అనేకమంది విద్యార్థులు అధ్యయనం చేస్తూఉన్నారు. ముప్పయిఅయిదేళ్ళ వయసులో హేమచంద్రుడుకూడా

ఆయనదగ్గర సంస్కృతం చదువుకోటం ఆరంభించాడు. ఆ భాషలో త్వరలోనే అతనికి మంచి అభిరుచి కలిగింది.

క్రమేణా హేమసుందరానికీ రమానాథ్‌కూ గాఢ మిత్రత్వం ఏర్పడింది. రమానాథ్‌కు ముప్ఫయిఅయిదేళ్ళకుపైగా ఉంటాయి. ఆయన కాశీలో ఉంటూ చాలకాలం అధ్యయనంచేశాడు. అనేక తీర్థయాత్రలు సేవించాడు. బలిష్ఠమైన శరీరం. తేజస్సుగల ముఖం, జటాధారి. పెరిగడం ఉంది. కాషాయవస్త్రాలు ధరిస్తాడు. విద్యార్థులకు శాస్త్రపాఠాలు బోధిస్తాడు. ఆయనకు దయానాథ్ అని పదిహేనేళ్ళ కుర్రవాడొకడు ఉన్నాడు. వాడు కూడా తండ్రితోపాటు చాల దేశాలు తిరిగాడు; తండ్రిలాగే తానుకూడా మంచి తేజస్వి. వాడు తండ్రిదగ్గర సంస్కృతం చదువుకుంటున్నాడు; ఊళ్ళో పాఠశాలలో ఇంగ్లీషుకూడా నేర్చుకుంటున్నాడు. దయానాథ్‌కు సుబోధ్‌తో మంచిస్నేహం కుదిరింది. అప్పుడప్పుడతన్ని తన యింటికి తీసుకువస్తాడు; అప్పుడు తానే ధర్మపురంవెళ్ళి సుబోధ్‌తోనూ, సుశీలతోనూ ఆడుకుని వస్తూంటాడు.

వివాహానంతరం సుధ శివచంద్రునితో కలకత్తాలోనే ఉంటోంది. ఎప్పుడన్నా అవకాశం చిక్కినప్పుడు స్వగ్రామం వస్తూంటుంది. శివచంద్రుడు విశ్వవిద్యాలయ పరీక్షలన్నిటిలో ఉత్తీర్ణుడైనాడు. చివరకు ఒక మంచినౌకరీ కోసం ప్రయత్నించాలనుకున్నాడు. ఇంగ్లండువెళ్ళి చదివివస్తే పెద్దనౌకరీ దొరుకుతుందని అతని ఆశ; కాని విదేశాలు వెళ్ళటానికి తగినంత ధనం లేదు. అందుచేత దేశంలోనే మరొక పెద్దపరీక్షకు చదివితే పెద్దవుద్యోగమే దొరుకుతుందని స్నేహితులు చెప్పారు. శివచంద్రుడు బుద్ధిమంతుడు. ఎలాగో శ్రమించి 'స్టాట్యూటరీ సివిల్ సర్వీస్' పరీక్షలోకూడా ఉత్తీర్ణుడైనాడు.

ఆ పరీక్షలో అతడు ఉత్తీర్ణుడైన సంవత్సరమే సుధ ధర్మపురంలో ఒక కొడుకును ప్రసవించింది. పుత్రుడు పుట్టినందుకు సుధ చాల సంతోషించింది. పెత్తల్లి వాడిని ఎంతో గారాబంగా పెంచింది. పుత్రజన్మతో తన జన్మ సార్థకమైనదిగా భావించి శివచంద్రుడు నౌకరీలో ప్రవేశించటానికి పశ్చిమోత్తర ప్రాంతానికి వెళ్ళాడు.

రెండు సంవత్సరాలైంది శివచంద్రుడు అక్కడే ఉద్యోగం చేస్తూ ఉండిపోయాడు. ఒక్కసారికూడా ఇంటికిరావటాని కతనికి అవకాశం దొరకలేదు. ఇన్నాళ్ళ భర్తృవియోగం సుధకు దుర్భర మనిపించింది. మాటి మాటికీ భర్తకు ఉత్తరాలు రాస్తుంది; అక్క దగ్గర కూచుని కన్నీరు కారుస్తుంది; చివరకు కొడుకును చూచి ధైర్యవహించి వుంటుంది. ఈసారి శివ

చంద్రుడు సుధను కూడా తీసుకుపోతాడు, రెండునెలల సెలవు తీసుకుని ఇంటికి వస్తున్నాడు. ఇవాళే అతను వచ్చేరోజు. సుధ ఆనందానికి మేరలేదు. అందుచేతనే బహుఆతృతగా ఉన్నదామె; ఎంతో అందంగా సింగారించు కుంటోంది.

9

"చీకటి పడిపోయింది. ఇంకా జడ పూర్తికాలేదే! ఇంతసేపు జడ అల్లుకోటం నేనెక్కడా చూడలేదు"—అన్నది సుమిత్ర వచ్చి.

"చూడు అక్కా మరి! చప్పున ముగించమని ఎంతసేపటినుంచో చెబుతున్నాను. ఇంతసేపటినుంచీ ఏమిచేస్తున్నదో మరి నాకర్థం కావటంలేదు"—అన్నది సుధ.

"అలాగా? ఇంకా నేను వచ్చానుగనుక సరిపోయింది; లేకపోతే ఇవాళ అర్థరాత్రిదాకా జడ అల్లుకుంటూ ఉండేదానివే నువ్వు. ఊఁ ఇదిగో అయింది జడ. ఏవీ బంగారుపూలు! జడలో గుచ్చుతాను."—అన్నది జడ వెయ్యటం ముగించి అన్నపూర్ణ.

"ఇక పూలు వద్దు, ఏమీవద్దు వదినా? నన్నిక విడిచిపెట్టు నీపాదాలు పట్టుకుంటాను"—అన్నది సుధ.

"అంత మరీ వగలుపోనక్కరలేదులే! అక్కడ పెట్టుకున్నావుగా పూలు! ఇలా తే, నిమిషంలో జడలో అమరుస్తాను. అక్కా! సుమిత్రా, తువాలు ఇస్తావు; ఈమె ముఖం తుడుస్తాను"—అన్నది అన్నపూర్ణ.

అన్నపూర్ణ ఒకపట్టాన వదిలిపెట్టి పోయే మనిషి కాదు. సుధ ముఖాన్ని శుభ్రంగా తుడిచింది; మెడలో చంద్రహారం అలంకరించింది! అందమైన అంచులుగల చీర కట్టించింది. ఒక పెద్ద అద్దం తెచ్చి ఎదురుగా పెట్టి అన్నది—
"ఇక శివబాబు ఇంటికొచ్చి తన భార్య అందం ఎలాంటిదో చూస్తాడు. ఔను కాదూ సుమిత్రా! ఇంద్రుని అప్సరస ఇంతకన్నా అందంగా ఉంటుం దంటావా?"

సుధ సిగ్గుపట్టలేక అక్కడనుంచి పారిపోయింది. అన్నపూర్ణా, సుమిత్రా ఇద్దరు పకపక నవ్వారు.

పారిపోయిందేగాని సుధ ఇంకా చాల పనులు చేయవలసిఉంది. ఆమె పడకగదిలోకి వెళ్ళి దీపం వెలిగించింది; నేల శుభ్రంగా తుడిచింది; చక్కగా పక్క పరచింది; దిండుక్రింద రెండుమూడు పూలచెండ్లు దాచింది; తలగడ దగ్గర తమలపాకులు, వక్కలు, యాలకాయలు పెట్టింది; మంచంక్రింద అత్తరుబుడ్డి కూడా దాచింది; ఇలా సర్వమూ సిద్ధంచేసి ఆయనగారి పద ధ్వనులకోసం ఒడలంతా చెవులై వేచియున్నది. అన్నపూర్ణ వున్నదిగా! వంటింటి పనులు మరెవ్వరూ చూడనక్కర్లేదు. స్వయం ఆమే నిర్వహిస్తుంది. అయినా ఆనాడు శివచంద్రునికి ఇష్టమైన భోజనపదార్థాలన్నీ సుధే వండి సిద్ధంచేసి ఉంచింది.

సుధ వంటశాలలో ఉన్నప్పుడు సుమిత్ర వచ్చింది. ఆమెతో కూడా పెద్దమ్మ వచ్చి—"ఏమే పిల్లా! ఇవాళ చాల పని తొందరలో ఉన్నట్టున్నావే"—అన్నది. సుధ సిగ్గుపడుతూ తల వంచుకుంది.

ఊళ్ళో అందరూ ఆమెను పెద్దమ్మ అనే పిలుస్తారు. ఊళ్ళో ఎవరూ ఆమెను ఎరగని వారు లేరు. పిన్నలు, పెద్దలు, యావన్మందీ ఆమెను పెద్దమ్మ అనే సంబోధిస్తూఉంటారు. ఆమె చిన్నతనంలోనే భర్తను కోల్పోయింది. ఆమె యీ జీవితంలో అత్తగారింటికి వెళ్ళి యెరుగదు. ఆమెది స్వచ్ఛమైన మనస్సు. హృదయం అందరి యెడల వాత్సల్య ప్రపూర్ణము.

పసివాడుగాని, పసిపిల్లగాని కనిపిస్తే—ఎవరి బిడ్డ అయినా గానీ ఎత్తుకుని ముద్దాడుతుంది. ఆమె అందరి యిళ్ళకూ నిస్సంకోచంగా వెళు తుంది. అందరికీ ఆమె అంటే మక్కువ. ఊరి స్త్రీలంతా ఆమెను గౌరవిస్తారు.

పెద్దమ్మ ముసలిదే అయినా హాస్యప్రియ. మాటలు మధురంగా ఉన్నా కొంత మిరియపుకారంకూడా చిలుకుతూ ఉంటాయి. కేవలం కలకండ ముక్కల్లా మాటలు పలకటం ఆమెకు చేతకాదు.

చాల రోజులకు శివచంద్రుడు రానున్నాడు. శివచంద్రుని యెడ చిన్నప్పటినించీ ఆమెకు వాత్సల్యం. ఇవాళ ఆతడు వస్తాడని తెలిసి చూచిపోవ డానికి వచ్చింది.

ఊళ్ళోవాళ్ళంతా శివచంద్రుని సంఘంలోనించి వెలివేశారు. కాని పెద్దమ్మమాత్రం అతనిమీద తన అపేక్షను వొదులుకోలేకపోయింది.

"ఓయమ్మో! క్షణం తీరికలేకుండా ఉన్నావే! నీ భర్త ఒక్కడే పరదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడా! సెలవుపెట్టి ఇంటికి వచ్చినవాళ్ళ

ఎవరూ లేరా? ఇదేమంత కొత్త విషయమని! ఇంత ఆడంబరం చేస్తున్నావు? నేను మీ యింటికి వచ్చాను; ఇంతవరకూ తలెత్తి నాకేసి చూచావేకాదు"— అన్నది పెద్దమ్మ నవ్వుతూ.

"కాదు పెద్దమ్మా! నువ్వు వచ్చిన సంగతి నాకు తెలియదు. పనితొందర ఏముంది? ఫలహారానికి ఏదో కాస్త వండుతున్నాను; అంతే"—అన్నది సుధ.

"అలాగా? ఏమేమి వండావు, చూపించు. అబ్బ, చాలారకాలు ఉన్నాయే!"_ అన్నది పెద్దమ్మ.

"అవన్నీ శివబాబు ఆప్యాయంగా తింటాడు"—అన్నది సుమిత్ర.

"భేష్! బాగానే వుంది. కాని అమ్మాయీ! ఇవన్నీ తినిపించి శివచంద్రునితో ఆ తరువాత దెబ్బలాడావంటేమాత్రం నేను ఒప్పుకోను"_ అన్నది పెద్దమ్మ.

"అదేమిటి పెద్దమ్మా! చాలరోజులకు వస్తున్నాడాయెను, శివబాబుతో సుధ ఎందుకు ఎందుకు దెబ్బలాడుతుంది? ఆదరిస్తుందిగాని"_ అన్నది సుమిత్ర.

"ఔనౌను. ఆదరిస్తుంది, నిజమే. సుధ చాల మంచిపిల్ల. శివచంద్రుని సేవలో ఏమరుపాటు చూపదు. కాని ఈ కాలంలో భార్య మరీ అణిగిమణిగి సేవలు చేస్తుంటే పురుషుడు నెత్తికెక్కి కూచుంటాడు. మీకా సంగతి తెలియదేమిటి?"

"మాకు తెలియదు పెద్దమ్మా; నిజంగానే మాకు తెలియదు. ఏదో నువ్వు కాస్త తెలియజెప్పు"_ సుమిత్ర అడిగింది.

"ఇప్పుడు నేనెంత చెబితే యేంలాభం, నా అంత వయసు వచ్చాక మీకు అన్ని విషయాలూ తెలుస్తాయి. నేను అందరి యిళ్ళకూ వెళుతూ వుంటానుగా! అనేక సంగతులు చూస్తూ ఉంటాను గనుక కొంత తెలుసుకున్నాను"

"నువ్వు తెలుసుకున్నదే మాకూ చెప్పు పెద్దమ్మా"_అని సుమిత్ర మళ్ళీ అడిగింది.

"అయితే చెబుతాను వినండి: మీరంతా పెళ్ళిళ్ళు అంటే పరమోత్సాహం ప్రకటిస్తారు. బట్ట కట్టుకోటంకూడా చేతగాని పసిపిల్లలకు పెళ్ళిళ్ళు చేస్తూన్నారు. చిన్నపిల్లకు పెళ్ళి అంటే ఏమిటో కూడా తెలియదు; భర్తను ప్రేమపాశంతో బంధించటం ఏమి తెలుస్తుంది? మగవాడు కాస్త జాణ అయితే అలాటి పిల్లను పెంపుడు పిల్లిలా ఆడిస్తాడు—అదిగో, నా మాటలన్నీ మీకు నవ్వులాటగా ఉంటాయి; అయితే నేను వెళ్ళిపోతున్నాలే"

"పన్లు, ఉండు పెద్దమ్మా! ఇక నవ్వములే. ఒట్టు, చెప్పు, చెప్పు"— అన్నది సుమిత్ర.

"అయితే నే నేమి చెబుతున్నాను? పెళ్ళిళ్ళ విషయం కదూ! ఆడ పిల్లకు బాగా బుద్ధి తెలిసిన తరువాతనే పెళ్ళి చేయాలి. పుట్టిన తరువాత పెళ్ళి కాకుండా ఉంటుందా? మీరంతా అలా తొందరపడతారుగాని! ఈ కాలపు పరిస్థితులు వేరు, బాగా గడుసుతనం చూపించకపోతే, పోట్లాడగల శక్తి లేకపోతే ఆడది నెగ్గటం కష్టం, ఎంత అమాయకురాలైతే అంతగా భర్తచేత అవమానిత ఔతుంది, సాత్వికానికివి రోజులు కావు. మా వీధిలో చౌధరిగా రున్నారే—అయన కొడుకు కిద్దరు బిడ్డలు, ఆయన కోడలు పాపం ఎప్పుడూ సుస్తీగానే ఉంటుంది, అయినా ఆయిద్దరు బిడ్డల్ని చంకన వేసుకుని ఇల్లు ఊడ్చుకోటం, అంట్లుతోమటం, నీళ్ళు తోడటం, వంట చెయ్యటం—ఇంటి చాకిరీ అంతా ఆమే చేయాలి. పాపం ఆమెకు కాస్త ఊపిరి పీల్చుకోటానికి కూడా వ్యవధి లేదు. పైగా చేసే పనుల్లో ఏ కొంత పొరపాటు వచ్చిందంటే చీవాట్లు తప్పవు. మామగారికి పాలు కాచి తెచ్చియివ్వటం కాస్త ఆలస్య మైందంటే చీవాట్లు; ఆ చీవాట్లుకూడా ఎలాంటి వనుకున్నారు! మనం విన లేము; చెవులు మూసుకుంటాము. ఆ స్త్రీ, చాల సుశీల, రాత్రింబవళ్ళు భర్తకు ఏదో సేవ చేస్తూనే ఉంటుంది; అయినా చివాట్లు తింటూనే ఉంటుంది. కనుక నేను చెప్పేదేమంటే—అమాయికంగా ఉన్నందువల్ల అదే గతి. పురుషుడు అట్టి భార్య ప్రాణాల్ని కొరికివేయటానికి సిద్ధంగా వుంటాడు. కాబట్టి నామాట విని మీరు అమాయికంగా ఉండకండి. అందువల్ల లాభంలేదు. గండ్రగొండితనం నేర్చుకోవలసిందే, పసితనంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళుచేయ కండి. అలా చేశావంటే నీకూతురు ఒక పెంపుడు పిల్లిలా తయారై కూచుం టుంది."

ఆమాటలకు మళ్ళీ అందరూ నవ్వారు. "అయితే పెద్దమ్మా! అందరు మగవాళ్ళూ అంతేనంటావా?"— సుమిత్ర ప్రశ్నించింది.

"ఎబ్బే! నేనందరుమగవాళ్ళూ అలాంటివాళ్ళేఅనటంలేదు. ఆడవాళ్ళలో కూడా అందరూ అమాయికలే కాదు. లాలాజీభార్య చూడండి! ఎంతజాణ! భర్తను గొర్రెపిల్లనుచేసి కూచోబెట్టింది. లాలాజీ ఆమె ఎంతచెపితే అంత. కూచోమంటే కూచుంటాడు; నిల్చోమంటే నిల్చుంటాడు. ఆమె గుర్రుమని చూసిందంటే పాపం అతడు గజగజ వణికి పోతాడు. ఆడదంటే అలా వుండాలి."

"అలాగ భర్తమీద దెక్కి సవారీచేయటం ఏమాత్రమంచిది? అందువల్ల ఏం సుఖం? భార్యాభర్తల మనస్సు ఒకటి కాకపోతే సుఖంలేదుకదా! చూస్తున్నావుకదా! మాపినతండ్రిగారింట్లో కథ!"—అన్నది సుమిత్ర.

"ఔనమ్మాయి! నువుచెప్పింది నిజమే. ఒకప్పుడు తారిణీబాబు కాపురం మాడ ముచ్చటగా ఉండేది. చేతులార అతడు బంగారుమేడను పూరిల్లుగా మార్చుకున్నాడు. సరళ ఒక్కమాటకూడా పెద్దగా పలికి యెరుగదుగదా! అటువంటి భార్యను తారిణీబాబు కాళ్ళతో తన్నిపారేశాడు. ఏడిపించి, ఏడిపించి తానే ఆమెను చంపివేశాడు. పాపం ఆమె దుఃఖంతోనే చనిపోయింది. భర్తృపరిత్యక్తయై ఏ ఉత్తమ స్త్రీ బ్రతికివుండగలదు? అందరిమీద ఒకప్పుడు అధికారం చలాయించుకున్న తారిణీబాబు ఈనాడు ఇంట్లో పిల్లిలా పడివుంటున్నాడు. ఈభార్యకుకూడా సంతానం కలగలేదు. అయితే ఇంకో పెళ్ళి కూడా చేసుకుంటాడా? ఊహుఁ. సుభద్ర దగ్గర ఆ పప్పు ఉడకదు. బాగా గుప్పెటలో పెట్టేసింది ముసలివాడిని. అతడి గొంతు నులిమి ఆ సిరిఅంతా తన పేర రాయించేసుకుంది. భలే బాగాచేసిందిలే. ఆడది అలా కత్తిలా వుండకపోతే పురుషుడు దారికి వస్తాడా?"

"పెదమ్మా! సుభద్ర చేసిందంతా మంచిదేనంటావా? అందువల్ల ఏం సుఖం ఉంది?"— అని సుమిత్ర నవ్వుతూ అడిగింది.

"సుభద్ర చేసింది తప్పో ఒప్పో నేనేంచెప్పేది? మూడుకాళ్ళ ముసలివాడు రెండోపెళ్ళి చేసుకోవటం ఒప్పా? సుఖంసంగతి ఎత్తావుకదమ్మా! భర్తకు లొంగి వుండటంలోనూ సుఖంలేదు; భర్తను లొంగదీసుకోవటంలోనూ సుఖంలేదు. ఈప్రపంచములో గండాగ్రగొండిగా ఎవరుంటారో వారికే గౌరవమర్యాదలు దక్కుతున్నాయి. ఇన్నాళ్ళ ప్రపంచానుభవంతో నేను గ్రహించినది అదే. మీరంతా చాలా చదువుకున్నారు; మీ ఉద్దేశం ఏమిటో నాకు తెలియదు మరి!"

"పెద్దమ్మా! మా అక్కయ్య హేమబాబును అత్యంతం సేవిస్తూ ఉంటుంది. అయనకూడా ఆమెను ప్రాణాధికంగా చూచుకుంటారు. పగలు, వయ్యారాలు మా అక్కయ్య ఎరగదు" — అన్నది సుధ మందహాస పూర్వకంగా.

"హేమబాబు చాల పెదమనిషి. సుమిత్ర కల్లా కపటం లేని పిల్ల. వాళ్ళిద్దరి సంగతి వదలివెయ్యి. నువ్వే చెప్పు. ఇలాంటి దంపతులు లోకంలో ఎంతమంది ఉన్నారంటావు? నాకు తెలిసినంతవరకు ఈ ప్రపంచంలో దుర్జ

నులే జాస్తి. మంచివాళ్ళకే ఆపదలన్నీను. పురుషుడు ధనార్జనచేస్తాడు; తండ్రి, తాత సంపాదించి యిచ్చిపోయిన ఆస్తి అంతకూ తానే అధిపతి; భార్యను దాసీదాన్నిలా చూస్తాడు; ఇంటి చాకిరీ అంతా చేయిస్తాడు. అందుచేత ఆడది కాస గడుసుతనం నేర్చుకోకపోతే, సుభద్రలా గయ్యాళి కాకపోతే, బండచాకిరీచేస్తూ పడివుండవలసినదే; చీవాట్లుతింటూ ఉండవలసినదే. అందుకనే చెబుతున్నాను—గయ్యాళితనం నేర్చుకుని వుండండీ అని. అప్పుడే మాన మర్యాదలు మీరు కాపాడుకోగలుగుతారు; డబ్బు, సొమ్ములు, బట్టలు—మీరు కోరినవి మీచేతిలో వచ్చిపడతాయి. భర్తను అదుపు ఆజ్ఞలో ఉంచుకో గలిగినప్పుడే మీరు నిజమైన ఆడవాళ్ళని నేను అనుకుంటాను, లేకపోతే మీరు స్త్రీలే కాదు"

"అలా గడుసుతనం చూపించటంవల్ల వ్యవహారం చెడిస్తే? అప్పు డెలా?"— అన్నది సుమిత్ర.

"బాగా వంటనేర్చిన స్త్రీ, చేసినపాకం రుచి చెడుతుందా?"

"పెద్దమ్మా! నేను చిన్నదాన్నే అయినా ఏదో కాస్త ప్రపంచంచూచాను. స్వార్థపరత్వంవల్ల అనేకసంసారాలు కూలిపోయాయి. భార్యాభర్తలమధ్య సహనంఉంటే సంసారం బాగుపడుతుంది; లేదా మంటగలసిపోతుంది. స్త్రీ మాయావిని అయితే ఆదాంపత్యం సుఖావహంకాదు. స్వయంకృతాపరాధం కట్టి కుడుపుతుంది. స్వార్థచింత దుఃఖహేతువు"— అన్నది సుమిత్ర.

"అది వంటచేసేదాని దోషం. పప్పులో ఎంత ఉప్పుపడుతుందో అంతే వెయ్యాలి. ఎక్కువవేస్తే పాడైపోతుంది. అందుకని పప్పువండుకోటం మాని వేస్తామా? నీకు బాగానే వంట చాతనౌనుగా! ఉజ్జాయింపుగా ఉప్పుకనిపెట్టి వేసి పప్పు వండు. ఎంతమజాగా ఉంటుందో అప్పుడు చూడు!"

10

రాత్రి సుమారు ఎనిమిది గంటలకు శివచంద్రుడు ఇంటికి వచ్చాడు. రెండు సంవత్సరాల తరువాత మళ్ళీ వచ్చాడాయెను, అతన్ని చూడానికి చాలమంది వచ్చి ఇంట్లో గుమికూడారు. ఇన్నాళ్ళకు వచ్చిన షడ్డకునిచూచి హేమచంద్రుడికు చాల సంతోషించాడు. చాలమంది మిత్రులు వచ్చి శివ చంద్రుని అభినందించారు.

ఒకప్పుడు శివచంద్రుని వెలివేసిన అగ్రశ్రేష్ఠులుకూడా ఇప్పుడతను గొప్పపదవి సంపాదించినందువల్ల వచ్చి వాత్సల్యం చిలికారు. శివచంద్రుడు వారందరినీ యథాశక్తిని గౌరవించాడు. చివరకు తనతల్లిగారింటికివెళ్ళి ఆమెకు సాష్టాంగప్రణామం చేశాడు. ఆమె అతన్ని ప్రేమాశ్రునయనయై ఆశీర్వదించింది. శివచంద్రుడు ఆమెదగ్గరే చాలాసేపుకూచుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు.

శివచంద్రునితల్లి చాలవృద్ధురాలు. ఇంటిపనులేమీ పట్టించుకోకుండా ఉదయాన్నే స్నానంచేసి పూజాపునస్కారాలలో నిమగ్నమై ఉంటుంది. గ్రామప్రజలు శివచంద్రుని వెలిపెట్టినప్పుడామె చాలావిచారించింది. అప్పుడామె గురువుగారు ఓదార్చారు. "ఈబ్రాహ్మణ పురోహితులు నీయింటికి వస్తేయేం, రాకపోతేయేం? అందువల్ల నీకు వచ్చే నష్టంలేదు, లాభంలేదు. నీ పూజాపునస్కారాలుమాత్రం నువు శ్రద్ధాభక్తులతో నిర్వహించుకుంటూ ఉండు. ఈ పురోహితులతో నీకేమీ సంబంధం అక్కర్లేదు. ఏకాగ్రచిత్తులై భగవంతుని గుణగానంచేసుకుంటూ ఉండటమే నిజమైన పూజ. మనస్సు ఎక్కడో వుంచుకుని అక్షతలు విసురుతూ కూచోటంవల్ల లాభంలేదు" — అని ఆయన బోధించాడు.

శివచంద్రుని తల్లిపేరు జాహ్నవి. ఆమె గురువుగారి వచనాలు నమ్మి అలాగే ఈశ్వరుని ఆరాధించుకుంటూ కాలక్షేపం చేస్తున్నది. ఆమె చేసుకున్న పుణ్యంవల్ల శివచంద్రుడు అన్ని పరీక్షలలో కృతార్థుడైనాడు; చివరకు పెద్ద వుద్యోగమే సంపాదించాడు.

సుమిత్ర, అన్నపూర్ణ శివచంద్రుని దగ్గర కూచుని మృదువుగా, మర్యాదగా సంభాషించారు. చేరువనే సుధ కుర్రవాణ్ణి ఎత్తుకునినిల్చుంది. శివచంద్రుడు ఆమెదగ్గరనుంచి కుర్రవాణ్ణి ఎత్తుకుని ప్రేమగా ముద్దులాడినాడు. అప్పుడు సుధాదేవినేత్రాలు ఆనందబాష్పాలను ఒలుకబోసినవి. ఆనందము, ప్రేమ ఆయింట్లో తరంగాలుగాఉప్పొంగి శివచంద్రునికి ఆనాడు స్వాగతంచెప్పాయి.

చాలసేపటికి శివచంద్రుడు లేచి కాళ్లు చేతులు కడుక్కున్నాడు. సుధ ఫలహారం పెట్టింది. ఫలహారానంతరం శివచంద్రుడు హేమచంద్రునితోసహా వసారాలో కూచుని చాలసేపు చూడవచ్చిన మిత్రులతో సంభాషించాడు. పేరుపేరున అందరి కుశలమూ అడిగి తెలుసుకున్నాడు. బీదవారికీ, ఆపదలలో ఉన్నవారికీ చేతనైనసహాయం తప్పకుండా చేస్తానని మాటయిచ్చాడు.

గ్రామస్థులందరి ఉపకారార్థం వలసినచోట్ల చెరువులు, బావులు త్రవ్వించాలని కూడా సంకల్పించుకున్నాడు. వ్యాధిగ్రస్తులకొక చికిత్సాలయం తెరిపిస్తానని కూడా చెప్పాడు. స్కూళ్ళలో జీతాలు కట్టుకోలేకుండా ఉన్న బీదపిల్లలకు సహాయం చేస్తానన్నాడు. కొంతమందివచ్చి తమపిల్లలకు పుస్తకాలు కొనిపెట్ట వలసిందని అడిగారు. మరికొందరు పితృశ్రాద్ధం పెట్టుకోటానికి డబ్బు అడిగారు. మరికొందరు ఇల్లు కట్టుకోటానికి వాసాలు సహాయం చేయవలసినదిగా యాచించారు. శివబాబు ఎవర్నీ విఫలమనోరథులను చేయలేదు. అందరికీ చేతనైన సాయంచేస్తానని వాగ్దానం చేశాడు.

అప్పటికి రాత్రి ఒంటిగంటన్నర అయింది. వంట తయారైంది. హేమచంద్రుడు, శివచంద్రుడు భోజనానికి కూచున్నారు. సుమిత్ర విసనకర్ర పుచ్చుకుని పక్కన కూచుంది. అన్నపూర్ణ భోజనాలు వడ్డించింది. మగవాళ్ళ భోజనాలు అయ్యాక ఆడవాళ్ళుకూడా భోజనాలు చేశారు. పడుకోటానికి శివచంద్రుడు గదిలోకి వెళ్ళాడు. మంచంమీద కుర్రవాడు నిద్రపోతున్నాడు. పక్కనే స్టూలుమీద కూచుని సుధ అగరువత్తులు వెలిగిస్తోంది. భర్తరాగానే పూర్ణయౌవనవతి సుధ లజ్జారుణముఖి అయింది. శివచంద్రుడు కాసేపు అనిమిషనేత్రుడై ఆమె అపూర్వసౌందర్యాన్ని తిలకించాడు. తన హృదయ సర్వస్వం ఆయువతి! మెల్లిగా ముందుకువచ్చి ప్రేమవిహ్వలయైన ఆబాలికను హృదయాని కదుముకుని ఆమె రెండుపెదవులూ చుంబించాడు.

సుధ అర్ధనిమీలితనేత్రయై, ఆ ఆనందంలో పరవశయై భర్తమెడచుట్టూ తన రెండు బాహులతలూ పెనవైచి ప్రేమపూర్వకాలింగనంచేసింది. తన చిరవిరహవ్యథ ఆ గాఢాలింగనంలో పరిమృష్టమైపోయింది. ఆమె నేత్రాలు ఆనందాశ్రువులను ప్రస్రవించినవి.

శివచంద్రుడు తనరుమాలతో ఆమె అశ్రువులు తుడిచాడు; కమలసదృశాలైన ఆమెనేత్రాలను పలుసార్లు ముద్దుపెట్టుకున్నాడు. "సుధా! నేను నిన్ను భార్యగాపొంది అత్యంత భాగ్యశాలినైనాను. నీవంటి పతిపరాయణ లభించిన నాబ్రతుకు సార్థకమైంది. నీవంటి ప్రేమమయి నిల్చినయిల్లు జ్యోతిష్మంతము. దేశంలోవున్నా విదేశంలోఉన్నా, సుఖదుఃఖాల్లో — సర్వదా నువ్వే నాహృదయానికి వెలుగు; నాగృహలక్ష్మివి".

సుధ జవాబేమీ చెప్పలేకపోయింది. ఆతని ప్రేమపులకితముఖంలోకి ప్రేమాశ్రుముఖియై చూచింది. మరుక్షణమే అతనివక్షంలో ముఖందాచుకుని ఆనందాశ్రువులను ప్రవహింపించింది.

"స్వామీ ! నావంటిదరిద్రురాలకి మీహృదయంలో స్థానం ఇచ్చారు. నామూలాన మీరు ఎన్నోనిందలు, ఎంతోకష్టం సహించారు. నేను మీకు వెలుగునెలా కాగలను? బ్రతికివున్నంతకాలమూ నేను మీ దాసిగా ఉండి కాలం గడుపుతాను. అనేకజన్మాలవరకూ మీ పవిత్ర పాదసేవచేస్తూ ఉంటాను" — ఈ మాటలు సుధ పైకి చెప్పగల సామర్థ్యం లేకపోయింది; కాని అవి ఆమె హృదయంలో స్పందించాయి.

11

"ఏమే, సుధా! ఇంకా నిద్రపోతూనే ఉన్నావు టే?" — అంటూ పెద్దమ్మ వచ్చింది.

"లేదు, పెద్దమ్మా! లేచాను ...... నువు ఇంత పొద్దునే ... ?"— అన్నది సుధ.

"ఔను, ఉదయాన్నే శివబాబును ఒకసారి చూచిపోదామని వచ్చాను. ఇదిగో చూడు. నిన్నరాత్రి మా గొల్లవాడు మంచి గడ్డపెరుగు తెచ్చి యిచ్చాడు. తీసుకో, శివబాబుకోసం పట్టుకొచ్చాను".

అన్నపూర్ణ అక్కడేఉండి ఇలా అన్నది — "పెద్దమ్మ స్వభావమే అది. ఒకవంక స్త్రీలకు గండాగొండిగా తయారుకండని ఉపదేశిస్తూ ఉంటుంది; మరొకవంక అవతలపక్షంవారికి శాంతి చేకూర్చేందుకు రాత్రింబవళ్ళు హైరానపడుతూ ఉంటుంది. ఇలా నిత్యపరోపకారవ్రతమే ఆమె జీవితం. ఇతరదుఃఖం ఆమె చూడలేదు. చౌదరి ఇంటికి ప్రత్యహం వెళ్ళి ఆమె క్షేమసమాచారాలు విచారిస్తూండటంవల్లనే ఆయన యిల్లాలు ఇంతవరకూ బ్రతికివుంది. లాలాజీ మొన్న జ్వరంపడితే పెద్దమ్మ అయిదారు రోజులు అతని మంచం దగ్గరే కూచుంది; ఇంటికి కూడా వెళ్ళలేదు. చివరి రోజుల్లో సరళకు సర్వోపచారాలూ చేసింది పెద్దమ్మే. ఊళ్ళో పిల్లలంతా ఆమెను చూస్తే సంతోషంతో నృత్యం చేస్తారు. ఆమె దయవల్ల ఊళ్ళో ఎవరూ, పెరుగూ, మజ్జిగా కొనుక్కోనక్కర్లేదు."

"ఏమిచేయమన్నావమ్మాయి మరి ! ఎవరన్నా జ్వరంపడ్డారూ అంటే వెళ్ళి ఉపచారాలు చేయకతప్పదు. సరేగాని సుధా! చెప్పావుకాదేం? రాత్రి

అబ్బాయిమీద రెండుమూడు కటువుమాటలు విసిరావా లేదా? ఇన్నాళ్ళకు వచ్చాడాయెను; నువు తప్పకుండా కాసేపు ముఖం ముడుచుకునే ఉండి ఉంటావు; కాస్త రోషంకూడా ప్రకటించేఉంటావు. ఔనా?"— అన్నది పెద్దమ్మ.

"లేను, పెద్దమ్మా! అలాచెయ్యటం మరచిపోయాను"

"నువు ఎక్కడిపిల్లవే మరీను! నవ్వుతూ, సంతోషంగా స్వాగతం ఇస్తే కావలసిన నగలు, నాణాలు ఎలా చేతిలో పడతాయి చెప్పు! పోనీ అతను నీకు సొమ్ములేమన్నా తెచ్చాడా? ఆసంగతైనా చెప్పు"

"నాకు తెలియదు పెద్దమ్మా! ఆవిషయంకూడా అడగటం మరచి పోయాను"

"రామరామ! నువు అసలు ఆడపిల్లవే కాదు. పిల్లతల్లివైనావు, మొగుడి దగ్గర అడిగి తీసుకోటంకూడా నీకు తెలియదు. ఈపథంగా ఉంటే నువు ఆయన ప్రేమ ఎలా చూరగొంటావు? ఇన్నాళ్ళనించీ ఉద్యోగం చేస్తున్నా డాయెను; చాలడబ్బు సంపాదించివుంటాడు. అదంతాఏమిచేశాడో— అదైనా అడిగి తెలుసుకున్నావా? అంతచక్కని ముద్దులు మూటగట్టే ముఖము పెట్టు కుని ఏంజేశావు మరి! కొంతడబ్బు నీపేర బ్యాంకులో వేస్తానన్నాడా? అడి గావా?"

"లేదు పెద్దమ్మా! నాకు జ్ఞాపకం లేకపోయింది"— అన్నది సుధ నవ్వుతూ.

"అన్నీ అలా మరచిపోతారుటే అమ్మాయీ! సరేగాని ఇంకెప్పుడూ మళ్ళీ మరచిపోకు: కాస్త గడుసుతనం నేర్చుకోకపోయావంటే నువ్వేమీ ఒడుపుకోలేవు."

ఇంతలో శివచంద్రుడు అక్కడికి వచ్చాడు. పెద్దమ్మను చూడగానే ఇలా పలుకరించాడు— "చాల ప్రొద్దునే వచ్చావు పెద్దమ్మా! నేనే వద్దా మనుకుంటున్నాను నీయింటికి ఒకసారి"

"నువ్వెందుకు నాయనా రావటం? నేనే రోజూ వచ్చి నిన్ను చూచి పోతూ ఉంటాను. నిన్నసాయంత్రం వచ్చాను. కాని నువురావటం చాల ప్రొద్దు పోతుందేమోనని మళ్ళీ వెళ్ళిపోయాను. భగవంతుడు నీకుదీర్ఘాయువు ప్రసాదించు గాక! నీకు సదాక్షేమం కలగాలి. నీకోర్కెలన్నీ సఫలం కావాలి! ఇవాళ నీ

అత్తగారే బ్రతికివుంటే శరత్ పూర్ణిమా చంద్రునివలె ఉన్న అల్లుని నిన్ను చూచి ఎంతో సంతోషించేది"

పెద్దమ్మ కన్నీళ్ళు తుడుచుకుని, కాసేపు ఆగి మళ్ళీ ఇలా అన్నది— సరేగాని నాయనా! చాలకాలానికి వచ్చావు: నీ పెళ్లానికి ఏమేమి సొమ్ములు తెచ్చావో కాస్త చెప్పు! పాపం, పిల్ల అమాయకురాలు. మాయమర్మం తెలియదు. అలాగని అటువంటిదాన్ని మోసం చెయ్యటం తగదు. నోరులేనిపిల్ల అని ఏమీఇవ్వకుండా ఉంటావా? అందుకే దానితరఫున నీతో దెబ్బలాడ్డానికి వచ్చానిప్పుడు"

"ముందర నీకేమీ ఇవ్వకుండానే సుధకా?" — అంటూ శివబాబు నవ్వుతూ పెట్టెలోనుంచి టస్సూరు పట్టుపంచ తీసి ఆమెముందు పెట్టాడు. దాన్ని పెద్దమ్మకోసమే అతడు ప్రత్యేకంగా పట్టుకొచ్చాడు.

పెదమ్మకు కన్నులు చెమ్మగిలినవి. అన్నది— "అదేమిటి నాయనా! నాకోసం తెచ్చావా ఆపంచ? ఎందుకూ? నాబ్రదుకు ముప్పాతికభాగం గడిచిపోయింది. ఇంకో పాతికభాగం ఉంది; అంతే ఇంకా ఎన్నాళ్ళుంటాను ఈ ప్రపంచంలో? ఆపంచ నేనేంచేసుకునేది? పెద్దమ్మను నువ్వు జ్ఞాపకం ఉంచుకున్నావు. అందుకనే ఆమె నిన్ను ఆశీర్వదిస్తుంది; కాని నాయనా! మరింకెప్పుడూ నాకోసం అలావ్యర్థపు ఖర్చులు చెయ్యకు సుమీ!"

పెద్దమ్మ వెళ్ళిపోయినతరువాత గ్రామంలోని వృద్ధస్త్రీలందరూ శివచంద్రుని ఆశీర్వదించేందుకు వచ్చారు. ఆతరువాత సుధాదేవి పినతల్లి, పినతండ్రి, నాయనమ్మ మొదలైనవారంతా చూడవచ్చారు. సమాజనియమాల ననుసరించి వీరంతా ఇదివరకు సుధాశివచంద్రులను బహిష్కరించినవారే. వారి యింటికెన్నడూ రాలేదు; వారితో భోజనాలు చేయలేదు. కాని సుధాశివచంద్రుల నిష్కలంక చరిత్రము, లోకోపకారబుద్ధి, ఔదార్యము అందరికీ తెలిసినవే. ఆబాలగోపాలం వారిని ప్రశంసిస్తూనే ఉంటారు. అందుచేత ఇవాళ పిల్లలు, పెద్దలు, స్త్రీలు — యావన్మందీ సమాజనియమాల నతిక్రమించి శివచంద్రుని చూడవచ్చారు. శివచంద్రుడు వారందరినీ ఉచితరీతిని గౌరవించాడు; ప్రియవచనాలు పలికి సంతుష్టులను చేశాడు. వృద్ధులందరికీ నమస్కారంచేసి వస్త్రాలు బహూకరించాడు; పిల్లలకు ఆటవస్తువులూ, పుస్తకాలూ పంచిపెట్టాడు. మిత్రులందరికీ తాంబూలం ఇచ్చాడు. చిన్నచిన్న ఆడపిల్లలందరికీ రూపాయి చొప్పున ఇచ్చేశాడు. వచ్చినవారంతా శివచంద్రుడు చూపిన గౌరవమర్యాదలకు సంతుష్టులైనారు; అతన్ని వేనోళ్ల కొనియాడినారు.

భోజనానంతరం శివచంద్రుడుబయలుదేరి ఊళ్ళో అందరి యిళ్ళకూ వెళ్ళాడు. చివరకు సాయంత్రమప్పుడు తారిణీబాబు యింటికికూడా వెళ్ళాడు. తారిణీబాబు అతన్ని బాగానే ఆదరించి గౌరవించాడు. కాని అతడు వెళ్ళిన తరువాత సుభద్ర భర్తతో అంటోంది — "మహా నౌకరీ దొరికితే వెళ్ళి చేసుకోమనండి. నాయింటికి రావలసిన అవసరం ఏముందీ తనకు? కులధర్మం వొదిలిపెట్టాడు; జాతిభ్రష్టుడైనాడు. అతడు రావటంవల్ల నాయిల్లు అపవిత్రం అయిపోయింది!"

సాయంత్రం ఇంటికివచ్చి శివచంద్రుడు ఫలహారం చేశాడు. తరువాత రామప్రసాద్ గారింటికి వెళ్ళాడు. గ్రామంలోకెల్లా ఆయన వృద్ధుడు. అయినా శరీరదార్ఢ్యంగల మనిషి. మంచి తేజస్వి. హాస్యప్రియుడుకూడాను. స్త్రీలు ఆయనతో మాట్లాడ్డానికి సంకోచిస్తారు; భయపడతారుకూడాను. ఆయన ఎక్కడకు వెళ్ళినా పిల్లలు గుంపులుగా దగ్గర చేరుతారు; ఆడవాళ్ళు మాత్రం పరిగెత్తి పారిపోతారు. ఆయన శివచంద్రుని చిన్నతనంనుంచీ ఎరిగివున్నాడు; అతనంటే ఎంతో వాత్సల్యం.

వసారాలో రామప్రసాద్ ఒక్కడే మంచం వాల్చుకుని కూచున్నాడు. పూర్వపు విషయాలు ఏమేమి ఆలోచించుకుంటున్నాడో! ఆయన నోటికి ఏది వస్తే అది మాటాడేస్తూవుంటాడు; కాని ఆయన మనస్సు నిష్కల్మషమైనది.

శివచంద్రునిచూడగానే రామప్రసాద్ హర్షపులకితుడైనాడు. "ఓహో! ఎప్పుడు రావటం? ఎన్నాళ్ళయింది నిన్నుచూచి! కులాసాగా వున్నావుకదా!"

"మీదయవల్ల కులాసాగానే వున్నాను"

"మీఅమ్మ క్షేమమేనా! అన్నపూర్ణ కుశలమేనా? మరి నాకోడలు సంతోషంగా వుందా? కుర్రవాడు బాగా ఆడుకుంటున్నాడా?"

"తమ ఆశీర్వాదంవల్ల అంతా కులాసాగానే వున్నారు"

"ఇన్నాళ్ళనుంచీ అవాయువ్యప్రాంతంలో ఏమిచేస్తున్నావు? అక్కడి నీళ్ళు, గాలీ మంచివేనా?

"అక్కడొక వ్యాపారంలో వుంటున్నాను. బీహార్‌లో బాగానే వుంటుంది. కాని అక్కడకూడా ఇక్కడిలాగే మలేరియా వ్యాపించివుంది"

"అలా అంటావేమిటి? పడమటి ఊళ్ళు చాలా ఆరోగ్యంగా వుంటాయి; నేనెరుగనూ? కాశీ, ప్రయాగ మొదలైనవన్నీ తీర్థప్రదేశాలు. ఎంత పుణ్యవంతములో అంత ఆరోగ్యనిలయాలుకూడాను"

"కాశీ, ప్రయాగ, ఢిల్లీ, ఇంకా పెద్దఊళ్లలోకూడా ఈమలేరియా వ్యాపించిందనే వింటాను. ఎందుకూ, పంజాబ్ దాకా పాకిపోయింది; ఏమీ సందేహంలేదు. నేను ఈ రెండేళ్లూ ప్రయాగలోనే ఉన్నాను. అక్కడ మలేరియా తీవ్రంగాఉంది. అయినా అదృష్టవశాత్తు నాకు మాత్రం తగల్లేదు"

ఇలా చాలాసేపు ఇద్దరూ పదమూటి ఊళ్లనుగురించీ, ఉద్యోగాలనుగురించీ, ధర్మపుర వ్యవహారాలను గురించీ చాలసేపు మాటాడుకున్నారు. పూర్వకాలపు ఉద్యోగాలను గురించీ, అప్పటి నీతినిగురించీ రామప్రసాద్ ప్రసంగవశాత్తు వివరించి చెప్పాడు; మాటల సందర్భంలో మగవాడు భార్యను ఎలా అదుపులో ఉంచుకోవలసిందికూడా చెప్పాడు. అన్నీ చెప్పి చివరకన్నాడు— "అయితే నువు సెలవుపెట్టివచ్చావా? నాకోడల్నికూడా తీసుకువెడతావా ఈసారి? ఊహుం అలా వల్లకాదు. నాకోడల్ని వెళ్ళనీను"

"మీఆజ్ఞలేందే నేను నాకుటుంబాన్ని ఎలాతీసుకువెడతాను?"

"నేనెలా తీసుకువెళ్ళమంటాను? మీరంతా కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులు. భార్యలను నెత్తిమీద కెక్కించుకుంటారు, నౌకరీ పోగొట్టుకుంటారు; చివరకు కష్టాలు కొనితెచ్చుకుంటారు."

"కష్టాలెందుకూ?"

"లేకపోతే యేమిటిమరి? భార్య దగ్గరలేందే నీకక్కడ జరగదా? ఆవిడ వెంటఉండి నిన్ను గానుగదున్నను లాగా ముక్కుకు తాడుబోసి త్రిప్పుతూఉండాలా? మాకాలంలో అలా కాదబ్బాయి!"

"మీ కాలంలో ఎలా ఉండేదో చెప్పండి పోనీ. నేనుకూడా కాస్త నేర్చుకుంటాను"

"మా కాలంలో ఆడవాళ్ళు కాలుమీద కాలువేసి కూచోవటానికి వీల్లేదు. ఇంటి చాకిరీ యావత్తూ చేయవలసినదే. ఉదయాన్నే లేవాలి; ఇల్లు ఊడ్చుకోవాలి; పాచిపని అంతా అయాక వంట చెయ్యాలి; భర్తకు, బిడ్డలకు అన్నం వడ్డించి తినిపించాలి — ఈ పనులన్నీ అయాకే తాను భోజనంచేయాలి. పనిపాటలు చేయకండా ఆడది గృహిణి అనిపించుకోగలదా? అత్తగారు ఆరోజుల్లో కోడళ్లను చక్కని యిల్లాళ్లనుగా తయారుచేసేది. మీరంతా కాలేజీలో చదువుకునివచ్చిన వైజ్ఞానికులు! మీకేమి తెలుస్తాయి ఆనాటిరీతులు!"

"ఆరోజుల్లో అత్తగారు కోడళ్లకు కొరివితో వాతలు పెట్టేవాళ్లనీ_ రెండుమూడురోజులు వరుసగా అన్నం, నీళ్ళు ఇవ్వకండా చీకటి గదుల్లో బంధించి ఉంచేవాళ్ళనీకూడా చెప్పుకుంటారే!"

"ఔనౌను, అందులో తప్పేమీలేదు. అటువంటి శిక్షణ అవసరమే. దండనవినా ప్రపంచంలో సరిగా పనులు జరుగుతాయా? గుర్రపుబండీ నడపటం మీరెప్పుడూ చూడలేదా? కళ్ళెం లాగిపట్టినప్పుడు గుర్రం చక్కగా నడుస్తుంది; వొదులు చేశావంటే గుర్రం వెళ్లగూడనివైపుకే లాగుతుంది. నీకు కళ్లెం బిగియబట్టటం చాతకానట్టుంది: నాకోడలు కుమార్గానికి తిరుగుతుందేమోనన్న భయంనాకు కలుగుతున్నది."

శివచంద్రుడు నవ్వాడు. "అయితే స్త్రీ గుర్రము వంటిదంటారా? ఆమె తన గర్తవ్యం గుర్తించలేదా? గుర్రానికివలె ఆమెకుకూడా కళ్ళెం బిగించి నడుపవలసినదేనా?"

"ఔనోయి. తండ్రీ! కర్తవ్యం అందరికీ తెలుసు. అయినా కళ్ళెం బిగించటంవల్ల _ అంటే నియమబద్ధం చేయటంవల్ల _ చక్కగా పనులు ఔతాయి. నువు అక్కడ సర్కారు నౌకరీ చేస్తున్నావుకదా! అది ఒక పెద్ద కట్టుబైన నియమం అన్న మాటేగా! సర్కారువాళ్ళు కాస్త అజాగ్రత్తగా ఉన్నారంటే వాళ్ళపని పాడైపోతుంది. అందుకని చేతిలో కళ్ళెం బిగబట్టే ఉంచుతారు."

"ప్రభుత్వం జీతాలిచ్చి మమ్మల్ని నౌకరీలో ఉంచింది. నౌకర్లలాగా మేము పనిచేస్తాం. ఇల్లాలుకూడా ఇంట్లో నౌకరేనా? అందరూ ఏదో పని చేయవలసినదే. మగవాడు బైట, ఆడుది యింట్లో పనిచేసుకోవాలి. అంతమాత్రాన స్త్రీని దాసీగా చూడవలసినదేనా?"

"భేష! అచ్చం కాలేజీలో చదువుకొచ్చిన కుర్రవాడు మాటాడినట్టే మాట్లాడావు. నువు ఈపని చేయాలి అని మనిషిమీద ఒకభారం వేస్తే పని ఔతుందంటావా, లేక స్వేచ్ఛగా వొదిలివేస్తే మంచిదంటావా? ప్రతివ్యక్తీ స్వేచ్ఛకోరటం సహజం. ప్రపంచపు తీరేఅంత. ఒకపని ఒకవ్యక్తికి ఒప్పజెపుతామనుకో. ఆమనిషిని జాగ్రత్తగా ఒకకంట కనిపెడుతూఉంటేనే ఆపని పూర్తిగా ఔతుంది"

"పూర్తిగాకపోతే ముప్పాతిక భాగమే ఔతుందనుకోండి; దానితోపాటు అవతల వ్యక్తినుంచి కొంత ప్రేమకూడా సంపాదించగలిగితే మంచిదేగా!"

"మళ్ళీ కాలేజీ కుర్రాడిలాగే మాట్లాడేవు. మేకమీద కత్తిలాగ మనిషిమీద బాధ్యత పెడితేగాని పనులు కావయ్యా బాబూ! చిలుకనులా ఆడదాన్ని బంగారు పంజరంలో ప్రతిష్ఠించివుంచితే ఆమెకు గౌరవం వస్తుందనీ, అందువల్ల ఆమె ప్రేమను సంపాదించగలవనీ అనుకుంటున్నావు కామాలు! చాల పొరపాటు! బాగా ఆలోచించి చూడు. ఆడది చేతులు ముడిచిపెట్టుకొని కూచునే యింట్లో అంతా అస్తవ్యస్తంగానే ఉంటుంది. మగవాడు కాస్త కఠినంగా ఉంటూ, ఏ కాస్త పొరపాటు చేసినా ఆడదాన్ని మందలిస్తూ, ఇంట్లో సర్వాధిపత్యం తాను వహించి చక్రం తిప్పుతూన్న యింట్లో అంతా సవ్యంగా సాగిపోతూ ఉంటుంది. అటువంటి యింట్లో స్త్రీకి పతిభక్తి అంటే యేమిటో అర్థమౌతుంది. ఆడదాని ప్రేమ చెట్టుమీద మామిడిపండులాగ పరిపక్వమై రాలి నీనెత్తిమీద పడదు. బాగా అధికారం చలాయించగల — వస్తుతః కఠినుడైన — స్వార్థపరుడైన పురుషునికే స్త్రీ లొంగివుంటుంది. ఆడదానితీరే అంత"

శివచంద్రుడు మందహాసంచేస్తూ అన్నాడు— "వెనకటికి ఒకసామెత ఉందిలెండి: పిండికలిపి ఎంత గట్టిగా నలిపితే అంత మెత్తని రొట్టె తయారౌతుందంటారు. ఆలాగే స్త్రీని కాలికింద ఎంత అణగద్రొక్కిపుంచితే అంతసాధువు అవుతుందనేనా మీఅభిప్రాయం?"

"నువ్వే చెప్పు మరి! మైదాపిండి గట్టిగా పిసకవద్దూమరి మంచిరొట్టె కావాలంటే? అప్పుడు ఆరొట్టె వేడివేడి బంగాళాదుంపకూరతోసహా నోట్లో పెట్టుకున్నామంటే మజాగా ఉంటుంది. సరేగాని నాకోడలికి వంట చేయటం చాతనౌనా?"

"ఆఁ కొంచెం చాతనౌను. వాళ్ళఅక్కయ్య దగ్గర నేర్చుకుంది."

"అయితే పరవాలేదు; ఇంకా పనిపాటలు బాగా నేర్పు. రెండుపూటలా ఇంటిచాకిరీ యావత్తు ఆమెచేతనే చేయించు. అప్పుడుగాని మనిషికి మంచిచురుకుదనం ఏర్పడదు. మగవాడు వస్తుతః కొంచెం కఠినాత్ముడైవుంటేనే ఆడది భయభక్తులతో ఉంటుంది; కనుసన్న యెరిగి మెలగుతుంది. లేకపోతే మగవాడి నెత్తినెక్కి కూచుంటుంది. మగవాడు మెత్తమెత్తగా ఉండరాదు. మనం కుక్కల్నీ, పిల్లుల్నీ పెంచుతున్నాంకదూ! రెండువేళలా పాలు పెరుగు పోసి, మెత్తని పరుపులమీద పడుకోబెడుతున్నంత మాత్రాన వాటికి బుద్ధి వస్తుందా? మధ్యమధ్య కాస్త దండప్రహరణాలు తగులుతూ ఉండవద్దూ!"

"ఆడవాళ్ళు కేవలం కుక్కలు, పిల్లులులాంటి వారేనని భావించే సజ్జనులు అలా కఠినంగా వ్యవహరిస్తారు; కానివాళ్ళుకూడా గౌరవాదరణ పాత్రులేనని అనుకునేవారు మరొకరీతిగా వారిని వశంలో ఉంచుకో ప్రయత్నిస్తారు"

"అదే కాలేజీ పిల్లలు చెప్పేమాట! గౌరవంఅంటే ఏమిటి? చెబుదూ కాస్త! గౌరవం వల్ల పొట్టనిండుతుందా? ఏదోవిధంగా పనిపాటలు సాగిపోవాలి; అదీమనకు కావలసింది. పనిపాటలమీదనే ప్రపంచం నిల్చి ఉంది. పనిపాటలు విడిచిపెట్టి కేవలం 'గౌరవం' వల్ల లాభంఏమిటి? ఈవీధిలో ఉంటూన్న చౌధరిగారి అబ్బాయిని నువ్వు ఎరుగుదువా?"

"ఆఁ. ఎరుగుదును".

"వాడూ మగపిల్లవాడంటే. భార్యను ఎంతచక్కగా తయారుచేశాడు! వాడు ఎంతజెబితే అంతచేస్తుంది భార్య. మార్గశిరమాసంలో చలికి వొణుకుతూ తెల్లవారుజామునే లేచి దొడ్లోకూచుని అంట్లు తోముకుంటూ ఉంటుంది. జ్యేష్ఠమాసపు మండుటెండలో మట్టమధ్యాహ్నమప్పుడు చంటివాణ్ణి ఒక చంకన వేసుకుని బిందె తీసుకుని బావికి నీళ్ళకోసం వెళుతుంది; నే ననేక సార్లు చూచాను, భర్తకూ బిడ్డలకూ భోజనం వండి పెట్టిన తరువాతనే తాను ఎంగిలి పడుతుంది. హిందూ గృహిణి అంటే అలా ఉండాలి".

"భార్యను అలా బాధించటం ఉచితమంటారా? అందువల్ల ఆ స్త్రీకీ సుఖంలేదు; పురుషునికీ లేదు"

"ఆడదానికి సుఖం ఏమిటోయి? మొగుడిచేత నాలుగైదు చెప్పు దెబ్బలు తింటూ ఉండటమే స్త్రీకి సుఖం. అలాకఠిన నియమాల్లో భార్యను నడిపింపజాలిన పురుషుని సుఖసంపద అడగాలా? పక్కమీదనుంచి లేచే లేవటంతోనే చౌధరిగారి అబ్బాయికి పాలు తయారుగా ఉంటాయి. బాజారునించి ఇంటికిరాగానే భార్యవచ్చి కాళ్ళు కడుగుతుంది. అతను స్నానంచెయ్యగానే వేడివేడి అన్నం కూరలు సిద్ధంగా ఉంటాయి. భోజనానంతరం పడుకోటానికి శుభ్రంగా పక్కపరిచి వుంటుంది. ఏనాడైనా, ఏపనిలోనైనా ఆవిడ కాస్త పొరపాటు చేసిందంటే ఆనాడామెకు ఏకాదశి. ఒకనాడామె చేసిన వంటకాలు రుచిగాలేవు. అప్పుడుచౌదరిగారి అబ్బాయి—మహారాణీగారు ఒక్కతే యింటిపనులు చేయటం అంతకష్టంగా ఉన్నట్టయితే మరొక మహారాణిని తెచ్చుకుంటాను'—అన్నాడు. ఆమాట వినగానె ఆమె మూర్ఛపోయింది. ఆ మర్నాడు బహు జాగ్రతగా వంటచేసింది. తెలిసిందా

నాయనా? ఆడవాళ్ళను జాగ్రత్తగా పట్టుకురావాలంటే అదీ మార్గం. మన హిందూగృహాల్లో పద్ధతి అదే. నువ్వు కాలేజీలో చదువుకుని వచ్చావు; నీకేం తెలుస్తాయి ఈ సంగతులు?”

చౌదరీగారి కోడలు ఇంటిచాకిరీ అంతా ఒక్కతే నిర్వహిస్తూ, ఈ వినయంగా భర్తను సేవిస్తూ ఇంతవరకూ ఎలాగో బ్రతికివున్నది. ఇంతకన్నా ఆమెను గురించి ప్రశంసించదగిన దేమున్నది?”

“ఏమైనాగానే ఆమె యింటిచాకిరీ చేయవలసినదే. చాల చిక్కిపోయిందనీ, ఎప్పుడూ సుస్తీగానే ఉంటున్నదనీ విన్నాను. ఒకనాడు బావి దగ్గరించి నీళ్ళుతెస్తూ క్రిందపడ్డది. ఒకనాడు వంటచేస్తూ మూర్ఛపడిపోయిందట! ‘ఈ పెళ్ళాం చస్తే ఇంకో పెళ్ళాం వస్తుంది’—అంటూవుంటు చౌధరిగారు చెప్పారు. ఆమె ఎక్కువ రోజులు బ్రతకదనికూడా చాలమంది చెప్పుకుంటారు. చౌదరీగారి అబ్బాయి ఇప్పటినించే మరో పెళ్ళికి ప్రయత్నాలు చేస్తున్నాడట కూడాను. కుర్రవాడైతే యేం? మంచి ప్రౌఢుడు. ఈ భార్య చనిపోయినా, మరో భార్యను చేసుకుంటాడు; ఆరునెలలలో దాన్నికూడా చక్కగా తయారుచేస్తాడు.”

శివచంద్రుడు ఆ వృద్ధునితో కాస్త కులాసాగా సంభాషించిపోదామని వచ్చాడు. చౌదరీగారి కోడలు దుస్థితి వినగానే అతని కన్నులు చెమ్మగిల్లినవి. ఆమెను తాను చిన్నప్పటినించే ఎరిగివున్నాడు. చిన్నప్పుడు ఇద్దరూ ఆడుకునేవారుకూడా. తరువాత ఆమె పెళ్ళి అవటంకూడా తనకు తెలుసు. తరువాత ఆమెకు ఇద్దరుపిల్లలు కలిగారని విన్నాడు. ఈ రెండుసంవత్సరాలనించీ తాను పరదేశంలో ఉంటున్నందున ఆమె సమాచారం తెలియదు. ఇవాళ రామప్రసాద్ ముఖతః ఆమె దుఃఖగాథ విని చాల విచారించాడు. చాలసేపు మౌనంగావుండి చివరకిలా అన్నాడు—

“తాతగారూ! స్త్రీని కష్టపెట్టడంగాని, ఆమెను అగౌరవపరచటంగాని హిందూధర్మం కాదు; ఆచారమూ కాదు. ఈ కాలపు స్వార్థపరులు, పరవంచకులు ప్రతి అకార్యానికీ హిందూధర్మమనీ, హైందవాచారమనీ ఒక ముసుగు తగిలిస్తూవుంటారు. హృదయశూన్యులు, దయాదాక్షిణ్యరహితులు స్త్రీలమీద అతికఠోరంగా ప్రవర్తిస్తూ అదే ఆర్యసాంప్రదాయమని పొగడుకుంటూ వుంటారు. విషయలంపటులు, స్వార్థపరులు ఆత్మసుఖంకోసం కోమలాంగులమీద నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తూన్నవారు. హిందువులూ కారు; ఆర్యులూ

కారు. అట్టివారి స్పర్శమాత్రాన ధర్మపరాయణులైన హిందువులజాతికూడా భ్రష్టమైపోగలదు. స్వార్థపరత్వము, ప్రవంచన, నిర్దయత హిందూఆచారాలు కానేకావు. నిజమైన హిందూధర్మము ఉదాత్తమైనది, నిస్వార్థమైనది. నామమాత్రకులీనులు, జాత్యభిమానులు, దురాచారులు హిందూధర్మాన్ని కళంకితం చేస్తున్నారు. కనుక తన ధర్మాన్ని రక్షించుకోవాలన్న ఉద్దేశంగల ప్రతి హిందువుని కర్తవ్యం ఏమంటే — సంఘంలో వ్యాపించిపోయిన కుళ్ళును క్షాళితం చేయాలి; హిందూధర్మాన్ని నిష్కళంకము చేయాలి"

రామప్రసాద్ అందుకు ప్రతివచనమేమీ పలుకలేదు. మరొకసారి హిందూధర్మమును గురించి తనలో ఆలోచించుకోసాగెనేమో! శివచంద్రుడాయనకు నమస్కారంచెప్పి వెళ్ళిపోయాడు.

12

ధర్మపురికి సమీపంలోనే సనాతనపురం అని ఒక పెద్దగ్రామం ఉంది. ఒకప్పు డాఊళ్ళో వేలకొలది ప్రజలు ఉండేవాళ్ళు. కాని బర్ద్వాన్‌నించి మలేరియాజ్వరంవచ్చి ఊరును నాశనంచేసివేసింది. ఇప్పటికీ అక్కడి అయిదారు వందల గడపఉంది. ప్రతి ఉదయమూ సంత జరుగుతుంది. రకరకాల వస్తువులు తెచ్చి వర్తకులు అమ్ముకుపోతూఉంటారు. అంతేగాక ఊళ్ళోకూడా కొన్ని దుకాణాలు ఉన్నాయి. ఒక్క ఇంగ్లీషుబడి ఉంది; అందులో షుమారు డెబ్బయి, ఎనభైమంది పిల్లలు చదువుకుంటున్నారు. మరొక హిందీపాఠశాల కూడా ఉంది. అందులో బీదపిల్లలు వందలమంది చదువుకుంటూ ఉన్నారు.

సనాతనపుర జమీందారులైన తివారీబాబుల యిల్లు చాల పాతది. ఆ వంశంలో అయిదారు తరాలనించీ దాయాదులు పెక్కుమంది వృద్ధిచెందటంవల్ల జమీందారీ వారందరిలో పంపిణీ అయిపోయింది. ఒక్కొక్కనికి ఒక్కొక్కముక్క భూమి వచ్చింది. పైగా వారిలోవారు తగాదాలాడుకుని కోర్టుకుకూడా ఎక్కారు. కొందరు మరికొందరి ఆస్తిపాస్తులను వేలం వేయించారు. కొందరు బాగా ధనం ఆర్జించారు; మరికొందరు బీదవాళ్ళైపోయారు.

ఈ తివారీవంశజులలో కామినీకాంతుడు ముఖ్యుడు. ఈయన తండ్రి మంచి లౌకికుడు. మోసంవల్ల, ధూర్తత్వంవల్ల డబ్బు బాగానే సంపాదించాడు.

ఆ డబ్బుపెట్టి జ్ఞాతులవద్దనించి వారివారి జమీలను కొనుక్కున్నాడు. ఆయన పోయిన తరువాత కామినీకాంతుడుకూడా మరికొంత జమీ కొన్నాడు.

కామినీకాంతుడు కలకత్తాలో చదువుకున్నాడు. చదువుతోపాటు దర్జాకూడా అలవరచుకున్నాడు. తన యిల్లు చక్కగా మరమ్మతు చేయించుకున్నాడు. దర్జాకు వలసిన కుర్చీలు, పంకాలు, యవనికలు ఇత్యాదిగా సర్వోపకరణాలూ ఇంట్లో ఏర్పాటైనవి. ఇంటికి ముందు ఒక తోట పెంచాడు. తోటమధ్యన ఒక చిన్న దిగుడుబావి త్రవ్వించాడు. ఆకర్షణీయమైన చలువరాతి మండపం ఒకటి నిర్మించాడు. విలాసగృహంకూడా ఉంది. గొప్పగొప్ప వాళ్ళకు అక్కడ అప్పుడప్పుడు విందులు చేస్తూవుంటారు. లేదా కలకత్తానించి పేరుపొందిన వేశ్యలను రప్పించి అక్కడే నాట్యప్రదర్శనాలు ఏర్పాటు చేస్తాడు. కలకత్తాలో ఆయనకు గల స్నేహితులంతా తరచు ఈ యింద్రభవనానికి వచ్చి, కొన్నాళ్ళుఉండి, స్వర్గసుఖాలు అనుభవించి పోతూవుంటారు.

కామినీకాంతుడు ఎంత విలాసప్రియుడో అంత ప్రతాపశాలి కూడాను. దాయాదులు అతని అత్యాచారాలు కిమ్మనకండా సహించవలసినదే. జ్ఞాతియువతులు అతనిచే అవమానితలై యింటికిపోయి లోలోన ఏడ్చి ఊరుకోవలసినదే. తివారీవంశీకుల బాలబాలికలంతా ఆయన్నుచూస్తే భయపడి పారిపోతారు. ఉద్యోగస్థులలోకూడా ఆయనకు మంచి పలుకుబడి ఉంది. పోలీసులాయనకు భయపడతారు.

'కొన్నాళ్ళక్రితం తివారీవంశీకుల కుర్రవాడొకడు ఒక కొట్లాటసందర్భంలో ఖూనీ అయినాడు. అతని వంశంకూడా కనిపించలేదు. పోలీసులు పరిశోధించి పరిశోధించి అలసిపోయారు. ఖూనీ వివరాలేమీ బయటపడలేదు'— అని ఆ ఊళ్ళో వృద్ధులు చెబుతూఉంటారు.

ఈ కథాకాలంనాటికి కామినీకాంతునికి యాభైయేళ్ళపయసు ఉంటుంది. కాని ఇప్పటికీ దృఢకాయుడుగానే ఉన్నాడు. శరీరకాంతి ఏమంత తగ్గలేదు.

13

ఒకనాడు కామినీకాంతుడు తన యింటిముందు తోటలో షికారు చేస్తున్నాడు. ఆసమయాన ఒక జటాధారి అక్కడకువచ్చి కామినీకాంతుని ఆశీర్వదించాడు. ఆ యిల్లు, తోట, విలాసగృహం – అక్కడవున్న స్వామూ తదేకంగా చూచాడు.

"తమరెవరు ?"__కామినీకాంతుడు అడిగాడు.

"నేను బ్రాహ్మణుడను. కాశీ, నవద్వీపం మొదలైనచోట్ల సంస్కృత శాస్త్రాధ్యయనం చేశాను. ఇప్పుడు నాకొడుకును వెంటబెట్టుకుని యీ వంగ దేశం వచ్చాను. నా పేరు 'రమానాథ్ ఉపాధ్యాయ్' అంటారు."

"మీరు ఈవూరువచ్చి ఎన్నాళ్ళయింది; ఎందుకు వచ్చారు ?"

"నేను ఊవూరు ఇవాళే వచ్చాను. కొంతకాలం ఇక్కడే ఉండి విద్యార్థులకు పాఠాలు చెప్పుకుంటాను. తమయింట్లో సదా అతిథి అభ్యాగతు లకు తప్పక ఆశ్రయం లభిస్తూ ఉంటుందని విన్నాను. తమరు అజ్ఞాయిస్తే, ఎక్కడో ఒక ఫ్రంట్లో కాపురంపెట్టి కొన్నాళ్ళిక్కడ విశ్రాంతి తీసుకొం టాను".

"మీమాటలు నన్ను ప్రసన్నుని చేసినవి. విద్వాంసులకు ఆశ్రయం ఇవ్వటం మావంశంలో అనుశ్రుతంగా వస్తూన్నదే."

"మీతండ్రిగారు పండితులను విశేషంగా ఆదరిస్తూ ఉండేవారు"

"మీరు మానాన్నగారిని ఎలా ఎరుగుదురు ?"

"మీతండ్రిగార్ని ఎవరెరగరండి! వచ్చిన వారందరికీ సదాపగ్రహిస్తూ ఉండేవారు. దీనులమీద చాల దయగా ఉండేవారు. కాశీలోకూడా ఆయన పేరు అందరూ ఎరుగుదురు."

"మీమాటలు నన్ను అత్యంత సమ్మోదితుని చేసినవి. కొన్నాళ్ళు మీరు ఇక్కడేవుండి మాగృహం పావనం చేయవలెనని నాకోరిక"

"ఉండవలెననే వచ్చాను; తరువాత మీదయ"

"ఇక్కడ మాయిళ్ళల్లో మీకు నచ్చినదొకటి చూచుకోండి. మీ అబ్బాయి, మీరు ఇక్కడే ఉండండి. మా నౌకరు ఒకడు మీకు పలసిన యేర్పాట్లన్నీ చేస్తాడు."

ఆ విశాల ప్రాచీనభవనంలో ఒక చిన్న భాగంలో రమానాథ్‌కు ఆశ్రయం లభించింది; ఆసాయంత్రం కాస్త ఫలహారంచేసి తండ్రి, కొడుకూ కంబళి పరచుకొని పడుకున్నారు.

మర్నాడుదయం ఆయింట్లో తివారీబాబులందరికీ పశ్చిమ ప్రాంతం నించి ఒక సాధువు విచ్చేశాడని తెలిసింది. అందరూవచ్చి ఆయన దర్శనం చేసుకున్నారు. స్త్రీలు దిగుడుబావిలోనించి నీళ్లు తీసుకువెడుతూ ఆయన్ని దర్శించారు. పిల్లలందరూకూడా దూరంనించే ఆజటాధారిని చూచి ఎక్కడి వాళ్ళక్కడ పారిపోయారు. రెండుమూడురోజులు గడిచినవి. ఇక ఆయన దర్శనానికి తరచు ఎవరూరారు. "ఈయన సాధూకాదు, సన్యాసీకాదు. చెయిచూచి చెప్పటం చాతకాదు; జ్యోతిషం తెలియదాయనకు. ఒక పండితుడట! పాఠశాల నెలకొల్పుకోవాలని వచ్చినట్టుగా ఉంది. రాత్రింబవళ్లు ఏదోపుస్తకం ముందువేసుకుని కూర్చుంటాడు; లేకపోతే కుమారునికేదో పాఠం చెబుతూ ఉంటాడు. కుర్రాడుమాత్రం భలే అందమైనవాడు సుమీ. బంగారంలా ఉన్నాడు"—అని స్త్రీలు తమలోతాము చెప్పుకుంటూ ఉండేవారు.

ఆ జమీందారు యింట్లో ఒక నడివయసు వితంతువు ఉంది. ఆమెపేరు యోగమాయ. ఆయింట్లోనే చిన్నప్పుడామె పెండ్లి బహువైభవంగా జరిగింది. అప్పుడామె మామగారు ఆజమీకి ప్రధానభాగస్థుడు. ఆమె పెళ్ళి అయిన కొద్దిరోజులకే ఆయన మరణించాడు. తరువాత ఆమె భర్తకూడా చనిపోయాడు. ఆపిమ్మట ఆ జమీకూడా మరొక భాగస్తునికి దఖలుపడిపోయింది. పాపం నాటినించీకూడా యోగమాయ అత్తగారింట్లోనే దుర్భరవైధవ్యాన్ని అనుభవిస్తూ దాసిలా కాలక్షేపం చేస్తున్నది. రెండుపూటలా అన్నమైతే వేస్తున్నారు; కాని తానందరికీ అవమానభాజనమై పోయింది. ఆకూడు ఆమెకు విషతుల్యంగా ఉంటోంది. ఎవరేమన్నా సహించి ఊరుకోవలసిందే. ఎవరే పని చేయమంటే అదిచేసి తీరవలసిందే. నీళ్ళు తీసుకు వస్తుంది, అంట్లుతోము తుంది; ఇళ్ళుఊడుస్తుంది; చాకిరీఅంతా ఆమె చేయవలసిందే. ఇలా ముప్పయి సంవత్సరాలనించీ ఆమె వైధవ్య దుఃఖం వెళ్లబోస్తున్నది. చాలవరకు చిక్కిపోయింది. కాని ముఖలావణ్యంలో మార్పేమీ రాలేదు. నేత్రాలు శాంత భావ సూచకములై శోభాయమానములుగానే ఉన్నవి. సర్వాంగములూ కులీనతను చాటుతునే ఉన్నవి.

రమానాథ్ జమీందారింటికి వచ్చిననాడే ఆమె అతని దర్శనానికి వెళ్ళింది. అతని ఉన్నతమూర్తిని, దయాస్వభావాన్ని, శాంతిబుద్ధిని చూచింది. ఆయన కుమారుని తేజోవంతమైన ముఖబింబాన్నికూడా చూచింది. ఆమెలో అప్పుడు మమత ఉత్పన్నమైంది. తానేస్వయంగా అతని ఇల్లు ఊడ్చింది.; నీళ్ళు తెచ్చింది; వలసిన వస్తుసామగ్రియావత్తూ సమకూర్చిపెట్టింది. ఉపాధ్యాయుడా చిక్కియున్న దీనవితంతువును చూచి ఆమె అవస్థకు చాల విచారించాడు. "దేవి! నువు చాల దయామతివి. దరిద్రులయెడ నీహృదయం నవనీతం; నువు నాకు చాల సాయంచేశావు ఇవాళ; భగవంతుడు నీకు మేలు చేకూర్చుగాక! ఈజీవితంలో నువు చాలకష్టాలు అనుభవించావు. ఇక త్వరలోనే నీకష్టాలు ఈడేరగలవు. ఈచీకటి అంతరించిన నీసుఖ సూర్యోదయం కానున్నది"—అన్నాడు.

నాటినుంచీ యోగమాయ ఉపాధ్యాయుని సేవాశుశ్రూషలలో నిమగ్న మయింది. ఆయనకు వంట యేర్పాట్లన్నీ ఆమే చేస్తున్నది. వంటమాత్రం ఉపాధ్యాయుడే స్వయంగా చేసుకుంటాడు. రాత్రిళ్లు తమ కంబళ్లే పరచుకుని తండ్రికొడుకులు పడుకుంటారు. మంచాలు వేసుకోరు. ఇతర్ల పరుపులు అడిగి తెచ్చుకోరు.

14

కొలదిరోజులలోనే రమానాథ్‌కు సనాతనపురంలోనేగాక చుట్టుపట్ల గ్రామాల్లోకూడా మంచిపేరు వచ్చింది. ఆయన యోగి, సన్యాసి కాదు; తంత్రవిద్య లాయన ఎరగడు. జ్యోతిష్కుడూ కాదు. కాని హిందూశాస్త్రాలలో ఆయనకు మంచి ప్రవేశం ఉంది; ఉత్సాహంగా విద్యార్థులకు పాఠాలు చెబుతాడు; శాస్త్రవిషయాలను వ్యాఖ్యానించటంలో బృహస్పతితో సమాన పండితుడు. ఉదయాన్నే ఆయన స్నానంచేసి వేదపారాయణచేస్తూఉంటే నీళ్ళకువచ్చిన స్త్రీలు బిందెలు దించుకుని ఆయన్ను ఒక దేవతామూర్తిగా భావించి, నమస్కరించి వెళ్ళిపోతారు. మధ్యాహ్నం రెండుగంటలప్పుడు చెట్టునీడన కూర్చుని ఆయన తన శిష్యులకు వేదవేదాంతన్యాయశాస్త్రములను బోధిస్తోంటే స్కూలుపిల్లలు తమతమ పాఠాలు మరచిపోయి అక్కడే ఆయన వ్యాఖ్యానాన్ని వింటూ కూచుంటారు. సాయంత్రమప్పుడు రామా

యణమో, మహాభారతమో పురాణం చెబుతాడు; ఊళ్ళో వృద్ధులంతా వచ్చి అతని వాగమృతధారలు గ్రోలుతూ సార్థకజన్ములైనట్లు భావించుకుంటారు.

ఊళ్ళో ప్రజలేకాదు, చుట్టుపట్టు గ్రామాల ప్రజలుకూడా ఆయన దర్శనార్థం వస్తూంటారు. ప్రతిసాయంత్రమూ ధర్మపురంనించి హేమచంద్రుడు వస్తూంటాడు. ఒకనాడు హేమచంద్రుడు శివచంద్రునికూడా వెంటబెట్టుకు వచ్చాడు.

ఉపాధ్యాయుడు తన యింటిముందున్న చెట్టుక్రింద కంబళి పరచుకుని కూచున్నాడు. శిష్యులు, మిత్రులు చాలమంది చుట్టూ ఆసీనులై ఉన్నారు. మొదట ఆయన ఒకటి రెండు వేదమంత్రాలు గానంచేశాడు. గానం తెలిసిన శిష్యులుకూడా కొందరు ఆయనతో కలిసి చదివినారు. ఆమధురశబ్దం గ్రామమంతా వ్యాపించింది. తల్లి ఒడిలో నిద్రాముద్రితుడైన పసివాడుకూడా ఆ సంగీతం విని మందహాసముఖుడైనాడు.

ఆతరువాత ఆయన వేదాంత చర్చ ఆరంభించాడు. వేదాంత సారమంతా ఆయన కాశీలో అభ్యసించాడు. బ్రహ్మపదార్థముయొక్క అచింత్యస్వరూపాన్నీ, తత్వాన్నీ గ్రహించుకో గలిగాడు. ఉపనిషత్తుల అర్థాన్ని అభ్యసించాడు. ఆ విషయాలన్నీ ఇప్పుడు వ్యాఖ్యానింప సాగినాడు. సత్యకామోపాఖ్యానము, నాచికేతోపాఖ్యానమూ, మైత్రేయీఉపాఖ్యానమూ మొదలైన వాటి అంతర్భావాలను విశదీకరిస్తూంటే రాత్రి చాలా పొద్దుపోయింది. శ్రోతలాయన అమృతవాక్యాలను ఆస్వాదిస్తూ అలాగేకూచుని ఉండిపోయారు. ఆయన అమృతవాణి అందరిహృదయాలనూ పవిత్రభావాలతో ధర్మజిజ్ఞాసతో నింపినది.

ఉపనిషత్ప్రతిపాదితపరబ్రహ్మస్తోత్రముతో సమావేశము ముగిసింది. శ్రోతలు ఉపాధ్యాయునికి వందనంచెప్పి వెళ్ళిపోయారు.

శివచంద్రుడు చాల సేపటినుంచీ మౌనంగా కూచుని విన్నాడు. అందరూ వెళ్ళిపోయిన తరువాత అతడు రమానాథ్‌కు నమస్కరించి—"గురుదేవా! ఇవాళ మీవద్ద నేనభ్యసించిన తత్వంనాకు నాతండ్రికూడా బోధించలేదు. కాలేజీలలోకూడా ఎవరూ చెప్పలేదు. మనదేశంలో ఇంత విద్య, ఇటువంటి శిక్షణవిధానం ఉండికూడా మనం విదేశశాస్త్రాభ్యాసనం కోసమే పరుగులు పెడుతున్నాం! మీరింకా ఇక్కడ కొన్నాళ్ళు ఉండి, మీ సదుపదేశాలతో మమ్మల్ని ఉత్సాహితులనుచేసి, మమ్మల్ని ఆవరించిన అవిద్యాంధకారాన్ని

పటాపంచలుచేసి నిజమైన సనాతనధర్మాన్ని ప్రకాశితం చేయండి. పెద్ద తోవను బట్టి మ్రియమాణమైయున్న యీజాతిని మీరు ఉద్ధరించవలె"— అన్నాడు.

ఆ యువకుని ఉత్సాహం చూచి ఉపాధ్యాయుని నేత్రాలు ఆనందాశ్రుభరితములైనవి. ఆయన శివచంద్రుని చేతిని అందిపుచ్చుకుని అన్నాడు— "శివబాబూ! నీవు నన్ను ఎరగవు; నేను నిన్ను ఎరుగుదును. నీ వొనర్చిన ధర్మబద్ధమైన కార్యంకూడా నాకు తెలుసు. నీ ఉత్సాహోద్యోగాలు ప్రశంసనీయములు. నీవంటి ఉపకారపరాయణులు ఉండటంవల్లనే దేశానికి శ్రేయస్సు."

అలా పలికి ఉపాధ్యాయుడు హేమచంద్రుని, శివచంద్రుని తన యింటిలోనికి తీసుకుపోయాడు. లోపల యోగమాయ రొట్టెలు చేస్తూవుంది. నూతన వ్యక్తులను చూడగానే ఆమె వెళ్ళిపోయింది. ఉపాధ్యాయుడామెతో— "దేవి! నువ్వు తొలగిపోనక్కర్లేదు. ఈ హేమబాబు, శివబాబు నా తమ్ముళ్ళ వంటివాళ్ళే. ఇవాళ ఇక్కడే మనతో భోజనంచేస్తారు. మా ముగ్గురికీ పీటలు వెయ్యి"—అన్నాడు.

15

"ఇవాళ మీరు వ్యాఖ్యానించిన శాస్త్ర విషయాలు విన్నతరువాత నాహృదయంలో ఒక కొత్త ఆశ సందడి చేస్తోంది. ఈదేశంలో ఈ కొత్త విజ్ఞానం ఎప్పుడు వ్యాపిస్తుందో కదా!"—అన్నాడు శివచంద్రుడు.

"శివబాబూ! ఇది కొత్త విజ్ఞానమేమీ కాదు. మనవేదాలు శాస్త్రాలు ఎంత పురాతనములో ఈవిజ్ఞానముకూడా అంత పురాతనమైనదే. ఈ కాలంలో సాధారణ ప్రజలంతా ఈవిజ్ఞానాన్ని మరచిపోయారు, కుమార్గాన పడ్డారు. ఎప్పుడైనా నువ్వు కాశీవెడితే అక్కడ విశ్వేశ్వరాలయంలో ఇప్పటికీ వేద పాఠాలు జరుగుతూ ఉండటం చూడగలవు. అవి విన్నమాత్రాన పాపాలు నశిస్తాయి, ధర్మజ్ఞానోదయం కలుగుతుంది."— అన్నాడు రమానాథ్.

"నేనెప్పుడూ కాశీ వెళ్ళలేదు. కాని అక్కడ వేదవేదాంగాల చర్చ సదా సాగుతూ ఉంటుందని విన్నాను. శాస్త్రముల తత్వం తెలుసుకోవాలని

ఉత్సాహపడేవారిసంఖ్య చాల తక్కువ ఈరోజుల్లో. మీరే చెప్పండి;- శాస్త్రమర్మాలు తెలిసినవాళ్ళు మనదేశంలో ఎంతమంది ఉంటారు?"

"ఔను, తక్కువే. అందుచేతనే మన ప్రాచీనఆచారాలు, నీతి, ధర్మం—అంతా తారుమారైపోయింది. నీకు దేశదేశాలచరిత్ర తెలుసునుకదా! మూర్ఖులు, అజ్ఞానులు అధికంగా ఉన్న దేశంలో ధర్మం భ్రష్టమై పోతుందని నీకు తెలియదా? జ్ఞానవికాసం కలిగిననాడు తిరిగి ధర్మోద్ధారణ జరుగుతుంది"

"ప్రపంచంలో అలాంటి ఘటనలు చాలపర్యాయాలు జరిగినవి. కాని మన దేశంలో మళ్ళీ మంచిమార్పు వస్తుందా ఎప్పటికైనా? మన శాస్త్రవిజ్ఞానాన్ని మళ్ళీ ఎవరు ప్రచారంచేస్తారు? శాస్త్రాలు చదువుకున్నవారు, మళ్ళీ వాటిని ఇతరులకు బోధించగలవారు స్వార్థపరత్వంవల్ల అసలు తత్వం బయటపెట్టకండా ఉన్నారు. ఇటువంటప్పుడు ఈ మన హతభాగ్యదేశంలో శాస్త్రవిజ్ఞాన ప్రచారం జరగటం ఎలాగ?"_ అన్నాడు శివచంద్రుడు.

"శాస్త్రజ్ఞుడు స్వార్థపరు డెన్నడూ కాజాలడు. తత్వం ఇతరులకు చెప్పకుండా దాచుకోవాలని కోరడు. శాస్త్రవేత్త రామమోహనరాయ్ ఉపనిషత్తులను అనువదించి మనకిచ్చి పోయాడు. విద్యావిశారదుడు పండిత ఈశ్వరచంద్రుడు సముద్రతుల్యములగు శాస్త్రములను మథించి, సంఘసంస్కరణకు తన జీవితాన్ని వినియోగించాడు. కలకత్తావాసి, విద్వద్వరుడు బంకించంద్రుడు మహాభారత పుణ్యకథను రచించాడు. అటువంటి అసాధారణ పండితవరులమాట అటుంచు, సమీచీనశాస్త్రవిజ్ఞానప్రచారము ప్రతిశాస్త్రజ్ఞునకు అవశ్యకర్తవ్యం. తద్విషయమై చేతనైనంత చేసితీరాలి. 'శాస్త్రవిజ్ఞానం ఎవరు ప్రచారంచేస్తారు?' అని అడిగావుకదూ! హేమబాబు ప్రచారంచేస్తాడు; నీవు ప్రచారంచేస్తావు; నేను చేస్తాను. ప్రతి దేశభక్తుడూ చేస్తాడు. ఇలా నెమ్మదిగా ప్రచారం ఔతుంది; అజ్ఞానం దూరీకృతమౌతుంది. యుద్ధసమయంలో సేనాపతి 'విజయం ఎవరు ఆర్జిస్తారు?' అని అడుగుతాడా? తమ్ముడూ, సాహసించి ముందుకు నడు. దీక్షవహించి విచలితుడవు కావద్దు. అవశ్యం విజయం నీదే. ఇందుకు రాజుతో మనకు పనిలేదు. ఇందులో రాజపురుషుల అధికారానికి తావులేదు. హిందువులలో సనాతనధర్మప్రచారం హిందువులే చేసుకోవాలి"

"బాగా చెప్పారు. కాని ఈ యుగంలో మీవంటి ఎంతమంది ముందుకు రాగలరు? శాస్త్రవేత్తలు ఏ కొద్దిమందో మాత్రం నిజమైన బ్రాహ్మణుడు ఎలా వుండాలో శాసించారు; శాస్త్రవిజ్ఞానాన్ని ప్రచారం చేశారు; హిందూజాతి

ఐక్యతకూ, ఉన్నతికీ పాటుపడ్డారు. అంతేగాని మిగతావారంతా తమ శాస్త్ర జ్ఞానాన్ని స్వార్థపరులై ఇనుపపెట్టెల్లో తాళంవేసుకున్నారు; తమ ప్రభుత్వం నిలబెట్టుకునేందుకు హిందూజాతిని అవనతము, విభిన్నము చేయటానికి ప్రయత్నించారుకూడా"—అన్నాడు శివచంద్రుడు.

"శివబాబూ! నువ్వు సుశిక్షితుడవు. ఇతిహాసం చదివినవాడివి. స్వార్థపరుల ప్రయత్నాలు వారి జీవితంతోనే అంతరించిపోతాయనీ, నిస్వార్థుల యత్నాలు క్రమశః ఫలవంతము లౌతాయనీ నీకు తెలియదా? స్వార్థరహితుడైన బుద్ధదేవుని ఉద్యమఫలితం ఈనాటికీ ప్రపంచంలో దేదీప్యమానంగా వెలుగుతున్నదికాదా? యూరప్‌లో నిస్వార్థమైన లూథర్ కృషి ఫలవంతము కాలేదా? ఎంతమంది ఫాదర్‌లు ఆయనతో విరోధించలేదు? వారంతా ఊరుపేరు లేకుండా పోలేదా? చిన్నచిన్న శలభాలగుంపువలె స్వార్థపరుల యత్నాలు మహాకాలదీపశిఖలో విలీనమైపోక తప్పదు. రామమోహన్, ఈశ్వరచంద్ర; బంకించంద్ర మున్నగు నిస్వార్థశీలుల కృషి ఫలిస్తుంది; హిందూజాతి ఉన్నతి చెందుతుంది; హిందూశాస్త్రశిక్షణవల్ల జ్ఞానోదయంఔతుంది."

"శాస్త్రశిక్షణవల్ల హిందూజాతికి జ్ఞానం ప్రాప్తిస్తుందంటారా? అదేనా మీ అభిప్రాయం?"—శివచంద్రుడు అడిగాడు.

"ఔను, ప్రతి హిందువుకూ శాస్త్రశిక్షణ పొందగల అధికారం ఉంది. హిందువులంతా శాస్త్రాభ్యసనం చెయ్యాలి. అంతకన్నా జాతి ఉన్నతికి ఉపాయాంతరం లేదు. పూర్వం క్షత్రియులకు, వైశ్యులకు - అందరికీ శాస్త్రశిక్షణకు సమానాధికారం ఉండేది. ఈనాడట్టి అధికారంలేక క్షత్రియులు, వైశ్యులు తమ కర్తవ్యాన్ని మరచిపోయారు. శూద్రుడంటే అనార్యుడని శాస్త్రాలు చెబుతున్నాయి. నువ్వు అనార్యుడవే అయితే, మేము ఆర్యుల మెలాఅయినాము? నువ్వు ఆర్యుడవే అయితే, ద్విజుడవేఅయితేనీ పైతృకధనమైన నీ ఆర్యశాస్త్రాలను ఎవరు లాక్కుపోగలరు?"

"అయితే ఇంతకాలంనించీ బ్రాహ్మణులే ఈ శాస్త్రవిజ్ఞానాన్ని ఎందుకు గుత్తకొని యున్నారు?" అని అడిగాడు శివబాబు.

"క్షత్రియులు, వైశ్యులు తమ తాతలనాటి యాస్తిని విస్మరించారు. ఆ సంచితధనాన్ని బ్రాహ్మణులు ఇన్నాళ్ళనించీ కాపాడినారు. మిగిలినవాళ్ళంతా నిద్రపోతోంటే బ్రాహ్మణుడు మేలుకునివుండి శాస్త్రధనాన్ని కాపాడినాడు. మిగిలినవారంతా వేదవేదాంగాలను మరచిపోగా బ్రాహ్మణుడు వాటిని కంఠస్థము చేసుకుని, ఎన్ని వడిదుడుకులు వచ్చినా నేటివరకూ

రక్షించగలిగినాడు. భారతవర్షంలో జ్ఞానదీపం ఆరిపోయినప్పుడు, అవిద్యాంధకారం ఆవరించినప్పుడు — ఆ దీపం బ్రాహ్మణుని హృదయంలో వెలుగుతూ వచ్చింది. ఆర్యావర్తంలో ఆర్యులంతా తమ ఆర్యధర్మాన్ని, నీతిరీతులను విస్మరించినప్పుడు బ్రాహ్మణజాతిలో అవి జీవించివున్నాయి. ఇన్నాళ్ళకు మీ అందరి నేత్రాలూ తెరువబడ్డాయినవి. మీ పైతృకధనాన్ని వెదకబోవ నున్ముఖులైనారు. ఇంకేం, ముందుకురండి, దాన్ని స్వీకరించండి. అనార్యులకు, ఇతరజాతులకుకూడా ఈ పవిత్ర హిందూధర్మాన్ని, సభ్యతను పంచిపెట్టి వారినీ ఉన్నతికి తీసుకురండి.”

“మీ ఉదారవాక్యాలు విని నా హృదయం ఆనందభరితమైంది. భారత శ్రేయోభిలాషులు మీరు. మీ ఉద్యమం ఫలించవలె. హిందువులంతా ఏకమై ఒకే ఆచార్యుని యాజమాన్యంక్రింద ఒకేదేవుని ఆరాధిస్తూ సంఘీభావముతో ఉండాలి. అప్పుడు మా ధైర్యసాహసాలు ఇనుమడిస్తాయి. స్వామీ! మీ రీ అపూర్వమంత్రాన్ని ఎక్కడ నేర్చుకున్నారు? మీ కెవరు నేర్పారు. చాల రోజులనించీ మీ యశస్సును గురించి వింటున్నాను. ఇవాళ మీ ఆశయాన్ని తెలుసుకుని ఆశ్చర్యాన్వితుడనైనాను. మీ జీవితవృత్తాంతంకూడా తెలుసుకోవాలని నాకు ఆతృతగావుంది”—అన్నాడు శివబాబు.

“నా జీవితవృత్తాంతంలో విశేష మేమీలేదు. అయినా భోజనాలయాక చెబుతాను.”

యోగమాయ ముగ్గురికీ పీటలువేసి, మంచినీళ్ళు పెట్టింది. దయానాథ్ వంటచేసి ముగ్గురికీ వడ్డించాడు. అది షడ్రసోపేతమైన రాజభోజన మేమీ కాదు. మామూలు భోజనమే. ముగ్గురి భోజనాలు అయినవి. చివరకు తండ్రి విస్తరిలో తానుకూడా వడ్డించుకుని దయానాథ్ అన్నం తిన్నాడు. చదువుకోటానికి తన గదిలోకి వెళ్ళాడు.

16

రమానాథ్ తన జీవితవృత్తాంతం ఈ విధంగా చెప్ప నారంభించాడు.

నేను ధనవంతులయింట్లోనే పుట్టాను. కాని పదొమ్మిదేళ్ళప్రాయాన ఒక విషమపరిస్థితిలో చిక్కుకుని తీర్థయాత్రలకు వెళ్ళాను. అనేకతీర్థాలు

సేవించి చివరకు కాశీకి వచ్చాను. వేదశాస్త్రాలు అభ్యసిస్తూ అక్కడ చాలా కాలం ఉన్నాను.

కాశీలో అనేకమంది వేదపండితులు ఉన్నారు. అందరిలోనూ రాం గురుప్రసాదుగారు అగ్రేసరులు. వేదాలు చదవటం, శిష్యులకు పాఠం చెప్పటం ఆయన ప్రధానకర్మ. అందుచేత దూరదేశాలనుంచీకూడా, ద్రావిడ - మహారాష్ట్ర - రసపుత్ర - కాశ్మీర ప్రాంతాలనుంచీ అనేకమంది వేదాధ్యయనంకోసం ఆయన దగ్గరకు వచ్చేవారు. ఆయన నన్నుకూడా తన శిష్యపరమాణువుగా అంగీకరించారు. నా సద్గుణసంపత్తిచేత కాదు, ఆయనగారి అనుగ్రహంవల్లనే నాకా భాగ్యం లభించింది.

తొమ్మిది సంవత్సరాలు నేనాయనకడ వేదవిద్య అభ్యసించాను. ఆరోజుల్లోనే కాశీలోని ధనాఢ్యులైన వణిక్పుంగవులతో నాకు పరిచయం కలిగింది. పేద విద్యార్థినని వారు నాపై దయ చూపించేవారు. నన్నెరిగిన వారందరూ నాపై వాత్సల్యమే ప్రదర్శించారు.

పంజాబ్ నివాసియగు కృపాలసింహుడను నాతడు సకుటుంబంగా కాశీయాత్ర వచ్చి కొన్నాళ్లు ఉన్నాడు. ఆయన నన్ను తన బిడ్డలా చూచుకున్నాడు. విద్యార్థి అవసరాలు బహుకొద్ది. ఆయన నా అవసరాలను గుర్తించి కాదు, తన సహజ దాక్షిణ్యబుద్ధివల్లనే నన్ను చేరదీశాడు.

నాకు వలసినవన్నీ ఇస్తూండేవాడు. ఆయన భార్యకూడా నన్ను తన కొడుకులా చూచేది. నేను ఆమెను 'అమ్మా' అని పిల్చేవాణ్ణి. ఆమె కూతురుకు నా మీద అత్యంత ప్రేమ. ఆ పిల్ల ఒక్కతే వారి సంతానం.

కృపాలసింహుడు తన ఏకమాత్ర దుహితను దిగవిడచి పరలోకగతుడైనాడు. అప్పటికి నా విద్య పూర్తి అయింది. ఒక స్వతంత్ర పాఠశాలను స్థాపించాను. చాలమంది విద్యార్థులు సమకూడినారు. కాశీలో కృపాలసింహునికి ఆత్మీయులెవరూ లేరు. ఆయన భార్య వితంతువు; నా మఠంలోనే వచ్చి ఉంటోంది. ఆమెవద్దవున్న ధనమంతా నాకు ఒప్పజెప్పింది. ఇలా ఒక సంవత్సరం గడిచింది.

కృపాలసింహుని కూతురు నన్ను అత్యంతం ప్రేమించసాగింది. రోజు రోజుకూ ఆమె ప్రేమ వర్ధమానమౌతోంది. ఆమె నిరాశ్రయస్థితి, శాంత మూర్తి చూచి నాకుకూడా ఆమెపై అనురాగం ఉత్పన్నమైంది. క్రమశః ఆమె యౌవనవతి అయింది. అప్పుడిక నా మనోభావాన్ని దాచియుంచుకో

లేకపోయాను. సులక్షణసమన్వితమైన ఆ లావణ్యమూర్తిని వివాహం చేసుకుంటానని ప్రస్తావించాను. నాకు అప్పటికి ఇరవైయెనిమిదేళ్ళు. ఆ పిల్లకు పదమూడేళ్ళు."

ఉపాధ్యాయుడు కాసేపు మౌనంగా ఉన్నాడు. "మీరు బ్రాహ్మణులైవుండి క్షత్రియబాలికను వివాహమాడేందుకు ఎలా ఉద్యుక్తులైనారు?"—అని శివచంద్రుడు ప్రశ్నించాడు.

"అది మన ప్రాచీనశాస్త్రసాంప్రదాయాలకు విరుద్ధంకాదు. అది నీతి విరుద్ధమైన పనియని మీ అభిప్రాయమా?"

"లేదుస్వామీ! నేను అలా అనుకోటంలేదు. నామటుకు నేను పితంతు వివాహం చేసుకున్నాను. మీకు తెలియదు కామాలు!"

"తెలియకేం? బాగా ఎరుగుదును. మీ అమ్మగారిని అడుగు; అసలు నీ వివాహానికి అనుమతించింది నేనే. అప్పుడు నేను కాశీనించి యీ ప్రాంతాలకు వచ్చిపోతూ ఉండేవాడిని. మీ అందరి వృత్తాంతమూ ఏకొద్దిగానో ఎరుగుదును."

శివచంద్రుడు ఆశ్చర్యపోయాడు. ఉపాధ్యాయుడు తిరిగి తన వృత్తాంతం చెప్పసాగినాడు—

కృపాలసింహుని భార్య నేనొక పెద్ద ధర్మపరాయణుడననీ, విద్వాంసుడననీ, అనుకుంటుంది. నేను తన కూతుర్ని పెళ్ళిచేసుకుంటాననీ, అది ధర్మసమ్మతమేననీ మాటిమాటికీ ప్రస్తావించటంవల్ల ఆమె చివరకు అంగీకరించింది. మా వివాహాన్ని ఆటంకపరిచేందుకు ఆమె జ్ఞాతు లెవరూ కాశీలో లేరు. నా బంధుమిత్రులుమాత్రం నన్ను చాల మరలించటానికి ప్రయత్నించారు. నా పాఠశాల విద్యార్థిశూన్యమైపోయింది. చివరకు నేను నా భార్యను, అత్తగారినీ తీసుకుని పారిపోవలసివచ్చింది. కాని నేను చేసినది అనుచితమనిగాని, శాస్త్రవిరుద్ధమనిగాని నాకు స్ఫురించటంలేదు. ఈ విషయంలో హేమబాబు అభిప్రాయమేమో తెలుసుకోవాలని నాకు కోర్కిగా ఉంది."

"నిరాశ్రయురాలైన ఆ క్షత్రియబాలికను వివాహం చేసుకోటంలో మీ దాక్షిణ్యబుద్ధి, పురుషార్థము, ధర్మప్రియత వెల్లడిఔతున్నాయి" —అన్నాడు హేమచంద్రుడు.

“మహారాత్ర సచ్చరిత్రులను, అన్యమూర్తులకు అక్షేత్రోస్తుంది. సుమిత్ర అనాథగా, దరిద్రావస్థలో ఉన్నప్పుడు నువ్వు ఆమెను వివాహమాడి నీ ఔదార్యాన్ని చూపించావు. సుమిత్రను అడుగు: చిన్నప్పుడామె చెయిచూచి రహమాన్ ఆమె భవిష్యత్తును చెప్పాడు”—అన్నాడు ఉపాధ్యాయుడు.

హేమచంద్రుడు ఆశ్చర్యపోయాడు. మళ్ళీ ఉపాధ్యాయుడిలా చెప్ప నారంభించాడు—

“హేమబాబూ! నువ్వు అనాథబాలికను వివాహం చేసుకున్నావు; కాని ఆమె నీ సజాతీయురాలు. కాని నాకులాగ అన్యజాతిబాలికను పెళ్ళి చేసుకోవడం నీకు ఎక్కువగా కనిపించదా?”

“కనిపించదు”

“కుటుంబంలో ఎవరైనా వర్ణాంతర వివాహం చేసుకుంటే నువ్వు వారిని నిందిస్తావా?”

“ఉహూఁ. నిందించను”

“పోనీ, నువ్వే స్వయంగా అటువంటి పని చేయడానికి సంకోచించవా? కొంత వ్యవధిగా, సులక్షణవంతురాలైన నీ కూతురు సుశీలను సద్గుణసంపన్నుడైన అన్యజాతి వరుడికిచ్చి వివాహం చెయ్యడానికి నువ్వు వెనుకాడవా?”

ఆ ప్రశ్నకు హేమచంద్రుడు నిశ్చేష్టుడైనాడు. “వరుడు యోగ్యుడైతే నాకేమీ సంకోచం ఉండదు”—అన్నాడు హేమచంద్రుడు.

“నువ్వు ఇప్పుడింకా ఆలోచించనక్కరలేదు. నీ సుశీలను మా అబ్బాయికి ఇవ్వ వలసిందని నేను నిన్నేమీ కోరటంలేదు. కేవలం నీ మనస్సు తెలుసుకోవటానికి అలా అడిగాను”—అన్నాడు రహమాన్ నవ్వుతూ.

కాసేపు ఇద్దరూ నిశ్శబ్దంగా ఉన్నారు. చివరకు హేమచంద్రుడు అడిగాడు—“తరువాత మీ జీవితవృత్తాంతం వినాలని మాకు చాలఉత్సాహంగా ఉంది. మీ అత్తగారు, భార్య ఇప్పుడెక్కడ ఉన్నారు?”

రహమాన్ ఒక దీర్ఘనిశ్వాసం విడిచాడు. “నా కథ చాలవరకు ముగిసినట్టే. నా పెళ్ళి అయిన రెండుసంవత్సరాలకు మనుమని చూడకుండా మా అత్త పరలోకం వెళ్ళింది. తరువాత నేను నా భార్యతో, కొడుకుతో పదిహేను సంవత్సరాలు మధురలో ఉన్నాను. చాల సుఖంగానే గడిచాయి మాకు రోజులక్కడ. ప్రతిరోజూ పవిత్ర యమునానదిలో ఉదయాన్నే

స్నానం చేసి, మహామంత్రమైన గాయత్రీమంత్రం జపించి, సూర్యారాధన చేసుకునేవాణ్ణి. సాయంత్రం యమునానది సైకతం మీద శిష్యులకు ఉపనిషత్తులు పాఠం చెబుతూ కూచునేవాణ్ణి. నా కుమారునికి ఇంటిపట్టున సంస్కృతం చెప్పాను; స్కూలుకు పంపించి ఇంగ్లీషు నేర్పించాను. ప్రేమమయియైన భార్యామణితో నా చిన్న గదికుటీరంలోనే స్వర్గసుఖాలు చవిచూచాను. చివరకు ఆమె నన్ను పోయినప్పటినుంచీ నామనస్సు విరక్తి చెందింది. పుత్రుణ్ణి వెంటబెట్టుకొని దేశ దేశాలూ తిరుగుతున్నాను. ఎక్కడా నామనస్సుకు విశ్రాంతి చిక్కడం లేదు."

రమానాథ్ నేత్రాలు అశ్రువులను చిలికాయి. హేమచంద్ర ఇతర మిత్రులు ఆయన్ను వీడ్కొని యింటికి వెళ్ళారు.

17

శాస్త్ర విషయాలనుగురించి రమానాథ్ ప్రచారం చేస్తున్న నూతన వ్యాఖ్యానాల విషయమై ప్రజలు తలాఒకరీతిని తమ అభిప్రాయాలను వెల్లడించారు. పండితులాతని పాండిత్యాన్ని ప్రశంసించారు. నామమాత్రపండితమ్మన్యులుమాత్రం అతన్ని దూషించారు. ఇతర్లెవరో ఉపకారం చేస్తూ ఆదరించేవారు అతనికి సహాయం చేశారు. పరదూషణమే ఉద్యోగంగా గలవారు అతన్ని నిందిస్తూ తిరిగారు ఊళ్ళో. శాస్త్ర శిక్షణద్వారా ప్రజలను మేలుకొల్పి, ధర్మోద్భవం చేసి, జాతి పునరుద్ధరణమును కాంక్షించేవారు అతనియెడ సహానుభూతి ప్రకటించారు.

మొత్తంమీద దుర్మార్గులు చాలమంది ఆయనపై అనేకనిందలు ఆరోపించసాగినారు. ఆయన శాస్త్రప్రచారం సాగకుండా కూడా చేయడానికి ఉద్యుక్తులైనారు. ఆనాడు హేమచంద్ర శిష్యబృందంతో ఉపాధ్యాయుడు కావించిన ప్రసంగాన్ని యావత్తూ ఎవరోగాని మొత్తంమీద చాటునించి విన్నారు. ఈ ఉపాధ్యాయుడు అన్యజాతి బాలికను వివాహంచేసుకుని స్వజాతి భ్రష్టుడైనాడు. సనాతనపురవాసుల సర్వనాశనానికే ఇక్కడకు వచ్చి చేరాడు. సోమబాబు కూతుర్ని తన కోడల్ని చేసుకుంటాడట!— అని ఇలా యావత్తు సమాచారమూ చుట్టుపట్టు గ్రామాల్లో తెల్లవారేసరికల్లా వ్యాపించింది — ఇల్లు తగులబడుతోంటే అగ్నికాంతులు ఆకాశమంతా అలుముకున్నట్లు ప్రతియింటా అతని లోకనిషిద్ధ వ్యవహారం గురించి వార్తలు ఆరంభమైనాయి.

సాధారణ బ్రాహ్మణులంతా 'ఈయన పట్టి కపటి, అధర్మపరుడు' అని యిష్టం వచ్చినట్టు ఆడిపోస్తున్నారు. ప్రాచీన సాంప్రదాయపరులు ఆయన మూలాన్న హిందూధర్మం నాశనమై పోతున్నదని ఆక్షేపించారు. తివారీ కుటుంబంలోని స్త్రీలంతా క్షత్రియబాలికా ప్రణయలోలుడని ఆయన్ను ఆక్షేపిస్తూ తమలో తాము నవ్వుకునేవారు. ధర్మపురంలో రామప్రసాద్ ఆ మాట విని — "రోజు రోజుకూ స్త్రీలు మరీ స్వతంత్రులై పోతున్నారు. దాని ఫలితమే ఇది"— అన్నాడు.

సుభద్ర జడవేసుకుంటూ అన్నది—"సుమిత్ర తన ఏకమాత్ర దుహిత సుశీలను పశ్చిమదేశపు బ్రాహ్మణుని కొడుక్కు ఇచ్చి పెళ్ళిచేస్తుందని వింటున్నాను. అ[illegible], ఆయన బ్రాహ్మణుడు కాడు, చండాలుడు. సుమిత్రకు అసలు ధర్మాధర్మ జ్ఞానం ఉంటేగా? ఉంటే తన వితంతుసోదరికి మళ్ళీ పెళ్ళెందుకు చేస్తుంది?"

ధే వరిగారి కుమారుడు మోహన్‌లాల్ రహస్యంగా మరొక పెళ్ళికి అన్ని యేర్పాట్లు చేసుకుని కొద్దిరోజుల్లోనే కొత్తభార్యను ఇంటికి తెచ్చుకోవాలని ఆతృతగా ఉన్నాడు. ఈలోగా అతనికి రమానాథ్ వృత్తాంతం తెలియవచ్చింది. దేశక్షేమంకోసం, సంఘాన్ని రక్షించటంకోసం — రమానాథ్‌కు వ్యతిరేకంగా ఒకజట్టును తయారుచేయాలని ఉత్సాహవంతుడై తిరుగుతున్నాడు.

రమానాథ్ వృత్తాంతం చివరకు కామినీకాంతునికికూడా తెలియవచ్చింది. హిందూధర్మరక్షణ బాధ్యత ఆయనకేమీలేదు. అయినా ఊళ్ళో ప్రముఖవ్యక్తికదా! జమీందారాయెను. హిందూసాంప్రదాయపక్షం వహించకపోతే ఎలా? అందుచేత తన నౌకర్లను పిలిచి రమానాథ్‌ను తన ఇల్లు విడిచి వెళ్ళిపోవలసినదిగా చెప్పమని ఆజ్ఞాపించాడు. ఆయన ఉండటంవల్ల ప్రజలు తన్నుకూడా నిందిస్తున్నారనీ, తన పవిత్రవంశానికి అపకీర్తి వస్తున్నదనీ కామినీకాంతు డన్నాడు.

కాని ఆ మాటలు వెళ్ళి తేజశ్శాలియైన రమానాథ్‌తో చెప్పే సాహసం ఎవరికీ లేకపోయింది. ఇంట్లోవాళ్ళంతా తమలోతాము ఏమేమో చాటున గొణుక్కోవటమేగాని ఆయనముందు నిల్చి ఎవరూ ఏమీ పలుకలేక పోతున్నారు. చివరకు ఒక ముసలినౌకరు ఉపాధ్యాయుని దగ్గరకు వెళ్ళి, ఏవేవో సంగతులు ప్రసంగించి ఆఖరుకు తన యజమానిగారి ఆజ్ఞను సంకో

చిస్తూ వెళ్ళిపెట్టాడు. రమానాథ్ ఆ మాటవిని నవ్వాడు. కాని ఇల్లువిడిచి వెళ్ళనేలేదు.

తన యాజ్ఞ తిరస్కృతమైనదని కామినీకాంతునికి ఎక్కడలేని కోపం వచ్చేసింది. నౌకర్లమీద కేకలువేశాడు. దానితో దుర్జయసింహుడు, భద్రసింహుడు మొదలైన హేమాహేమీలంతా లాఠీలు పుచ్చుకుని రమానాథ్ యింటిముందు గుంపుగూడి అల్లరిచేశారు. ఒకడు ఆయన పడుకునే కంబళితీసి అవతల పారేశాడు. మరొకడు యింట్లోవున్న కుండ ఒకటి పగులగొట్టాడు. ఇటువంటి వీరత్వమే చూపించి వారంతా వెళ్ళిపోయారు. రమానాథ్ ఆ కంబళీ తెచ్చుకుని మళ్ళీ ఇంట్లోవేసుకుని పుస్తకం ముందుపెట్టుకుని కూచున్నాడు. దయానాథ్ బజారువెళ్ళి మరొకకుండ కొనుక్కొచ్చాడు.

ఆ సాయంత్రం యోగమాయ చాల విచారంగావుంది. ఈ జీవితంలో ఆమెతో మధురంగా సంభాషించిన వ్యక్తి ఒక్క రమానాథ్‌తప్ప మరెవరూ లేరు. దయానాథ్ కనిపించినప్పటినించీ ఆ కుర్రవాడిని పుత్రపతు ప్రేమిస్తూ ఉంది. వాళ్ళిద్దరూ ఇక యిక్కడినించి వెళ్ళిపోతున్నారుగదా అని ఆమె చాల విచలిత అయింది.

రమానాథ్ ఆమె మనోభావాన్ని తెలుసుకున్నాడు. "యోగమాయా! నువు చాల విచారంగాఉన్నావు. నిన్ను దుఃఖంలో విడిచిపెట్టి నేను వెళ్ళను. నువ్వు నిశ్చింతగా ఉండు"— అన్నాడు.

"ఇంటి యజమాని ఆజ్ఞ అయింది. రేపు ఆయనగారినౌకర్లు మిమ్మల్ని బలవంతాన వెళ్ళగొడతారు"— అన్నది యోగమాయ.

"ఈయింటి అసలుయజమానురాలివి నువ్వే"

"స్వామీ! ఒకప్పుడు నిజంగానే యజమానురాలిని. కాని ఇప్పుడు నేను పట్టి అనాథను. నిస్సహాయురాలిని. ఆనాటిసంపద నాకిప్పుడేదీ?"

"ఈయిల్లు మీమామగారిది; నీభర్తది. నువ్వే ఈయింటి యజమానురాలివి"

యోగమాయ ఏమీ మాట్లాడలేదు. తన బలహీనములైన రెండుచేతుల్లో ముఖంవాల్చుకుని రోదించింది. ఆమె శరీరం కంపించింది. ఆమె మనస్సులో ఎట్టి అపూర్వభావం ఉదయించిందో తెలియదు. ఏమో చెప్పబోతుంది; కాని చెప్పలేదు. చివరకు సాహసించి అన్నది — "నేను ఆడదాన్ని. ఆ స్త్రీవిషయం నాకేం తెలుసు?"

"నాకు తెలుసు. నేను నీ ఆస్తిని రాబట్టిపెడతాను?"

"కామినీకాంతుని ప్రభావం, ప్రతాపం అడ్డులేనివి. అతనికి ఎదురొడ్డ నా ఆస్తిని ఎలా రక్షించి పెడతారు? నన్నెలా రక్షిస్తారు?"

"దుర్బలులను రక్షించటమే నాధర్మం. ధర్మకార్యానికి భగవంతుని సాయం ఉండి తీరుతుంది."

"అయితే మీయిష్టం వచ్చినట్లు చేయండి. నేను మాత్రం ఆడదాన్ని; మీ ఆశ్రితను. మీరే నాకు దైవం"

"ఏమీ పరవాలేదు. నువ్వు వెళ్ళి కామినీకాంతుని భార్యను నాదగ్గరకు పంపించు, ఉపాధ్యాయుడొకసారి ఆమెతో ఒక విషయమై మాటాడాలను కుంటున్నాడని చెప్పు"

యోగిమాయ వెళ్ళి ఆసంగతి కామినీకాంతుని భార్యతో చెప్పింది. ఆమె పేరు సులోచన. ఆమె మొదట భయపడ్డది. అయినా ఉపాధ్యాయుని కబురుచేసి పిలిపించింది.

"ఒక దరిద్రబ్రాహ్మణ పండితునికి ఈ విశాలభవనంలో మొదట ఆశ్రయమిచ్చి చివరకు వెళ్ళగొట్టటం మీకు భావ్యమేనా?"— అని అడిగాడు రమానాథ్.

"భాగ్యమనే భావించాడు ఆయన"— అన్నది సులోచన.

"ఇంత పెద్ద భవనంలో ఒక్క బీదబ్రాహ్మణుడు ఉండటానికి కాస్త తావులేదా?"

"గదులు చాలానే ఉన్నాయి"

"రోజూ నాకింత భోజనం పెట్టటం మీకు భారమైందా?"

"భారమెందుకూ? అన్నఖానా నిండుగానే ఉంది"

"అయితే ఈ బీదవాణ్ణి ఎందుకూ వెళ్ళగొడుతున్నారు మీరు?

"దానికి వేరే కారణం ఉంది. మీరిక్కడ ఉండటంవల్ల గ్రామప్రజలంతా మమ్మల్ని నిందిస్తున్నారు. మేమంతా దేశాచారం, కులాచారంప్రకారం నడుస్తూన్నవాళ్ళం. మీ ధర్మం అందుకు వ్యతిరేకంగా ఉండటంచేత మావారు అలా ఆజ్ఞాపించారు కాబోలు!"

"ఆచారాన్ని వ్యతిరేకించింది నేనా? మన్ని జీజీయా?"

సులోచన మాట్లాడలేదు. మున్నీబీబీ ఒక మహమ్మదీయవేశ్య. ఆ సంగతి సులోచనకు తెలుసు. సులోచన కన్నీళ్ళు తుడుచుకుంది.

"నావంటి బీదవాణ్ణి సతాయించటంవల్ల ఆయనకు క్షేమమా?"

"నేనూ అలానే అన్నాను. కాని ఆయన నామాట లక్ష్యపెట్టలేదు"

"బీదవారిమీద కాఠిన్యంగా ప్రవర్తించటం క్షేమకరం కాదని మరొకసారి ఆయనకు చెప్పండి."

"చెప్పాను; లాభంలేదు."

"అయితే ఒక్కసంగతి అడుగండి ఆయనగార్ని: కమలాకాంతుడనే జమీందార్ భాగస్థుడొకడు ఈయింట్లో పూర్వం ఉండేవాడు. ఈ జమీందారుగారు అతన్ని ఏంచేశారో యేం?"

సులోచన భయకంపిత అయింది. ఆప్రశ్నకేమీ జవాబు చెప్పలేకపోయింది.

"మీరతన్ని చూచారా?"

"చూచాను. అప్పుడే నాకు పెళ్ళి అయింది. కొత్తగా కాపురానికి వచ్చిన రోజులు"

"అతనేమైనాడు? మీకు తెలుసునా?"

"చాల రోజులైంది, చనిపోయాడు."

"అతను ఎలాచనిపోయాడో మీకు తెలుసునా?"

సులోచన మళ్ళీ వణికింది.

"అతను ఎలాచనిపోయాడో మీరు వినేఉంటారు"

"చనిపోయిన వాణ్ణిగురించి చర్చించి యేమిలాభం?"

"కనుక బీదవాణ్ణి కష్టపెట్టటంవల్ల యేమీహితం ఉండదని ఆయనతో చెప్పండి. పాపం పెరిగిపోయినతరువాత పశ్చాత్తాపపడవలసి వస్తుంది."

ఈసంభాషణఅంతా యోగమాయ ఒకమూలనిల్చుని విన్నది. ఆరాత్రి దివానాన్ భోజనసమయమప్పుడు ఆమెరాలేదు. ఆరాత్రప్పుడు దివానాన్ నిద్రలేచి చూచాడు. తన తలగడవద్ద యోగమాయ కూచుని పాపం కన్నీళ్ళు కారుస్తోంది.

మర్నాడు ఉదయం యోగమాయ నీళ్ళకిందతెచ్చి ఇచ్చినప్పుడు ఉపాధ్యాయుడు మందహాసపూర్వకంగా అన్నాడు — "దివాంజీగారి

యింట్లో వాళ్ళంతా కడు సజ్జనులుసుమా! ఎవరోగాని నిన్నరాత్రి ప్రి నా సంచీ, పెట్టె తెరచి అస్తవ్యస్తంచేసి పోయారుకదా!”

యోగమాయ తలవంచుకుని మాటాడలేదు. కాసేపాగి చివరకన్నది—
“ఈ ఇంట్లో ఎవరూ అటువంటి అపకీర్తికరమైనపని ఎప్పుడూ చెయ్యరు. ఎవరో మీ దాసీయే మీ వస్తువులన్నీ వెదకి చిందరవందరచేసింది కామోసు!”

18

కామినీకాంతుని కోపం చూచి ఆ మర్నాడే సోమనాథ్ ఆయన యింట్లోంచి వెళ్ళిపోతాడని చాలమంది అనుకున్నారు. కాని తెల్లవారిన తర్వాత కథ అడ్డంగా తిరిగింది. కామినీకాంతుని నౌకర్లే ఉపాధ్యాయుని సేవకు నియోజితులైనారు. ఉపాధ్యాయుని భోజనాన్కి పాలు, పెరుగు, కూరలూ, సమస్తం సరఫరా అవుతున్నాయి. ఒక దాసీదాన్నికూడా ద్వారం చెంత ఉపాధ్యాయుని ఆజ్ఞలకు ఎదురుచూస్తూవున్నది. సులోచనదగ్గిర పనిచేసే దాసీది వచ్చి ఉపాధ్యాయుని యిల్లుఊడ్చి బాగుచేసింది. కొత్తగా ఒక వంటమనిషికూడా వచ్చింది.

దిగుడుబావి దగ్గర ఆడవాళ్ళు అంతులేకుండా ఏమేమో తమలోతాము ముచ్చట్లాడుకున్నారు. ఏ పత్రికావిలేఖరియైనా అక్కడవుండి షార్ట్‌హాండు రాసుకున్నాడంటే అదంతా ఒక ఉద్గ్రంథం ఔతుంది.

అక్కడ చేరిన యువతులలో కుసుమకుమారి మంచి రసికురాలు. “నేటితో ఉపాధ్యాయులవారి దరిద్రం తీరిపోయింది. పెద్ద దొరసానిగారికి ఆయనమీద ఎక్కడలేని అనుగ్రహం కలిగింది”—అన్నదామె.

వసంతకుమారి:— పెదదొరసానిగారినే అలా పరిహాసం చేస్తున్నావే! జాగ్రత! ఆమె విన్నదంటే నీతల తీయించి వేస్తుంది.

కుసుమ:— ఇందులో పరిహాసం యేముందీ? పెదదొరసానిగారి దాసీయే ఉపాధ్యాయులవారింట్లో పనిపాటలు చేస్తున్నది. కొత్తగా వంటకత్తెకూడా ఏర్పాటైంది. ఇదంతా చూస్తోంటే దొరసానిగారికి ఆయనమీద అనురాగం కలిగినట్టు కాదా?

రాజకుమారి:— అది కాదే అసలుకథ. పెద్దదొరసానిగారికి ఏదో కష్టం రానున్న దట జాతకరీత్యా. ఉపాధ్యాయుడు జపతపాలతో దాన్ని తొలగించ గలడని ఆమెకు అకస్మాత్తుగా ఆయనపై ఆదరణ పుట్టుకొచ్చింది.

హేమకుమారి:— ఊహుఁ. అది కూడా కాదు. మీకేం తెలుసు? నోటికి వచ్చిన దల్లా వాగేస్తున్నారు. జమీందారుగారికి గ్రహపీడ ఏదో పట్టుకుందట, అందుకనే నిన్న సాయంత్రం దొరసానిగారు ఉపాధ్యాయులవారిని కబురు చేసి పిలిపించుకుంది.

స్వర్ణకుమారి:— పిలిపించింది అందుకు కాదు, ఏదో ఔషధం కోసం.

కుసుమకుమారి:— ఏమి ఔషధం? ఈవయసులో పెద్దదొరసానికి పిల్లవాణ్ణి కనా లని కోరిక పుట్టలేదుగద!

"ఔనే! ఏమి ఔషధం?"— అని అడిగారు అందరూ కుతూహలంగా.

స్వర్ణకుమారి:— పెదదొరసానిగారికి ఒక శత్రువు ఉంది. ఆశత్రువును నాశనం చేసేందుకు ఔషధం. ఇప్పుడు తెలిసిందా?

"ఆమెకు శత్రువెవరబ్బా!"— అన్నారు అందరూను.

స్వర్ణకుమారి:— ఎవరో నేను చెప్తాను వినండి; కలకత్తాలో ఒక మహమ్మదీయ యువతి ఉంది. ఆమెపేరు మున్నీజాన్. ఆమెను చంపివేయటానికి ఉపాయం కావాలి ఇప్పుడు. మా అబ్బాయి దాది వాళ్ళింటికి వెళ్ళి చాటుగా అంతా విని వచ్చింది. మున్నీజాన్‌ను చాపపడిచేసి చంపివేస్తానని ఉపాధ్యాయుడు హామీ ఇచ్చాడుట.

ఈ పడుచుపిల్లలు ఇలా ఏమేమో ప్రసంగించుకుని వెళ్ళాక నడి వయసు ప్రౌఢలగుంపు ఒకటి అక్కడికి వచ్చింది.

మాతంగిని:— ఇవాళ ఏదో కాస్త రంగు మారినట్టుంది. కారణం తెలియటంలే..

తరంగిణి:— తెలిసేదేముంది? మన యోగమాయ భాగ్యం పండింది.

మాతంగిని:— అంటే? ఏమైందేమిటి?

తరంగిణి:— నిన్న యోగమాయ ఉపాధ్యాయుని వెంటతీసుకుని పెద్దదొరసాని దగ్గరకుపోయి కన్నీళ్ళు పెట్టుకుంది. కాళ్ళు గడ్డం పుచ్చుకుని బ్రతిమాలింది. ఉపాధ్యాయుని వెళ్ళగొట్టిస్తే తానుకూడా ఒక వైష్ణవినై, ఆయనతోపాటే వెళ్ళిపోతానందిట.

మాతంగిని: భలేమాటవిన్నావమ్మా అక్కా! నీమాట వింటూంటే నాకు గుండె అదురుతోంది. నలభైసంవత్సరాల ముసలివైష్ణవి అయిపోయి

ఊహూఁ జరుగుతుందా? హుఁ! కలియుగంలో కొంపలు ఏమైనా జరుగదు.

సుభాషిణి:_ నాకేమో అలాగే ఉంది ఇంకా. ధర్మప్రసంగించి హేమబాబు, శివబాబు_ఇద్దరూ రావటంలేదూ? వాళ్లలో శివబాబు వితంతువివాహం చేసుకున్నాడు. ఆయన హేమబాబు మరదలే. ఉపాధ్యాయులతో నాన్న చెప్పాడట: వితంతువివాహం శాస్త్రసమ్మతమేనని. అది విని యోగమాయ మహదానందపడింది. అందుకనే ఆమె శ్రద్ధాభక్తులతో ఉపాధ్యాయులవారిని సేవిస్తోంది. ఇల్లు తుడుస్తోంది, నీళ్ళు తెచ్చిపెడుతోంది, అన్నిపనులూ ఆమే చేస్తోంది.

విలాసిని:_ఊహుఁ. అదికాదు. అసలుసంగతి మీకెవరికీ తెలియదు.

"అయితే నువ్వుచెప్పు అసలుసంగతేమిటో___" అని అంతా అడిగారు.

విలాసిని:_ఏముందీ? ఉపాధ్యాయులవారికొడుక్కి, హేమబాబుకూతురికి పెళ్లి నిశ్చయమైపోయింది.

ఆమాటవిని అందరూ ఆశ్చర్యపోయారు. నమ్మలేకపోయారు.

రాజేశ్వరి:_అది ఎలా జరుగుతుందీ? ఉపాధ్యాయుడు బ్రాహ్మణుడాయె. హేమబాబు కాయస్థుడు. ఎలా సంబంధం కుదురుతుందీ?

సుభాషిణి:_ఆయన బ్రాహ్మణుడాయేమిటి? ఆ బ్రాహ్మణత్వం కాస్తా ఎనాడో మంటకలిపేశాడు.

'రామరామ! మాకేసంగతులేమీ తెలియవుసుమీ! పండితుడనుకున్నాం. అటువంటివాడికి అదేంకర్మ!'___ అన్నారంతా.

ఇలా అనడివయసు ప్రౌఢలు ఎవరికి తోచినట్టువారు [illegible]కి, నీళ్ళు తీసుకుని వెళ్ళిపోయారు. ఆతరువాత వృద్ధస్త్రీల గుంపు వచ్చింది.

శ్యామసుందరి:_ ఇవాళ ఉపాధ్యాయులవారికి మర్యాద ఎక్కువగా జరుగుతూందే!

రామసుందరి:_ అప్పుడే ఏమైంది? మర్యాద ఇంకా రోజురోజుకూ పెరగదూ?

శ్యామసుందరి:_ అదేమిటి? గూఢార్థంగా మాటాడుతున్నావే! నాకు కూడా కాస్త చెప్పమ్మా, వింటాను.

రామసుందరి:_ చెప్తానుగాని, చాల రహస్యం సుమీ! ఇదివరకే నీకు తెలిసివుంటే మంచిదన్న చెప్పకొట్టి వెనల నడిపిస్తుంది.

శ్యామసుందరి:_ ఔనౌను, మెల్లిగా చెప్పులే.

రామసుందరి:_ జమీందారుగారింట్లో ఒకకుర్రవాని ఖూనీ జరిగింది, నువ్వు ఎరుగనా? ఎప్పుడూ వినలేదూ?

దేవసుందరి._ ఔనౌను. అది ఇప్పటిమాటా? ముప్పయి సంవత్సరాలనాటి సంగతి. నా కూతురు విలాసినికి ఆయేడే పెళ్ళిఅయింది. ఆ ఖూనీసంగతి మరచిపోగలమా? అది తలచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

శివసుందరి:_ ఔనౌను. అది వైశాఖమాసం. నా గోపాలుడికి ఆ నెలలోనే అన్నప్రాశనచేశాం. ఆ ఖూనీ మరచిపోతామా?

భువనసుందరి:_ ఇప్పుడు నాకూ జ్ఞాపకంవస్తున్నది. ఆ నెలలోనే నా పెద్దకోడలికి సీమంతంచేశాం. పాపం! కమలబాబు హత్య అప్పుడు చాల మందిని కలత పెట్టింది.

రామసుందరి:_ నువ్వు చెప్పినట్లు ఆ అబ్బాయిపేరు కమలబాబే. ఎంత అందంగా వుండేవాడు!

దేవసుందరి:_ ఔను. దేవతలా వుండేవాడు. నేనంటే ఎంతో గౌరవంగా ఉండేవాడు.

శివసుందరి:_ కమలబాబు మా గోపాలుణ్ణి ఎత్తుకుని ఎంతో ముద్దుగా ఆడించేవాడు. లడ్డూలు తినిపించేవాడు. అటువంటివాణ్ణి ఏ నిర్దయుడు చంపినాడో కదా!

భువనసుందరి:_ అబ్బ! ఆ సమాచారమంతా తలుచుకుంటూంటే నాకు గుండె బాధగావుంది. పోనీయండి, ఇక ఆ చర్చ ఆపివేద్దాం., కమలబాబును నేను నా కొడుకులా ప్రేమించేదాన్ని.

రామసుందరి:_ పోలీసులు ఎంత పరిశోధించినా హంతకు డెవరో ఆచూకీ తీయలేకపోయారు. శవాన్ని ఆరాత్రే తగులపెట్టేశారని చెపుతారు. ఇన్నాళ్ళనించీ ఆవిషయాన్ని గురించి ఎవరూ మాటాడుకోటంలేదు. ఇవ్వాళ మళ్ళీ ఉపాధ్యాయుని మంత్రబలంచేత అందరూ అదేమాట చెప్పుకుంటున్నారు. అందుచేతనే కామినీకాంతుడు చాల భయపడిపోయి ఉపాధ్యాయునికి ఎక్కువచేసి మర్యాదలు చేస్తున్నాడు.

ఇలా సనాతనపురంలోని ప్రతివీధిలో, ప్రతియింట్లో ఉపాధ్యాయుని గురించీ, యోగమాయనుగురించీ ఎవరికి తోచినట్లు వారు ప్రసంగించుకుంటున్నారు.

ఆనాటి సాయంకాలం దయానాథ్ తండ్రితో అన్నాడు — "దొర గారికి ఇవాళమనమీద చాల దయగలిగినట్టుందే! మిమ్మల్ని ఆయన అత్యంత మిత్రభావంతో ఆదరించాడు."

"నువ్వు పొరపడుతున్నావురా నాయనా! నేడు దొరగారు మనకు పరమశత్రువైపోయాడు. చాలజాగ్రత్తగా ఉండాలి మనం."

"అదేమిటి? మనకు కావలసినంత భోజనసామగ్రి పంపించాడు; నౌకర్లను సప్లయిచేశాడు."

"ఔను, జాగ్రత! ఆయన పంపించిన భోజన పదార్థాలు ముట్టుకోను కూడా ముట్టుకోకు. ఆ నౌకర్లంతా మనకు చాకిరీ చేసేందుకు కాదోయ్! పహరా కాయటానికి సుమీ!"

19

రమానాథ్ సులోచనతో కమలబాయి హత్యావిషయం గుర్తుకుతెచ్చిన మర్నాటినించీ కామినీకాంతుని దర్శనం ప్రజలకు దుర్లభమైపోయింది. అస్తమానం ఇంట్లోనే కూచుని ఏమేమో ఆలోచిస్తున్నాడు. విశ్వాసపాత్రులైన నౌకర్లను బర్ద్వాన్‌కు, కలకత్తాకు పంపిస్తున్నాడు. ఏవేవో రహస్య ఉత్తరాలు వస్తున్నాయి, వాటికి జవాబులురాసి పంపిస్తున్నాడు. ఆయనకు మతి చెడిపోయిందనీ, రాత్రింబవళ్ళు చింతామగ్నుడై ఉంటున్నాడనీ, మహాకోపంగా, చిరాకుగా ప్రవర్తిస్తున్నాడనీ — అతని నౌకర్లు చెప్పుకుంటారు. మనిషికూడా సగమైపోయాడని దాసీలు చెప్పుకున్నారు.

ఇలా రెండు మూడు నెలలు గడిచాయి. ధర్మపురంనించి తారిణీబాబు చనిపోయాడని కబురు వచ్చింది. చనిపోయేముందు తారిణీబాబు రమానాథ్‌ను కబురుచేసి పిలిపించుకున్నాడు. ఆరాత్రి అంతా ఉపాధ్యాయుడు అతని యింట్లోనే ఉన్నాడు. ఈసారి సుధ శివచంద్రునితోపాటు తూర్పు వెళ్ళి ఉన్నది. శివచంద్రునికి అక్కడే బదిలీ అయింది. అందుచేత సుమిత్ర ఒక్కతే పిన తండ్రికి సేవచేస్తూ ఉంది. సుమిత్ర తన యింటికి రావటం సురేంద్రుకు ఇష్టం లేదు. కాని యిప్పుడువాడు చావు బ్రతుకుల్లో ఉన్నాడాయెను. సుమిత్ర [illegible]

కాగితాల పరిశీలించుకునేదే కానీ పైకి ఏమీ అనలేదు. తారిణీబాబు చనిపోయే ముందు రమానాథ్ అక్కడే ఉన్నాడు. తారిణీబాబు ఇదివరకు సుభద్ర పేర రాసిన విల్లును మార్పుచేయించి, సుధాసుమిత్రలకు ఆస్తి యావత్తూ అంతా చెందేలాగున మరొక విల్లు రాయించాడు.

ఈ సమాచారం పూర్తిగా తెలుసుకుని కామినీకాంతుడు ఉగ్రుడైనాడు. తన సహోదరులతో ఏకాంతంగా ఆలోచించాడు. ఇంతవరకూ తారిణీబాబు సంపత్తి సుభద్రచేతుల్లోనే ఉంటుంది. దాన్ని శివచంద్ర సోమదత్తులకు దక్కకుండా చేసి తద్వారా రమానాథ్‌ని కూడ దెబ్బతీయాలి. సుశీలా రమానాథుల వివాహం జరగనీయకుండా తన ధర్మప్రియత, దేశాచారప్రియత లోకానికి చాటుకోవచ్చు—ఇలాంటి ఆలోచనలతో కామినీకాంతుని మనస్సు అస్తవ్యస్తంగా ఉంది. పన్నాగం పన్నుకొని, పంటి బిగించుకుంది. స్నానం లేదు. భోజనం లేదు.

సాయంత్రం సంధ్యావందనం చేసి కామినీకాంతుడు సంతోషంగా నిలబడి పరుపుమీద వాలి కూర్చున్నాడు. ధర్మపురంనించి రమానాథ్ తిరిగివస్తున్నాడు. "ఏలే మహా పండితుడివోయి ఉపాధ్యాయుడా!"— అనుకున్నాడు కామినీకాంతుడు మనసులో — "సరే కానీ, తెలివితేటలు నాకూ ఉన్నాయి, నేనూ చూపించగలను. జాగ్రత్త!"

ఆ మర్నాడే సనాతనపురంనించి ఒక పాలకీ కొందరు దాసీలు వచ్చి, ధర్మపురంలో తారిణీబాబుగారి ఇంటికి వెళ్ళారు. పాలకీలోంచి దిగి సుశీల సుభద్రను పిలిపించుకుంది. ఆమె స్త్రీలోకంతో పలకరించింది. ధర్మపురంలో ఆమెను ఓదార్చేవాళ్ళెవరూ లేకపోయారు. అందుచేత ఆమెను పిలిచి తెచ్చి, శత్రువులచేతుల్లోంచి తన ఆస్తి తనకు దక్కేలాగా సనాతనపురంలో ఉంచుకోవాలని సుశీల కోరిక. ఒకవేళ తారిణీబాబు సుధా సుమిత్రల పేరనే తన ఆస్తి రాసిపోయినట్టయితే దానిమీద వ్యాజ్యం వెయ్యవచ్చు. సనాతనపురం జమీందారు నిస్సహాయురాలు, వితంతువు అయిన ఆమె పక్షం వహించి సాయం చేయటానికి సిద్ధంగా ఉన్నారు.

జమీందారే స్వయంగా తన భార్యను పంపించి ఆహ్వానిస్తున్నందుకు సుభద్ర సంతోషించి సనాతనపురంవెళ్ళి వాళ్ళింట్లోనే సుఖంగా ఉంటోంది.

పదిపదిహేను రోజులు విధినిరామం లేకండా కామినీకాంతుడు తన మిత్రులతో మంతనాలు జరుపుతూనే ఉన్నాడు. బర్ద్వాన్‌నుంచి సహాయుడూ వచ్చాడు. తర్వాత ప్రయత్నాలన్నీ అయ్యాక ఒక నిర్ణయానికి వచ్చారు. బర్ద్వాన్‌కు

చాలవరకు ఖర్చులు [illegible]. పోలీసు ఆఫీసర్లకు సిఫారసులైనాయి. అన్ని పనులూ జరిగిపోయిన తరువాత మళ్ళీ ధర్మక్షేత్రం వచ్చేరు. [illegible] అత్యంత [illegible] కాశీకి [illegible] [illegible] [illegible] [illegible] వెళ్ళాడు.

[illegible] [illegible] [illegible] చేస్తున్నప్పుడు. [illegible] [illegible] ఇంటికి రాగానే [illegible]——"మీ చాచా నాన్నా! జమీందారు గారు వెళ్ళిపోతున్నారు. కొన్ని రోజులనుంచి ఆయనకు ఆరోగ్యం బాగాలేదు. చాల చిక్కిపోయాడు. గాలి మార్పు [illegible] ఊళ్ళకు వెళ్ళుతున్నా డు విన్నాను"

"నీవు విన్నది తప్పురా నాయనా! [illegible] ఒక [illegible] [illegible] [illegible] [illegible] కలకత్తాకు పయనమై వెళ్ళుతున్నారు" అన్నాడు రమానాథ్.

20

కలకత్తాలో సుమతిబాబు ఒక [illegible]. అదొక గది. చాల శోభాయమానంగా ఉంటుంది. [illegible] [illegible] వస్తువులూ లేవుమరి. ఒకచిన్న లాంతరు మాత్రం వెలుగుతోంది. గోడలమీద నగ్న స్త్రీలఫటాలు మొదలైన అశ్లీల చిత్రాలేమీ లేవు. ఆవులు, కొండలు, నదులు, పక్షులు——[illegible] ప్రదర్శించే చిత్రాలు మాత్రం నాలుగైదు ఉన్నాయి. లాంతరు వెలుగుతోన్న టేబిల్ మీద కొన్ని పుస్తకాలుకూడా ఉన్నాయి. ఆ టేబిల్ చుట్టూ కుర్చీలు, బెంచీలు ఉన్నాయి. పక్కనే ఒక పడకకుర్చీకూడా ఉంది. [illegible] దగ్గర నేలమీద తివాచీలేదు. కొత్త చాపలు మాత్రం ఉన్నాయి. [illegible] [illegible], [illegible]. [illegible] [illegible] [illegible]. వాళ్లు [illegible] [illegible] [illegible].

[illegible] సుమతిబాబు [illegible] ఇప్పుడు [illegible]. బాగా ఉన్నరోజుల్లో ఉన్న ఆస్తి చాలవరకు పాడుచేశాడు. ఇప్పుడు మిగిలి ఉన్నది కొంచెమే. ఆ కొంచెంకూడా తాకట్టులో ఉంది. సుమతిబాజే అతని

అసలే ఇంతగా సేవ్యతో కాజేశాడు లోకులనుకుంటారు. షరాజయబాయి పెళ్ళికి... సేవకులన్నా సంక్షేమం జీవం గడపలేక పోతున్నారు. ఆమె రెండోసంవత్సరం ఆయన్ని సంశోధన పెట్టుకాక పోయింది. అటు ఉపాయాలు కూడా — మాంసాహార్య ధర్మాన్ని విడిచిపెట్టి మహమ్మదీయత్వాన్ని వెళ్ళగొట్టబోయి సలహాలు — అతన్ని త్యజించేశారు. అతని కేవలం అప్పుడు హైపోయింది. అందు చేత కొన్నాళ్ళపాటిదీ షరాజయబాయి సుమతిబాయి గదిలోనే ఉంటూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

సుమతిబాయి మరీ చెడిపోతుంది. తనమూలాన్న నిండుజీవితాన్ని ఒక్కసారిగా చిరాగ్రయులెచేసి నాశనమయ్యాం అతనికి మనస్కరించలేదు. అందుచేత తన గదిలో ఒకమూల స్థానమిచ్చి అప్పుడప్పుడు కళ్లారా చూస్తూ ఉన్నారు; మధ్య మధ్యనే మాట్లాడుతూ ఉన్నారు. ఆ మంచిమాటల తోనే ఉత్సాహంగా షరజయ కాలం గడుపుతున్నారు. కాని, ఆమె రూపం పూర్తిగా మారిపోయింది. చాల సన్నబడిపోయారు. శరీరం ముడతలు పడిపోయింది. తలవెంట్రుకలు సగానికిపైగా నెరసిపోయాయి. కన్నులలో కాంతి లేదు. దిక్కుగా చెప్పుకుంటే నిలుచుకుంది. ఒకప్పుడు [illegible] మెచ్చి [illegible] నేడు [illegible] ఉన్నారు. [illegible] చనిపోయారు తెలియగానే కొంతవరకు తేరుకున్నా [illegible] అది ఒకటి పుట్టింది. అనుమానమే [illegible] ఉన్నవాళ్ళ వద్ద సుమతిబాయికన్నా కలకత్తాలో ఎవరున్నారు?

అనేకమంది అనేక ప్రయోజనాలను ఆపేక్షించి సుమతిబాయి సలహాల కోసం వస్తూ ఉంటారు. [illegible] అటువంటి కాజేయాలనుకున్నారు, కొన్ని ప్రయాణాలను [illegible] పురుషులు, నాటకంలో బహుదక్కగా [illegible] ఒకనాయుడు [illegible] విషయమై [illegible] పలుమారు, సుమతిబాయితో పట్టుకుంటూనే పోతున్నారు. [illegible] ఆయన్ని [illegible] పెట్టారు. కేవలం సుమతిబాయి నుమాయి, ఆయనతో పాటు ఒక [illegible] వెళ్ళాలన్న ఉబలాటంతోకూడా కొంత [illegible] వస్తారు.

ఒకనాడు [illegible] సుమతిబాయి గదిలో [illegible] ఉన్నారు. [illegible] అక్కడే ఉన్నారు. కాని [illegible] [illegible] అది చూసి నవ్వుతున్నారు, కలవరంతో [illegible] ఉన్నారు.

కామినీకాంతుడు మాత్రం చాల గంభీరంగా మౌనంగా కూర్చుని ఉన్నాడు. తీక్ష్ణబుద్ధితో సుమతిబాబు అది కనిపెట్టాడు.

చాలసేపు అందరూ లోకాభిరామాయణం చెప్పుకున్నారు; మధ్యమధ్య పకపకా నవ్వుకున్నారు. చివరకు పదిగంటలైంది. అందరూ లేచి సుమతిబాబుని వీడ్కొని వెళ్ళిపోయారు. ఒక్క ధనంజయబాబు మాత్రం ఒక మూల కూర్చున్నాడు; సారాయం మత్తులో కన్నులు మోడ్చి నిద్రపోయాడేమో కూడా. కామినీకాంతుడు తన వచ్చిన పని క్లుప్తంగా సుమతిబాబుకు చెప్పిపోదామని ఆరంభించాడు— "మా గ్రామంలో ఒక అనాచారి, జాల్సాకోర్, పండితుడొకడు వచ్చాడు. తన కొడుక్కు కాయస్థుల పిల్లను చేసుకోవాలనుకుంటున్నాడు. తారిణీబాబు చనిపోయేటప్పుడా పండితుడు అక్కడే వున్నాడు, అతని ఆస్తి భార్యకు చెందకుండా ఒక విల్లునామా రాయించాడు. హిందూశాస్త్రాన్ని, ఆచారాలను ప్రతి హిందువూ రక్షించాలి. పాపం తారిణీబాబు భార్యను రక్షించవలసిన బాధ్యత నేను గాకపోతే ఎవరు వహిస్తారు?"— అంటూ కామినీకాంతుడు ఉపాధ్యాయుని కోర్టుకెక్కించటానికిగల వీలన్నీ విశదపరుస్తున్నాడు.

పదకొండుగంటలైంది. అతనికీ వారికీ సంభాషణా ఒకనిర్ణయానికి రాలేదు. 'రేపు మరొకసారి వచ్చి కలుసుకుంటా' నని చెప్పి కామినీకాంతుడు లేచాడు. లేచి వెళుతూ అన్నాడు— 'సుమతిబాబూ! రేపు ఇంటోనే వుంటారు కదూ! ఈ విషయంలో మీ సలహా నాకు అత్యవసరం. అసలు నేను వచ్చింది ముఖ్యంగా అందుకే"

"మీ యిష్టం; మీరెప్పుడు వచ్చినా ఉంటాను"

"రేపు సాయంత్రం మీకు తీరికేనా? ఒకసారి మా బంగళాకు రాకూడదూ? సంగీతకచేరీ ఏర్పాటువుంటుంది."

"సరే, వస్తాను. మీ కోకిలవాణి, మృగనయన, యువసుందరి ఉంటుంది కదూ! 'విలఖకెలగినా, నీకు కలుగకున్నా' అనే పాట చక్కగా పాడుతుంది; మళ్ళీ ఒకసారి వినాలని వున్నది నాకు. ఆసుందరి గానంలో తానసేన్ అంత ప్రజ్ఞశాలి. నృత్యంలో రంభాతిలోత్తములతో సాటివస్తుంది."

"అలాగే మీకు ఇష్టమైన పాటే ఆమెచేత పాడిస్తాను. దయచేసి రేపు సాయంత్రం ఆరుగంటలకు రండి"— అని చెప్తూ చటుక్కున కామినీకాంతుడు వెళ్ళిపోయాడు. ధనంజయుడు తన మామగారి విల్లునామా గురించి వినగానే మత్తు వదిలిపోయి, కన్నులు మూసుకునే వుండి, కామినీకాంతునికీ, సుమతిబాబుకూ జరిగిన సంభాషణ యావత్తూ విన్నాడు.

21

కామినీకాంతుని బంగళాలో వేశ్యానృత్యం జరుగుతోంది. "వలపు కరిగినా, నీవు కలుగకున్నా — నేనుమాత్రము నిన్ను ప్రాణనాథునిగా — వలచితిని, వలచితిని —" అంటూ ముస్లింజాన్ పాడుతూ అభినయంతో నాట్యం చేస్తోంది; తన కుటిలవక్రకటాక్షబాణ పరంపరలతో సభికులను పరవశులను చేస్తోంది. సుమతిబాబు అత్యంతానురక్తుడై ఆమెకేసి తదేకంగా చూస్తూ ఉన్నాడు. ఇట్టి ఆనందసమయంలోకూడా కామినీకాంతుని వదనంలో విషాదమే ఉన్నది.

నృత్యం ముగిసింది. ఇంగ్లీషుపద్ధతి భోజనపదార్థాలు చేరాయి. పనిచేసేవాళ్లు మహమ్మదీయులు. అనేకరకాల తినుబండారాలతో బల్లలు నిండి ఉన్నాయి. భోజనానంతరం తాంబూలం వచ్చింది. కామినీకాంతుని సంతోషచిత్తమైన పాట ఒకటి పాడవలసిందని చెప్పింది. కాని గాయని గొంతులో అలాగే ఉండిపోయింది; కామినీకాంతుడు నిట్టూర్పు విడిచాడు. అతడు విచారంగానే ఉన్నాడు.

"అన్నివిషయాలలా ఉన్నా నేను మీకు చెప్పవలసింది. కొన్నాళ్ళకిందట మా ఊరు వచ్చిన ఒక్క పెద్దమనిషి గురించి మీకు తెలుసునా? దుర్మార్గంగా ఉపన్యాసాలు చెప్తున్నారు; దేవదాసీలు, వేశ్యలు, మొ॥ వాళ్ళు పతితులు. మనవాళ్ళు నాట్యశాస్త్రం పవిత్రతను మంటగలుపుతారు. జాతిభ్రష్టులైపోయిన మాలమాదిగలతో కలసి సహపంక్తిభోజనం చేస్తాడు. నాయకులను ఆశ్రయించి తన ఉద్యమం సాగిస్తున్నాడట! ఇంతకన్నా అనాచారం వేరే ఉన్నదా? మీరే ఆలోచించండి. సనాతనధర్మంలో ఇక హిందూమతం నాశనమైపోయినట్టే!—" అన్నాడు కామినీకాంతుడు, ఏకాంతంగా సుమతిబాబుతో.

"మీరు హిందూమతానికి కొండంత అండ. మీరు తలచుకుంటే ఆ పకీరు పని చేయగలరు. ఒక పని చెయ్యగలరా?"

"ఏం చెయ్యమంటారు?"

"ఇప్పుడు నాట్యం చేసిందే — ఈ ముస్లింజాన్ తీసుకుపోయి వీలైతే ఆ పకీరు ఉన్న ఇంట్లో నాట్యం చేయించండి. ఆ యువసుందరి సహవాసంవల్ల ఆ పకీరు తనపని విడిచి పారిపోతాడు."

"ఊహూఁ. అదిమంచిఉపాయం కాదు. ఇంకా మావాళ్ళల్లో చాలమందికి కులసంస్కారాలు వదలలేదు. జీవనసుఖం అంటే వారికి ఇంకా అర్థమే చావలేదు. మనం ఎంతప్రయత్నించినా అగ్రహీనులు ఉన్నతికి రాలేకపోతున్నారు; అవిద్యాంధకారంలో పడిఉన్నారు. మనం ఈ [illegible] పద్ధతులను [illegible] పోతే ఎందుకంటరూ?"

"అయితే ఇంకో ఉపాయం చెప్పనా?"

"చెప్పండి"

"మీదగ్గర బలవంతసింగ్ అని ఒకపహిల్వాన్ ఉన్నాడుకదమ్మా! ఊరా న్యాయంగా జుట్టుపట్టుకుని ఊరిపొలిమేరలదాకా ఈడ్చుకుపోయి విడిచిపెట్టేస్తే సరి. ఇంత స్వల్పవిషయానికి మీరెంత విచారపడతారు దేనికి?"

"ఆ ముక్కంటే నేనే ఒకసారి చేశాను; కాని లాభం లేకపోయింది. ఇంతకూ ఆ [illegible] అలనాటి అసహనమూ [illegible] తెలుసును; [illegible] ఉపాయాన్ని ప్రయోగించకుండా [illegible] సాగనీ నా [illegible]."

"ఇంతకూ ఏమిటా [illegible]? [illegible] చెప్పండి. [illegible]"

"[illegible] – [illegible]. [illegible] చాలకాలం [illegible] నేను [illegible] ఇంకా [illegible] జమీందార్ [illegible]. కమలాకాంతుడు నా [illegible]. అతని జమీందార్‌కూడా నేనే చూస్తున్నాను"

"[illegible] మీరు [illegible] లేటలుగలవారు [illegible]! [illegible] ఆస్తికూడా [illegible] నే నమ్ముకున్నాను."

"కమలాకాంతుడు మైనర్ అయినా సరే మూర్ఖుడు. నాచేతుల్లోనించి తన ఆస్తిని తప్పించాలని ప్రయత్నించాడు. [illegible] [illegible] కోర్టు [illegible] తీసుకోవాలని [illegible]. కాని అప్పుడు [illegible] మనం [illegible] అంటే. అందుచేత [illegible] మైనర్ [illegible] నాచేతుల్లోనే ఉండిపోయింది.

"అంతటితో కమలాకాంతుడు ఊరుకున్నాడా? [illegible] [illegible], నాకు [illegible]. నా [illegible]

శిస్తులు వసూలు చెయ్యటానికి వెడితే లాఠీ ప్రభుత్వం ఎదిరించి అతన్ని ఊళ్ళో అడుగు పెట్టనియ్యలేదు. ఒకవంక మందుకై పులికి లాటీచార్జి తనవైపు త్రిప్పుకొని పర గ్రామాలకి ప్రయత్నం కూడుచున్నాడు.

"నేను పోలీసు రిపోర్టు ఇవ్వవలసింది. కాని అలాచేయలేను: ఆరోజుల్లో నేను మరింత మంచిగా ఉండేవాణ్ణి కూడా! ప్రారంభించిన వ్యవహారానికి తాణాకుపోయి ఫిర్యాదు చేసేవాణ్ణి కాదు. అయిదారువందలమంది కాపులను తీసుకుపోయి గ్రామం ఆక్రమించాము. ఆ తరువాత కథ మీరు ఎరిగినదే."

"ఔను. విన్నాను. ఆ దొమ్మిలోనే కమలాకాంతుని హత్య జరిగిపోయింది. ఆ తరువాత పోలీసులు మమ్మల్ని చాల రోజులు ఇబ్బంది పెట్టారు."

"పోలీసులకి జమీందార్లు భయపడ్డారు; జవానులు భయపడ్డారు. ఆ కాపులను వొప్పుకొన్నారు; వాళ్ళను శిక్షించారు. వాళ్ళ భార్యలకు తప్ప పాటంగా ఉండనిచ్చారు. అసలు నేరస్థులను మాత్రం రక్షించారు. హీరా సింగు, లాల్ సింగు, జవహార్ సింగు మొదలైనవాళ్ళు కమలాకాంతుని హత్య వాళ్ళే. ఆ రాత్రే తగులబెట్టి పారిపోయారు."

"శభాష్! బాగానే బందోబస్తు చేసుకున్నారు. జమీందారుకు ఇప్పుడు నిజానికి నిర్బంధాలు. ఇంకా ఈ పగ ఎందుకూ మీకు? అసలు ఎప్పుడో వాటికి శిక్ష పడిపోయింది; మీకేం గాని? ఇన్ని సంవత్సరాలు అనంతరం ఆ జమీందారును మళ్ళీ కలిసికొని ఎప్పుడైనా చూశారా?"

"జమీందారుడి ఆఖరి గతి నాకు తెలుసు. అందులో సందేహం లేదు. అయినా అతడిప్పుడు నన్ను కోర్టుకెక్కిస్తాడన్న భయం నాకేం లేదు"

"మరి కిరాయి ఏమి?"

"కమలాకాంతుడికి నాతో విరోధం ఉన్నప్పుడే అతనొక ఉయిలు పత్రం రాసి భార్యకు ఇచ్చాడు. తద్వారా ఒక ప్రత్యేక హక్కు కలిగించే ఆస్తి కొంతం భార్యకు ఇచ్చాడు. ఎప్పుడో నాతోడ్క తిరిగి పోయిన పోగుల డం అతడికి మొదట్లో నీ అనుమానంగానే చెప్పుకున్నారట!"

"అయితే ఇప్పుడు ఆతని భార్యను గురించి అన్నమాట మీరు భయపడుతున్నది. ఇంత పెద్ద జమీందారులైవుండి ఒక స్త్రీకి భయపడుతున్నారా—? మిమ్మల్ని ధిక్కరించి ఆమె ఒక కుర్రవాణ్ణి తెచ్చుకొని దత్తు చేసుకుంటుందా?"

"చేసుకోవలసిందేది; నేను అంతా బందోబస్తు చేసేశానుగా! కమలా కాంతుడు చావగానే నేను యోగమాయవద్దనుంచి అజ్ఞాతంలా గనుకున్నాను: ఆస్తి అంతా ఆమెచేత నా పేర వ్రాయించేసుకున్నానుకూడా. ఈ ఉపాధ్యా యుడికి ఆ అసలు సంగతి విషయమైనాకూడా తెలుసునట్టుంది. అతడే శిష్ యాన్ని కోర్టులో ప్రయోగించి తనకోసం యోగమాయకు దత్తు ఇచ్చేట్టు న్నాడు. ఇచ్చిన తర్వాత కమలాకాంతుని ఆస్తిపై తాను పెత్తనం చలా యించాలని చూస్తున్నట్టున్నాడు. యోగమాయ సంగతికూడా కొన్నాళ్ళ నుంచీ కనిపెడుతూనే వున్నాను కదా! చాల సిగ్గుమాలినదైపోయింది. కొద్దిరోజుల్లోనే ఉపాధ్యాయుణ్ణి పెళ్ళి చేసుకునేట్టుగా కనిపిస్తున్నది. ఉపాధ్యాయుని ధర్మ పన్నాలన్నీ కపటనాటకమే. అతడి ఉద్దేశం వేరు. తానే సనాతనపురుషు డయినం దుకు [illegible] చూస్తున్నాడు—" అంటూ ఇలా కామినీకాంతుడు ఏవేవో వాగుతున్నాడు. అతని గొంతు పూడి ఆగిపోయింది. హిరణ్మయి దగ్గరం గా [illegible] సమస్యాసూత్రమైన ప్రశ్న అది. అంతవరకు ఒక [illegible] చెప్పడం ఆరంభించాడు—

"నాలో [illegible] ఉన్నప్పటికీ, అనుమానాల [illegible] లేవు. ఆమె చేత [illegible] వ్రాయించుకున్నాక [illegible] తెలిసిపోయినట్టుగానే ఉంది! [illegible] మొట్టమొదట తన ఆస్తి అంతా భార్యకే చెంద [illegible] కాని [illegible] చేసుకున్నాను. [illegible]! [illegible] చేసుకున్న భార్యను [illegible] [illegible]!"

"అయితే ఆ [illegible] అయినప్పటికీ [illegible] [illegible] పరిచేదా [illegible]?"

"నమస్కరించి [illegible] అనుకూలంగానే [illegible]. ఆమె [illegible] సంపూర్ణంగా [illegible]."

"ఔను, [illegible] అని నిరూపించి [illegible] భారం మీరు వహించాలి. ఆ [illegible] చేస్తున్నాను. [illegible]! బాగానే ఉంది"

"మీరు [illegible] చేస్తున్నారు; కాని విషయం [illegible] కాదు. [illegible] ఉపాధ్యాయుడు [illegible]

వున్నాను. పిల్లదాని ముఖవిలాసం మరిచిపోయాను. ఉపాధ్యాయుడు నా దగ్గరైన మనిషి కాదనుకుంటా! పిచ్చివాళ్ళెవరో ఏమనుకుంటారండి"

"అయితే ఉపాధ్యాయుడినే జమీందారు చంపివేశాడని అతని మీద కేసు పెడతారా మీరు?"

"కేసు పెట్టటానికి నేనెవరిని? తన భర్త అకస్మాత్తుగా మరణించటంలో ఏదో అనుమానాస్పదమైన విషయం ఉందని సునంద స్టేటుమెంటు ఇచ్చింది. పోలీసులు విచారణకు వస్తారుగా! పోలీసులు మనవైపునే ఉన్నారాయెను. ఉపాధ్యాయునిమీద హత్యానేరం అంటగట్టి మూకుమ్మడిగా నిర్బంధించకపోతే చూస్తారూ నా తడాఖా!"

"కాని జమీందారుగారూ ఒక్కమాట వినండి. మీ మేలుకోరేవాడినని కదా మీరు నా దగ్గరకు వచ్చారు! మిత్రుడిగా వుండి మీకు చెడు జరిగితే చెప్పలేను. మీరతనిపై మోపుతూన్న ఖూనీ నేరం అసత్యమని నిరూపితమైతే తరువాత మీరు పశ్చాత్తాపపడవలసివస్తుంది. మీరనుకుంటున్న ఈ పద్ధతి బాగులేదు."

"మీరు పొరబడుతున్నారు. ఆ తాలూకు వాలకం తెలిసినప్పుడు అసలు విషయం జడ్జీగారికి తెలియదు. అప్పటికే కేసులు మాపివేస్తాము! నిజంగా దోషి ఐన వాడెవరికీ ఒక్క పైసా నష్టం లేదు. నిర్దోషులకే శిక్షపడింది. దేవుడొక్కడే ఉపాధ్యాయుడు నిర్దోషియని చెప్పగలడు. కాని అసలంగతి న్యాయాధిపతికే తెలియదు. మనం తెప్పించిన సాక్ష్యాలు, పోలీసుల రిపోర్టులు తప్పితే ఆయనకేం తెలుసు?"

"ఆ మాట నిజమే, కాని మీరు జాగ్రత్తగా ఆలోచించండి. ధర్మప్రచారం చేసుకుంటూన్న మనిషిపై హత్యానేరం నిరూపించగలరా మీరు?"

"నిరూపించలేకపోయినా ఆ నాస్తికుణ్ణి కొన్నాళ్ళపాటైనా జైల్లో వుంచి అవమానించాలి."

"మీరు వట్టి పట్టుదలతో వ్యవహారం చేస్తున్నారు. ఈ కేసువల్ల మీకు ఒరిగేది ఏమీ వుండదు. కేవలం అతన్ని హైరానా పెట్టేందుకుగాను ఈ కేసు నడుపుతున్నారు."

"అయితే మీ బస్తీవాళ్ళు చాల నిస్వార్థపరులా? ఇతర్నెవర్నీ హైరానా పెట్టరా?"

"ఇంతకూ మీరు నన్నేమి చెయ్యమంటారు? అది చెప్పండి."

“మీరు నాకు అభ్యాగతులు. పలకరిస్తేనే నాకు అపారమైన సంతోషం ఇస్తున్నారు. అందువల్ల కూడా మీరంటే కావాలి నాకు. ఈ కేసు మీద విచారించవద్దు. మీరు ధర్మాన్ని వెతుక్కోరు. మీ బుద్ధి చాలు ఎంతో నేను అనగలను కానీ; మీరు అనేకమంది బుద్ధులున్నా కూడా. కలియుగంలో నిజం మోసిన న్యాయవాదులు మీరు. నేను ముసలివాణ్ణి; కనుక మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చాను.”

ఇలా చాలసేపు సంభాషించుకుంటూ ఇద్దరూ మాట్లాడుకున్నారు. అర్ధరాత్రి దాటిన తరువాత సుమిత్రాబాయి ఇంటికి వెళ్తూ చెప్పింది — “మీరు ఇక్కడ్నుంచి వెళ్ళండి. నేనూ సాధనలు ముగించుకుని వస్తాను. మీరేమీ చింత పెట్టుకోకండి నేస్తం”

నిరుపేదైన సావిత్రీ ఖూనీనేరం మోపి కోర్టుకు వెళ్ళడం పత్రికలకి ప్రచారంగానే ఉంది. తాజాగా బాయి వ్రాసిన రిపోర్టులు మోసపూరితమని కోర్టులో ముందుగా రుజువు చేయాలి; ఆ తరువాత ఉపాధ్యాయునిమీద మోసం చేశాడన్న నేరం మోపి కోర్టుకు ఈడిస్తే అందంగా ఉండేది. అలా చేయకుండా కామినీ కాంతుడు మాత్రం ఒక్కసారిగా ఖూనీ నేరం మోపి ఉపాధ్యాయునిమీద కేసు పెట్టాడు. అతను శరీరమే కాదు, బుర్రకూడా మొద్దుదే. ఎంత చెప్పినా వినేవాడు కాదు — అనుకున్నాడు సుమిత్రాబాయి.

22

కలకత్తాలో ఇలా మంత్రాంగం జరుగుతుంటే అక్కడ నగారాన భద్రాచలంలో కూడా అనేక సంఘటనలు జరిగాయి. వాటిని మనం తెలుసుకోవాలంటే దిగువ మాత్రం సంక్షిప్తంగా వచ్చినట్టే ఆయా వాళ్ళ ప్రసంగాలను కూడా చెప్పవలసి వుంటుంది.

ఆనాడు సాయంత్రం కొందరు సభ్యులు, ఒంటెలు పుచ్చుకుని సినాకోక చిలుకల్లా వచ్చారు. వాళ్ళలో సగం మంది పుసుమనీమాంది వ్యంగ్యంగా అన్నారు — “ఏమ్మా! ఖమ్మందారుగారింట్లో కొత్త విశేషం? నవ్వొచ్చే వేళలో వచ్చిన ఉపాధ్యాయులగారు పెళ్ళికొడుకైనారట!” — అన్నది.

వసంతకుమారి:— ఏమిటది? ఎవరికి అన్యాయమా? తమాషాగా నవ్వు
తున్నావే?

కుసుమకుమారి:— నా కేమున్నది తమాషా? తమాషా [illegible] వేరే
ఉన్నారు.

కమలకుమారి:— [illegible] ముందులో మర్చిపోయావు [illegible]!

హేమకుమారి:— [illegible]. [illegible] ఆమాట [illegible]? అది
నిష్ఠనిజమే [illegible] తెలుసుకుందాం?

స్వర్ణకుమారి:— ఏమనుకుంటేనేం [illegible]? [illegible], యోగమాయ పవి
త్ర గాథలో కానికి తెలియదు?

రాజకుమారి:— [illegible]? ఏమైనా [illegible] గంధర్వ [illegible]
[illegible].

స్వర్ణకుమారి:— [illegible]? అనాడు [illegible] తెలి
సొచ్చి వచ్చిందని [illegible]. యోగమాయ [illegible]
[illegible].

వసంతకుమారి:— నిజమేనా?

కమలకుమారి:— [illegible]? యోగమాయ [illegible]
[illegible]. [illegible] చూస్తే
యిస్తుంది. [illegible] ఆయనగారికి అన్నిటికా [illegible]
[illegible]. ఎప్పటికైనా [illegible] [illegible]
పోతుంది; [illegible]!

హేమకుమారి:— [illegible], యోగమాయ యోగిని [illegible]. ఆమె
కామాయుశాస్త్రం [illegible]? "[illegible]
[illegible]?"— [illegible] ఒకే [illegible].

హేమకుమారి:— [illegible] కన్ను [illegible].
[illegible] యోగమాయ [illegible] చూచాను.
[illegible] వేలాడుతో [illegible].
[illegible] పాత్ర [illegible]
[illegible]
గంధర్వకన్య మాట! యోగమాయ [illegible] అనుకో
లేదు సుమా!

స్వప్నకుమారి.—అంతేకాదు; ఇంకా ఉన్నాయి మీరు వినవలసిన చిత్రాలు. మీకంతా ఎప్పుడేనా చెప్పాలనుకుంటూ ఉంటాను. ఎలా వినగలరూ?

"నువ్వు చెప్పు, వింటుంటాగా"—అన్నారు అంతా.

స్వప్నకుమారి:— మన అందరి ముఖ్యకూ వస్తుందే — ఆ కోమటక్కను అడిగితే ఇంకా — యోగమాయ ఆ మొదట అనేక సుగంధద్రవ్యాలు, మళ్ళీ యౌవనం వచ్చేందుకు మందులూ కొనుక్కుందిట, వాడేస్తుంది పాపం మరి! వయస్సైనా పోకలు చావలేదామెకు.

కమలకుమారి:— తలకు సుగంధ తైలాలు రాసుకోటమే కాదు, ఇంకా ఉన్నాయి ఆ కేశాలు మీరు ఎరుగరు.

చంద్రకుమారి:— చెప్పరాదూ, కాస్త వింటాం.

కమలకుమారి:— ఆ మందుల దుకాణం అడిగిచూడండి, మీకే అన్ని విషయాలు తెలుస్తాయి. చూస్తూ ఉండండి, ఇంకా నాలుగు రోజులుపోతే యోగమాయ కాటుక పూసుకొని రాసుకుని ముఖకు దర్శనం ఇస్తుంది. యోగమాయకు వార్ధక్యంపోయి ముగ్ధరాలైంది. ఆవిడ అదృష్టం నిజంగా ప్రశంసించ తగినదే.

స్వప్నకుమారి:—[illegible] వస్తున్నాను. యోగమాయకంటి పూర్తిగా మారిపోయింది. రోజూ ఆమె చేతిలో పుచ్చుకునే కోరుతుంది కదా! కొత్త [illegible] ఉపయోగిస్తున్నది. అద్దం పట్టుకొని [illegible] చూసుకుంటుంది.

కమలకుమారి:—నిజమేనండోయ్. [illegible] రంగులువేసే [illegible] ఇంటికి వచ్చి [illegible] : [illegible] రంగునీవెలమీరా [illegible] వస్తున్నారు. [illegible] ఒకటి [illegible] పుర్చాయించిందిట కూడాను.

[illegible] నానా [illegible] ఆనవాయితులు [illegible] [illegible] వచ్చారు.

[illegible]:—[illegible] చాల ఆనందంగా ఉన్నారే! [illegible] కథ! నాకేం [illegible]!

[illegible]:—[illegible] కలవు [illegible]! ఈ పెళ్ళిలో మనమంతా [illegible] కొంచెం [illegible] చూ.

[illegible]:—[illegible]?

[illegible]:—[illegible] నాంచినాయి! నీకేమీ తెలియదా? కన్నా, చెప్పులూ [illegible] ఉన్నారా ఏమి?

మాతంగిని :—నిజంగానమ్మా ! నాకేమీ తెలియదు ; ఎవరిపెళ్ళో ఏమిటో !

సుభాషిణి :—ధర్మపురంలో తారిణీబాబు వితంతువు మళ్ళీ పెళ్లిచేసుకుంది కాదూ ? అలాగే తినాడీవంశంలోకూడా మరోపెళ్ళి జరగబోతోంది.

మాతంగిని :—ఏమిటే ? వితంతువులు పెళ్లిళ్లు చేసుకుంటారా ? అందుకనేనా ధర్మపురంలో ఆమెను అంతా వెలివేశారు !

తరంగిణి :—మన యోగమాయమాత్రం ప్రపంచమంతా తన్ను బహిష్కరించనీ గాక అందగాడైన ఉపాధ్యాయునిమాత్రం వొదులుకోదు. యోగినియై ఆమె ఆయనతోకూడా వెళ్ళిపోతుంది ; ఆ తరువాత సంఘం ఆమెను బహిష్కరిస్తేమాత్రం ఏం పుట్టిమునిగిందీ ?

మాతంగిని:—ఉపాధ్యాయుని పెళ్ళాడేది ఎవరంటావు?:

విలాసిని:—అరె, ఇంకా పసిపిల్లలా అడుగుతావేం? యోగమాయ వ్యవహారం చూస్తున్నావు కాదూ! భలే వితంతువే! భలే పండితుడే!

సుభాషిణి:—మాతంగినికి ఏమీ తెలీదు; నేను చెపుతావినవే! కంసాలివాళ్ళ అబ్బాయి ఉన్నాడే — అతన్ని నువు ఎరుగుదువా?

మాతంగిని:—ఔను. చూచాను.

సుభాషిణి:—అతడు మొన్నవచ్చి యోగమాయతో చాలసేపు మాటాడినాడు ఏమి మాట్లాడుకుంటున్నారో వినిరావే అని మాదాసీదాన్ని పంపించాను. అది అరటిచెట్టు చాటునవుండి అంతా విని వచ్చింది.

మాతంగిని:— అయితే యోగమాయ సొమ్ములు చేయించుకుంటోందా ?

సుభాషిణి:— ఔనే. బంగారు గాజులు చేసుకురమ్మని చెప్పిందట కంసాలితో. వితంతునై గాజులు ధరిస్తుంది; మేలిముసుగు వేసుకుని పెళ్ళికూతురౌతుంది; ఈ ముసలితనంలో పిల్లల్నికూడా కంటుంది. దానిబుద్ధి పాడుగాను! యమదూతలీ పాపిష్టిదాన్ని ఒక కంట కనిపెడుతూనే ఉంటారు. ఆ షోకులు, ఆ షోకిళ్ళు — నలభైయేళ్ళు దాటాయి — ముక్కుకు బేసరి, కాళ్లకు కడియాలు, ఆకుపచ్చ చీర — ఉపాధ్యాయుని గృహిణి ఔతోంది. ఛీ, ఛీ, ఈ పాపి చచ్చినా బాగుండిపోను.

రామమలార్:— గాజులు, కడియాలు ధరించాలని అనుకుంటోందిగాని, దాని కోరిక మనసులోనే అణగిపోతుంది లెండి; నిన్నరాత్రి ఇనుపకడియాలు తీసుకుని రానే వచ్చారుగా !

"ఎవరు వచ్చారూ?" — అంటూ అందరూ ఆతృతగా ప్రశ్నించారు.

రామమలార్:— ఇంకా మీరు వినలేదా యేమిటి? పోలీసు ఇన్‌స్పెక్టరు వచ్చాడు పోలీసులను తీసుకుని.

"ఇన్‌స్పెక్టరు ఎందుకు వచ్చాడు? ఏం చేస్తాడు? ఏమైందీ?"

రామమలార్:— మన పెద్ద జమీందారుగారు పిలిపించారని తెలుస్తుంది. ఉపాధ్యాయుని బర్ద్వాన్‌కు పట్టుకు పోతారు. యోగమాయ వ్యవహారం ఆయనకూ తెలిసేవుంటుంది; వెళ్ళి జడ్జీగారికి చెప్పారు కామాలు! ఆయన వెంటనే యోగమాయను, ఉపాధ్యాయుని — ఇద్దరినీ పట్టుకుందామని పోలీసులను పంపించాడు కామాలు!

"ఛీ, ఛీ, గొప్పవారింటి వ్యవహారం చివరకు ఎంతకువచ్చిందో చూడండి. జమీందారీగారి మర్యాద బుగ్గిపాలైంది. కులానికి కళంకం వచ్చింది. యోగమాయ జమీందారుగారింటి కోడలు చివరకు పోలీసుల చేతుల్లోకూడా పడింది. నలుగురిలో నవ్వులపాలైపోయింది. ఇంక ముఖమెత్తుకుని ఎలా తిరుగుతుందీ!" అన్నారు అంతా.

ఇలా యోగమాయనూ, ఉపాధ్యాయునీ తూలనాడి వారు వెళ్ళారు. తరువాత వయస్సుమళ్ళిన స్త్రీలు కొందరు వచ్చి అదే విషయం చర్చింప నారంభించారు. సనాతనపురంలో పోలీసులు వచ్చారన్న విషయం ఒక్కటే ఊళ్ళో ఎక్కడచూచినా చర్చనీయాంశమైపోయింది.

శ్యామసుందరి:— విన్నావుటమ్మా అక్కా! నిన్న ధర్మపురం వచ్చాడే — ఆ యిన్‌స్పెక్టరుగారు సాయంత్రానికల్లా మన సనాతనపురంకూడా వచ్చాట్ట.

రామసుందరి:— పోలీసులు రావటం ఏమి కర్మమమ్మా! అసలు సంగతేమిటో చెప్పు, నాకు వొళ్ళు వొణుకుతోంది.

శ్యామసుందరి:— పోలీసులు రారూ మరి! ఊళ్ళో అనాచారం, అధర్మం బలిసిపోతూంటే రాకేం చేస్తారు? అప్పుడు హేమబాబు మరదన్న శివచంద్రుడు వితంతువివాహం చేసుకున్నాడు. ఇప్పుడు మళ్లీ అటువంటి పెళ్ళే జమీందారువంశంలోకూడా జరుగబోతోంది. ఆ బ్రహ్మచారి ఉపాధ్యాయుడు లేడూ — ఆయన వితంతువివాహం చేసుకోవాలని వెనక్కుటూ వచ్చాట్ట. ఈ జమీందారుబాబు బర్ద్వాన్ వెళ్ళినప్పటినించీ ఆయన కోరిక దృఢతరమైపోయింది కామాలు! యోగమాయను వైష్ణవిని చేసి తనతోపాటు లేవదీసుకు పోవాలని చూస్తున్నాడు. జమీందారు వంశా

నికి ఎంత కళంకమో చూడు? పెద జమీందారుగారు బస్తీవెళ్ళి రిపోర్టుచేశారు కామాలు! అందుకే పోలీసులు వచ్చారు.

రామసుందరి:—అయ్యో! ఎంత సిగ్గుమాలినపని అయిందమ్మా! యోగమాయను కూడా ఎలాపుట్టించిందమ్మా యీ మనిషిని! చాల అమాయికంగా ఉండేదే!

శ్యామసుందరి:— సిగ్గుమాలిన పని ఏముందీ? ఈకలియుగంలో అది ధర్మమే. అప్పుడే ఏమైంది? ఇంకా ముందు చాల సంగతులు చూస్తాం.

శివసుందరి:— ఊహుఁ. అదికాదు విషయం. పోలీసులు వచ్చింది అందుకు కాదు.

"ఎందుకు వచ్చారంటావు మరి?" — అందరూ ప్రశ్నించారు.

శివసుందరి:— ఒకసారి జమీందారుబాబు మా బాలగోపాలునితో అన్నాడట — ఉపాధ్యాయుడు వచ్చి మోసగాడనీ, ఔషధంలో విషం కలిపి త్రాగించగలడనీ, అలా ఒక మనిషిని చంపాడనీ చెప్పాడట. బహుశః ఆ ఖూనీ విషయమై పరిశోధించేందుకే పోలీసులు వచ్చిఉంటారు.

దేవసుందరి:— ఎబ్బే! అదికాదు విషయం. ఆనాడు తారిణీబాబుభార్య మన జమీందారుగారింటికి రాలేదూ? ఆమె భర్త ఆస్తిఅంతా హేమబాబు మోసంచేసి తనపేర వ్రాయించేసుకున్నాట్ట. అది విచారించేందుకే పోలీసులు వచ్చారు.

భువనసుందరి:— ఎబ్బే, అందుకుకాదు. నా కూతురు విలాసినికి పెళ్ళిఅయిన సంవత్సరమే కమలాకాంతునికికూడా వివాహమైంది. ఆ సంగతి మీకందరికీ తెలుసుగా!

శివసుందరి:— ఔనౌను. అప్పుడేగా మా బాలగోపాలుని అన్నప్రాశనకూడా అయింది.

దేవసుందరి:— ఔనౌను. అప్పుడే నా పెద్దకోడలికి సీమంతంకూడా చేశాం.

భువనసుందరి:— ఆ ఖూనీవిషయమై అసలు సమాచారం ఈనాటికి తెలిసింది కామాలు! అందుకే వచ్చివుంటారు పోలీసులు.

ఇలా ఎవరికితోచినట్టు వారు ముచ్చటించుకుని చివరకు ఇళ్ళకు పోయారు.

23

దిగుడుబావిదగ్గర స్త్రీల సంభాషణలబట్టి — మొట్టమొదట పోలీసులు ధర్మపురం వచ్చారనీ, ఆ తరువాత సనాతనపురం చేరుకున్నారనీ మనకు తెలుస్తోంది.

బర్ద్వాన్ నాజర్ అయిన తారిణీబాబు మృత్యువునుగురించి ఆయనభార్యే సందేహం వెలిబుచ్చుతోంది. దాన్నిబట్టి గ్రామప్రజలుకూడా అనుమానంగానే ఉన్నారు. కనుక తారిణీబాబు మామూలుగానే చనిపోయాడో, లేక అతని చావుకు ఏమన్నా కారణముందో, రమానాథ్ దోషియో నిర్దోషియో పరిశోధించి తెలుసుకునేందుకు జమాదార్ సాహెబ్ కానిస్టేబుల్సును వెంట పెట్టుకునివచ్చాడు.

జమాదార్ పడమటిఊళ్ళ నివాసి. ఇంగ్లీషు అంతయెక్కువగా రాదు. హిందీలోకూడా ప్రవేశం తక్కువే. కాని కంఠస్వరంమాత్రం ఖంగుమంటూ వుంటుంది. మంచి ఒడ్డూ, పొడుగూగల మనిషి. నాభివరకూ వేలాడుతూ వుంటుంది గడ్డం. తేజస్వంతమైన అతని యాకృతి చూచే పోలీసుఅధికారు లాయనకు జమాదార్ పదవి ఇచ్చియుండవచ్చును. అతనికి నెలకు 15 రూపాయలు జీతం. అంత అల్పజీతానికి తగినట్టే విచారణచేశాడు ఊళ్ళో. అనేక మందివద్ద ఏవేవో సాక్ష్యాలు పుచ్చుకున్నాడు. చివరకు సాయంత్రానికల్లా గుడారం చేరుకున్నాడు.

"ఏమైంది కథ?"- సబ్ఇన్‌స్పెక్టర్ అడిగాడు.

"తారిణీబాబు మృత్యువువిషయమై సందేహించవలసే వస్తున్నది"

"ఏమిటా సందేహం?"

"ఎవరో మొత్తానికి ఆయనచేత మందుత్రాగించి చంపేసివుంటారు"

"ఎవరు త్రాగించివుంటారు?"

"ఊళ్ళో దర్యాప్తుచేసినమీదట మాకు తెలిసినవిషయం ఏమంటే — రమానాథ్ అనే పండితుడిచ్చిన మందు త్రాగి ఆయనమరణించాడు. ఆయన పండితుడుగా కనిపించటంలేదు: పట్టి దుర్మార్గుడులా ఉన్నాడు."

"ఏం దుర్మార్గాలు చేశాడేమిటి?"

"ఆయన పోలీసులంటే దడవనే దడవడు. మనల్ని చూచి అందరూ భయపడతారుగదా! అతడు నన్నుచూచి కించిత్తయినా భయపడలేదు. నేనడి

గిన ప్రతిమాటకు జవాబు చెప్పాడు. చెబుతూ నేనడిగిన ప్రశ్నలకన్నిటికీ నవ్వుతాడే! నాతోకూడా పరాచకాలేనా అతనికి?"

"ఆమాటలకేమిగాని, ఇంతకూ ఖూనీ జరిగినట్టేనంటావా?"

"కాస్త సమర్థుడైనవాడు ఖూనీచేస్తే చప్పున ఒకపట్టాన ఒప్పుకుంటాడా? ఏమామూలువాటివాడో అయితే భయపెట్టి 'నిజమేనండి, ఖూనీ చేశాను' అని వాడిచేత ఒప్పించగలుగుతాం. వెంటనే రిపోర్టు బనాయించి కేసు పెడతాం. అంతటితో పోలీసువారి పని ముగుస్తుంది"

"ఖూనీచేసినట్టు అతనిచేత మనం ఒప్పించినంతమాత్రమే కేసు రుజువైనట్టేనా?"

"కాదండీమరి? నేనే ఖూనీచేశానని ఒప్పుకున్నవాణ్ణి మేజస్ట్రీటు వొదిలి పెడతాడా?"

"మేజస్ట్రీటు తనిఖీచేస్తాడు. జడ్జి కేసుకొట్టివేస్తాడు. అప్పుడో?"

"అప్పుడు మనమేంచేస్తాం. ఆ పొరపాటు జూరీలదన్నమాట"

జమాదారు ఎక్కువ చదువుకున్నవాడు కాదుకనుక బుద్ధికూడా చురుకైనది కాదని సబ్ఇన్స్పెక్టరుకు తెలుసు. అందుచేత పరిశోధనకు తానే స్వయంగా బయలుదేరివెళ్ళాడు. అతడు జమాదారువలె ఒడుపాడుగుగల మనిషి కాదు; అయినా మంచిబుద్ధి చాకచక్యంగలవాడు. బాకర్‌గంజ్‌లో అతని నివాసం. కాన్స్టేబిల్ దగ్గరనించి ఇన్స్పెక్టరు అయినాడు. పైఆఫీసర్ల ప్రాపకం సంపాదించాడు. తన గ్రామంలో చక్కని యిల్లు కట్టించుకున్నాడు. భార్యకు బంగారుసొమ్ములకొరత లేనేలేదు. అతని పిల్లలుకూడా ఎప్పుడూ విలువైనదుస్తులు ధరించి ధనవంతులపిల్లల్ని మించివుంటారు. ఠాణాకు సమీపంలో ఒక బాల వితంతువు ఉంది: ఆమెకుగాను పన్నెండుతులాల బంగారం పెట్టి ఒకచంద్రహారం చేయిస్తున్నాడు. నౌకర్లు ఉన్నారు; వంటమనిషి ఉంది. ఆయనకు నెలకు 65 రూపాయలజీతం.

అతడు స్వయంగా ధర్మపురంలో పరిశోధనలు ఆరంభించాడు. ప్రతి రోజూ తన యత్నఫలితాలను డైరీరాసి ఠాణాకు పంపుతూవున్నాడు. చివరకు రమానాథే ఔషధంలో విషంకలిపి తాగించి తారిణీబాబును చంపాడని, అందుకు తగిన సాక్ష్యాలన్నీ బనాయించాడు; రమానాథ్‌ను జేకీలుతగిలించి తీసుకుపోదామనుకుంటున్నాడు. ఇంతలో సర్కిల్ ఇన్స్పెక్టరువచ్చాడు.

సర్కిల్ శిక్షితయువకుడు. కాలేజిలో చదువుకున్నాడు; కులీనుడు. ధర్మాధర్మజ్ఞానం కలవాడు. బర్ద్వాన్‌లో అందరికీ అతనంటే గౌరవముంది.

అతనికి న్యాయమేగాని పక్షపాతంలేదు. అతను ధర్మపురం వచ్చినప్పుడు సబ్ ఇన్స్పెక్టరు కుర్చీలోపడుకుని చుట్ట కాలుస్తున్నాడు. ఎదురుగా ఉపాధ్యాయుడు నిల్చునివున్నాడు: అతనిచేతులకు బేడీలు వున్నాయి.

అదిచూచి సర్కిల్ ఆపాదమస్తకం మండిపోయాడు. సబ్ఇన్స్పెక్టరును గట్టిగా ఒకలెంపకాయ కొడదామనిపించింది. కాని ఆక్రోశాన్ని అణచుకుని తీవ్రస్వరాన ప్రశ్నించాడు— "ఏమిటిది?"

సబ్ఇన్స్పెక్టరు లేచినిల్చున్నాడు. "ఈ ఖూనీలో అపరాధిని బర్ద్వాన్ పంపుదామన్న యత్నంలోవున్నాను. మీరేవచ్చారు; చాలసంతోషం."

"ఖూనీనేరం రమానాథ్ ఉపాధ్యాయునిమీదనే మోపుతున్నావా? నువ్వు బాగావిచారించే నిశ్చయించావా?"

సబ్ఇన్స్పెక్టరు జవాబుచెప్పలేకపోయాడు.

సర్కిల్ ఉపాధ్యాయునిబేడీలు వూడదీయించిఅన్నాడు— "మహాశయా క్షమించండి. అకారణంగా మిమ్మల్ని హింసించినందుకు క్షమాపణ వేడుకుంటున్నాను"

"క్షమాపణ అడగటంవల్ల ప్రయోజనం ఏముంది? సబ్ఇన్స్పెక్టరుగారు తమకర్తవ్యాన్ని పాలిస్తున్నారు"

"మీరుకూడా అలాఅంటేఎలా? దేశంలో అనేకమంది ధూర్తులు, దుర్మార్గులు, దొంగలు, అసత్యవాదులు 'కర్తవ్యసాధన' అనేపదాన్ని బాగా నేర్చుకున్నారు. కర్తవ్యసాధనమన్నముసుగులో దేశాన్ని నాశనంచేస్తున్నారు. అట్టి కర్తవ్యసాధనవల్ల స్వార్థసాధనమే వారి ప్రయోజనం. సరె, మీరు జామీనుఇచ్చి ఇంటికిపోండి. నే నీకేసుకుసంబంధించిన కాగితాలన్నీచూస్తాను. అవసరమైతే తమకు కబురుచేస్తాను"

సర్కిల్ సబ్ఇన్స్పెక్టరును ఠాణాకు పంపించేశాడు. కేసుకు సంబంధించిన కాగితాలన్నీ చూచాడు. సూపరింటెండెంటుకు రిపోర్టు పంపుతూ "విషప్రయోగం జరిగినదన్నవాదం అబద్ధం. అదిఅంతా గ్రామజమీందారు కల్పించినకథ. తారిణీబాబు రోగంవచ్చి చనిపోయాడు"— అని కూడా వ్రాశాడు. కాని రిపోర్టులో విషప్రయోగం జరిగినట్టు రాయబడివున్నదికనుక అపరాధిని వెంటనే బర్ద్వాన్కు పంపించవలసినదిగా పైఆఫీసరువద్దనించి హుకుం వచ్చింది. నిజానిజాలు కోర్టులో తేలవలసియున్నది.

సర్కిల్ చాల చింతించాడు. తన ఖర్చుమీదనే బండిమీద రమానాథ్‌ను బర్ద్వాన్‌కు పంపించాడు.

ఇంత విపత్తు సంభవించినా రమానాథ్ ముఖంలో దైన్యచిహ్నమే లేదు. భయవిహ్వలుడు కానే లేదు. అతని ముఖకాంతి రవంతకూడా తగ్గలేదు. వెడుతూ కొడుకును కావిలించుకుని నవ్వుతూ అన్నాడు— "నేను బర్ద్వాన్ వెళ్ళివస్తానురా నాయనా? నీకేం భయంలేదు; నేను క్షేమంగా తిరిగివస్తాను"

దయానాథ్ కన్నుల్లో నీళ్ళు తిరిగాయి. తండ్రికి పాదాభివందనంచేసి తిరిగివచ్చాడు. హేమచంద్రుడుకూడా కన్నీళ్ళు కార్చడంచూచి రమానాథ్ అన్నాడు— "హేమబాబూ! ఆకన్నీళ్ళు తుడిచేసుకో. ధైర్యం మనచేతుల్లోనించి జారిపోరాని వస్తువుసుమా! మన అధైర్యం మన శత్రువులకు కనిపించకూడదు. పాపులు భయపడతారు; పాపానికితప్ప మరిదేనికీ మనం భయపడనవసరంలేదు."

తరువాత ఉపాధ్యాయుడు హేమచంద్రుణ్ణి ఏకాంతంగా తీసుకుపోయి ఈకేసును అతడెట్లా నిర్వహించి అడ్డుకోవలసినదీ—అన్నివిషయాలూ చెప్పాడు.

ఆరాత్రి హేమచంద్రుడుకూడా సుమిత్రను తీసుకొని బర్ద్వాన్ వెళ్ళిపోయాడు. అమర్నాథు ఉదయం రైలెక్కి కలకత్తా వెళ్ళాడు.

24

నేడే తారిణీబాబు మృత్యువునుగురించిన కేసు విచారణ. బర్ద్వాన్ కోర్టంతా జనంతో నిండివుంది. జిల్లామేజస్ట్రేటు తారిణీబాబును బాగా ఎరిగివున్నాడు. పెన్షన్‌కోసం తారిణీబాబు బర్ద్వాన్‌కు వచ్చినప్పుడల్లా మేజస్ట్రేట్ ఆయన్ని తన గదిలోకి తీసుకుపోయి ఆప్యాయంగా యోగక్షేమాలు ముచ్చటించేవాడు. ఆయనకు ఆనరరీమేజస్ట్రేటు పదవి యిప్పించాలని కూడా ప్రయత్నించాడు. ఇంతలో ఆయన చనిపోయాడని విని చాల విచారించాడు. ఆయనభార్య పెట్టిన అర్జీ చూచి మరింత క్షుబ్ధహృదయుడైనాడు. ధర్మపురంలో ఒక ప్రసిద్ధ భూస్వామి వృద్ధాప్యంలో దుష్టులపాలు కావటం, ఒక పశ్చిమదేశపు సాధువు ధనలోభియై అతనికి విషం ఇవ్వటం, ఆయన భార్యను నిరాశ్రయనుచేసి మరొక విల్లు రాయించటం, ఆయన చనిపోగానే

పాపం ఆ భార్యను సనాతనపురం వెళ్ళగొట్టటం — ఈ మొదలైన సంఘటన లన్నీ తలచుకుని మేజస్ట్రేటు అత్యంత సంతప్తచిత్తుడైనాడు. ఆ పశ్చిమదేశపు సాధు అంత దుర్మార్గుడా? అటువంటి హింసాపరులుకూడా ప్రపంచంలో ఉన్నారా? ఆయనకు చాల కోపంకూడా వచ్చింది. జాగ్రతగా పరిశోధనలు జరుపవలసిందని పోలీసులను ఆజ్ఞాపించాడు.

దారోగా పంపించిన రిపోర్టుయావత్తూ ధ్యానపూర్వకంగా చదువుకున్నాడు; సంతుష్టుడైనాడు. రమానాథ్‌పై చాల కోపం వచ్చేసింది. ఆ సాయంత్రం చీట్లాట ఆడుతున్నప్పుడు సూపరింటెండెంటుతో అన్నాడు— "మీ సబ్ఇన్స్పెక్టరు మంచి తెలివైనవాడుసుమీ! వొప్పజెప్పినపని చక్కగా చేస్తాడు. కాని సర్కిల్ వట్టి గాడిదలా వున్నాడే!"

ఆనాడు గుడ్‌ఫ్రైడే. సబ్ఇన్స్పెక్టరు మేజస్ట్రేటు గదిలోకివెళ్ళి, "సాక్షులను ఇవాళే విచారించటం మంచిది. లేకపోతే వాళ్ళ బుద్ధులు మారిపోవచ్చు. అతడు పచ్చిమోసగాడు, సామాన్యుడుకాడు. అవకాశం ఇచ్చామంటే సాక్షులను త్రిప్పుకోగలడు. పోలీసుకేసులన్నీ వేడిలోనే జరిగిపోవాలి; చల్లబడిపోతే పలావులాగ రుచివుండదు"— అన్నాడు. మేజస్ట్రేటుకుకూడా చప్పున విచారణ ఆరంభంచెయ్యాలనే ఆతృతగావుంది. కాని వకీలు సెలవు మీద ఇంటికి పోయివున్నాడు. అటువంటి సమయంలో విచారణ ఆరంభం చెయ్యటం అన్యాయంగా వుంటుందని మరి మూడురోజులు వాయిదావేశారు.

ఈలోగా ఒక సన్నపాటి వ్యక్తి జామీనుమీద రమానాథ్‌ను విడిపించుకుపోవాలని వచ్చాడు. మేజస్ట్రేటుకు చాల కోపంవచ్చింది. "పచ్చిఖూనీదారును జామీన్‌మీద విడిచిపెట్టమంటావా? తారిణీబాబు మన ప్రాంతాల్లో గౌరవనీయుడైన వ్యక్తి. అటువంటివాడికి తగిన శిక్ష విధించవలసిన సమయం ఆసన్నమైంది. నువు తారిణీబాబును ఎరుగుదువు. అయినా హంతకుని రక్షించాలని ఆతృతపడుతున్నావా? అతగాడికి జామీన్ ఇస్తావా?"— అంటూ గర్జించాడు. మేజస్ట్రేటు అత్యంత కోపగ్రస్తుడై ఉన్నందున ఇది సమయం కాదనుకుని ఆ వచ్చిన పెద్దమనిషి ఒక నమస్కారంచెప్పి మరలిపోయాడు.

సెలవురోజు గడిచిపోయింది. సబ్ఇన్స్పెక్టరుకు చాల విచారంగా వుంది. తాను కూడగట్టి తెచ్చిన సాక్షులు తిరిగిపోతారేమో! సత్యసంధుడు, సజ్జనుడు అయిన రమానాథ్‌పై మనమెందుకు తప్పుడుసాక్ష్యాలు చెప్పాలి?— అని వాళ్ళంతటవాళ్ళే మారిపోతారేమో! అయినా ఈ 'కేసు' ఆధారంగా

చేసుకుని మంచి 'ప్రమోషన్' ఆర్జించాలని ఉత్సుకతతో ఉన్నాడు సబ్ఇన్స్పెక్టరు.

బర్ద్వాన్‌పట్నంలో ప్రతియింటా తారిణీబాబు మృత్యువునుగూర్చిన ప్రసంగమే. అతని ఆకస్మికమరణవార్త విని ప్రజలంతా మొదట ఆశ్చర్య పోయారు; క్రుద్ధులైనారు. కాని క్రమేణా అసలుసంగతులు బయటపడుతూ వచ్చాయి. కామినికాంతుని దుండగమూ, సబ్‌స్పెక్టరు తెలివితేటలూ వారికి తెలిశాయి. కాగా సబ్ఇన్స్పెక్టరు ప్రజలకు తనముఖం చూపెట్టలేకపో తున్నాడు.

సెలవురోజులు గడిచినై. మేజస్ట్రేటు స్వయంగా ఈ కేసు విచారించ టానికి పూనుకున్నాడు. కచేరీఅంతా జనసమూహంతో నిండిపోయింది. చుట్టు పట్టుల పల్లె ప్రజలుకూడా బర్ద్వాన్ నాజర్‌గావుండిన తారిణీబాబు హత్యను గురించి కేసు విచారణకు కుతూహలచిత్తులై వచ్చారు. మేజస్ట్రేటు గంభీర ముద్రవహించి కూచున్నాడు. అతనిప్రక్కనే సూపరింటెండెంటు ఉన్నాడు. కచేరీ గుమాస్తాలంతాకూడా ఈ కేసు విచారణ చూదామని తమతమ పనులు విడిచిపెట్టి వచ్చారు. వకీళ్ళుఅంతా ఆసీనులై ఉన్నారు. ఈ కేసు ఆరంభిం చేందుకు సర్కార్‌వకీలుకూడా అక్కడే ఉన్నాడు. అతనిది తేజఃపూర్ణమైన ఆకృతి; సూక్ష్మబుద్ధి గలవాడు.

ఆయనప్రక్కనే స్థూలకాయుడు గారీప్రసన్నబాబు కూచుని ఉన్నాడు. ఆయన దీర్ఘదర్శి, బుద్ధిశాలి, బర్ద్వాన్‌లో పేరుప్రతిష్ఠలు గలవాడు. ఆయనయింట్లో లక్ష్మి, నాలుకపై సరస్వతి నివాసం చేస్తున్నారు. విద్య, ధనం, గౌరవం – ఉండవలసినవన్నీ ఉన్నాయి. ఆయన చాల అదృష్టవంతుడనే చెప్పాలి. ఇతర వకీళ్ళందరికీ ఆయన ఆదర్శప్రాయుడు. ధనవంతులంతా అవ సరంపట్టినప్పుడల్లా సలహాలకు ఆయనవద్దకే వెళ్ళాలని వాంఛిస్తారు. కాగా నానాటికీ ఆయన కీర్తి వృద్ధిచెందినది. ఆయనతో దీటైన వకీలు మరెవరూ లేరు.

ఆయన ప్రక్కనే పద్మలోచనబాబు ఉన్నాడు. సన్నగా, బక్కపల చగా ఉంటాడు. మంచి బుద్ధిశాలి. మంచి కార్యదక్షుడు. సర్కారువారి ఆదరణకు పాత్రుడు. బర్ద్వాన్‌లో మంచి మర్యాద, అధికారం సంపాదించిన వాడు.

ఆయన ప్రక్కన శ్యామలాల్ ఉన్నాడు. అతడు నిష్కపటి; అత్యంత చతురుడు; మధురభాషి. అతనంటే అందరికీ ప్రీతి.

ఇలాగ ప్రజ్ఞావంతులైన వకీళ్ళంతా ఉపస్థితులై ఉన్నారు. న్యాయాలయం ఒక పద్మసరోవరంలా ఉంది. వకీళ్ళు ఉచిత నేపథ్యధారులై తమ్మిపూవుల్లా భాసిల్లుతున్నారు.

రమానాథుని పొడుగైన గడ్డమూ, ప్రతిభావంతములైన నేత్రాలూ చూచి అందరూ చకితులైనారు. అసాధారణశాస్త్రవిజ్ఞానము గలవాడు, వేదవేదాంగాలు కంఠస్థమైనవాడు, నాలుకపై సరస్వతి నాట్యం చేస్తూన్నవాడు, బహుకాలం కాశీ, ప్రయాగ ఇత్యాది పుణ్యక్షేత్రాల్లో సంచరించి వచ్చినవాడు, యాభైసంవత్సరాల వయస్సులో కూడా యువకునివలె దృఢకాయుడై యున్నవాడు, తన జీవితశేషాన్ని ధర్మశిక్షావ్యాప్తికై వినియోగింప దలచినవాడు, ప్రాచీన ఋషితుల్యుడైన వ్యక్తి — ఇతడా తారిణీబాబును హత్యచేశాడు? ఈతని శుభ్రలలాటమా హత్యానేరంతో కళంకితమైనది?

పెద్దపెద్ద వకీళ్ళంతా సర్కారుపక్షమే వహించారు. అక్షీణకాయుడైన వకీలుమాత్రం రమానాథ్ పక్షాన ఉన్నాడు. అతనికి మేజస్ట్రేటు భావం తెలుసు. అందుచేత ఒక అర్జీ రాసి దాఖలుచేశాడు. అర్జీలో ఏమిరాశాడంటే—

మేజస్ట్రేటుగారు తారిణీబాబునూ, సనాతనపుర జమీందారైన కామినీకాంతునీ బాగా ఎరిగివున్నారు. తారిణీబాబుభార్యా, కామినీకాంతుడూ కలిసి ఈకేసు బనాయించారు. కనుక ఈకేసు విచారించేభారం మేజస్ట్రేటుగారు మరొకరికి ఒప్పజెప్పటం ఉచితం. లేదా ఎదిరిపక్షం హైకోర్టులో అపీలుచేసుకుంటుంది.

ఆ అర్జీచూచుకుని మేజస్ట్రేటు చాలకోపగించుకున్నాడు. సూపరింటెండెంటు నీరసంగా నవ్వుకున్నాడు. సబ్ఇన్స్పెక్టర్ భయంతో వణికిపోయాడు; ఎందుచేతనంటే తాను బనాయించిన కేసుయావత్తూ మట్టిపాలై పోయేటట్టుంది.

అప్పుడు మేజస్ట్రేటు రమానాథ్‌నుపిల్చి ఇలా అన్నాడు— "ఈ కేసు చాలజటిలంగా కనిపిస్తోంది; అందుచేత నేనే స్వయంగా విచారించాలని కోరుతున్నాను. ఇందుకు నీఅభ్యంతరం ఏమిటి?"

"మీరు న్యాయమూర్తులు. మీరు న్యాయంతేల్చగల పక్షంలో నాకేమీ భయంలేదు. తమరే విచారించండి పోనీ"— అన్నాడు రమానాథ్ ధీరంగానే.

అదివిని రమానాథ్‌వకీలు ఆశ్చర్యపోయాడు. విచారణ ఆరంభం అయింది.

25

సనాతనపురంలోని డాక్టర్ మొదటి సాక్ష్యం. అతను తన వాఙ్మూలం ఇచ్చాడు. — "తారిణీబాబు సుస్తీగా ఉన్నప్పుడు నేను తరుచు వెళ్ళి చూచి వస్తూవుండేవాణ్ణి; మందుకూడా నేనే ఇచ్చాను. అతనికి వచ్చినది పెద్దజబ్బు ఏమీ కాదు. మామూలు జ్వరమే. అతనికి సుమారు 55 సంవత్సరాల వయస్సు వుంటుంది. మామూలు జ్వరంతోనే అతను మరణించాడంటే నమ్మతగిన విషయం కాదు. రేపు అతను చనిపోతాడనగా ఆ లోగడ దినమే నే నాయన్ను చూచి వచ్చాను. జ్వరం తీవ్రంగా ఏమీ లేదు. మృత్యులక్షణాలేమీ నాకప్పు డతనిలో కనిపించలేదు. మర్నాటికల్లా అతను చచ్చిపోయాడని వినేసరికి నాకు చాల ఆశ్చర్యంవేసింది. వెళ్ళి శవాన్ని చూదామనుకున్నాను. కాని ఆరాత్రే రమానాథ్ శవాన్ని తగలేయించాడని తెలిసింది."

ఇలాగే — తారిణీబాబుకు వచ్చినది మామూలు రోగమే అయినా ఆకస్మికంగా చనిపోయాడంటూ — ఆయన యింట్లోవుండే ఇంకా ఒకరిద్దరు వ్యక్తులు సాక్ష్యం యిచ్చారు.

తరువాత సనాతనపురంలోని స్కూల్ మాస్టర్ ఒకాయన ఇలా సాక్ష్యం చెప్పాడు. — రేపు చనిపోతాడనగా తారిణీబాబు లోగడ దినమే — తానిదివరకు రాసిన విల్లునామా రద్దుచేసి కొత్త విల్లు రాశాడు. దాని ప్రకారం తన యాస్తి యావత్తూ సుమిత్రకూ, సుధకు దఖలు పరచాడు. ఇలాగ విల్లు మార్చి రాయమని రమానాథ్ తారిణీబాబును చాల రోజులనుంచీ మెదడు వినుస్తూ ఉన్నాడు; చాలమందితో ముసలివాడింకా ఎన్నాళ్ళో బ్రతుకడని కూడా చెబుతూవచ్చాడు. కొత్త విల్లు రాసినప్పుడు రమానాథ్ అక్కడే ఉన్నాడు. ఆ విల్లు సాక్షి దస్కత్ చేసినవారిలో రమానాథ్ ఒకడు. ఆరాత్రే అకస్మాత్తుగా తారిణీబాబు చనిపోవటం జరిగింది.

"తారిణీబాబు నిద్రపోతున్నాడు. రమానాథ్ ఇంట్లోనే ఉన్నాడు. అర్ధరాత్రి అయ్యేసరికి అకస్మాత్తుగా తారిణీబాబు చనిపోయినట్టు తెలిసింది. మేమంతా గబగబా వెళ్ళి చూచాం; ఆయన నోట్లోనుంచి నురుగు వస్తోంది. విషం త్రాగి చనిపోయినప్పటి వ్యవస్థే మాకు అక్కడ కనిపించింది. ఆసంగతే మా అమ్మగారితో వెళ్ళి చెప్పాం; ఇంకా ఇతరులకు ఎవరికీ చెప్పకుండా రమానాథ్ మమ్మల్ని అడ్డగించాడు. ఆరాత్రే శవాన్ని తగులబెట్టించాడు" — అంటూ తారిణీబాబు నౌకర్లు సాక్ష్యం చెప్పారు.

సుషమకి పుట్టింటినుంచి ఒక దాసీది వచ్చి ఇలా సాక్ష్యం ఇచ్చింది —
"రమానాథ్‌గారే తారిణిబాబుగారికి మందు ఇస్తున్నారు. ఆనాటిరాత్రి వారు నన్ను పిల్చి ఒక మూలికఇచ్చి బాగా పిండిగొట్టి తీసుకురమ్మని పురమా యించారు. నేను అలాగే పిండిచేసి తీసుకువచ్చాను. దానిలో నీళ్ళు కలిపి ఒక చటాకు రసం తీశారు. చూడగా అదేదో విషవృక్షపు వేరులాగే కనిపించింది నాకు. రసంతీసి అక్కడపెట్టి నేను వెళ్ళిపోయాను. దాన్ని బాబుగారి చేత ఎప్పుడు తాగించారో నాకైతే తెలియదు. తరువాత ఆయన చనిపోయాక నాకు అనుమానం కలిగింది: అందుకని ఆ మిగిలిన మూలికతీసి ఇన్‌స్పెక్టరుగారికి ఇచ్చాను. రమానాథ్‌గారికి రకరకాల వనమూలికలు తెలుసును. మందిచ్చి రోగులను చంపటంకూడా ఆయనకు తెలుసు. ఔషధాలకోసం ఆయనవద్దకు చాలమంది వచ్చి పోతూవుంటారుకూడాను."

ఆ వనమూలికను డాక్టరుకిచ్చి పరీక్ష చేయించవలసినదిగా ఇద్దరు పోలీసులను పంపించడమైంది. ఆ పరీక్షించిన డాక్టరువచ్చి ఇలా చెప్పాడు —
"నేనా మూలికను బాగా పరీక్షచేశాను. దానిరసం నిజంగా చాల హానికరమైనదే. కొంచెం అధికంగా తాగిస్తే మనిషి చావటం తథ్యమే"

సనాతనపురంలోని ఒక భూస్వామికూడా తన సాక్ష్యం నివేదించాడు —
"నేను తారిణీబాబు దహనక్రియలప్పుడు అక్కడే ఉన్నాను. రమానాథ్, హేమబాబూ గుసగుసలాడుకుంటూ ఉండగా నేను స్వయంగా విన్నాను. 'నేటితో పీడా వొదిలిపోయింది. సుమిత్రకూ, సుషమకూ వారిపైతృక సంపత్తి మళ్ళీ వాళ్ళకు లభించింది' — అంటున్నాడు హేమబాబు. 'మన విషమూలిక ఎటువంటిపనైనా సాధించగలదు' — అంటున్నాడు రమానాథ్"

ఇలా అన్నిసాక్ష్యాలూ ముగిశాయి. అప్పటికే సాయంత్రం అయిదు గంటలయింది. కేసువిచారణ మరునాటికి వాయిదావేసి మేజస్ట్రేటు లేచాడు.

26

మర్నాడు పదకొండుగంటలకు మళ్ళీ కచేరీఅంతా నిండిపోయింది. రమానాథ్‌నుతెచ్చి కోర్టులో హాజరుపరచారు. మేజస్ట్రేటుకూడావచ్చి తన ఆసనం అధిష్ఠించాడు.

కోర్టుగుమాస్తా ఛార్జిషీటు తయారుచేసి ఇచ్చాడు. మేజస్ట్రీటు కలం ఒకటి చేత్తో పుచ్చుకుని ఆలోచనా పరుడై ఉన్నాడు.

ఆసమయంలో కచేరీ బైట ఏదో కాస్త కోలాహలం బయలుదేరింది. గుర్రపుబండీ ఒకటివచ్చి ఆగింది. అందులోనుంచి ఇద్దరు వ్యక్తులు దిగారు. దిగి గబ గబా కచేరీలోకి నడచి వెళ్ళారు.

అందులో ఒకర్ని బర్ద్వాన్‌లోని వకీళ్ళంతా బాగా ఎరుగుదురు. ఆయన చంద్రనాథబాబు, హైకోర్టువకీలు. మేజస్ట్రీటు చేతిలోని కలం క్రిందపెట్టి ఒకసారి ఆయనకేసి చూచాడు. ఆ వకీలు వెనకనే హేమబాబుకూడా ఉన్నాడు. ఇద్దర్నీచూచి రమానాథ్ ఆశ్చర్యపోయాడు.

"నేను రమానాథ్ పక్షాన వాదించేందుకు వచ్చాను. తమ ఆజ్ఞఅయితే నేను ఈ సాక్షుల్ని నాలుగు ప్రశ్నలు అడుగుతాను" అన్నాడు చంద్రనాథ్ మేజస్ట్రేటును ఉద్దేశించి.

"సాక్షుల వాఙ్మూలాలు నిన్ననే తీసుకోవటమైంది. ఇవాళ మళ్ళీ వాళ్ళందర్నీ పిలిపించి కాలయాపన చేయటంవల్ల ప్రయోజనం కలిగించదు. మీరు అంత కోర్గాఉంటే హైకోర్టులో విచారణకు వచ్చినప్పుడు క్రాస్ పరీక్ష చేద్దురుగాని" – అన్నాడు మేజస్ట్రీటు.

"సాక్షులను పిలిపించవలసిన పనియేమీ లేదు. వారంతా కచేరీ చేరువనే హాజరై ఉన్నారు. తమరు ఆజ్ఞయిస్తే నేవెళ్ళి పిల్చుకువస్తాను. నేను క్రాస్ పరీక్ష చేయటానికి ఒక గంట చాలు. క్రాస్‌పరీక్ష లేకుండా అపరాధం నిర్ణయించి శిక్ష విధించటం న్యాయం కాదు. క్రాస్‌పరీక్షకూడా అయినతర్వాత కోర్టువారు ఎలా భావిస్తే అలాగే తీర్పు చెప్పవచ్చును"

మేజస్ట్రీటు ఒప్పుకోక తప్పిందికాదు. పోలీసులు పట్టుకువచ్చిన సాక్షులు అంతా బైట కామినీకాంతుని చుట్టూకూచుని పొగపీలుస్తున్నారు. వారంతా మళ్ళీ కోర్టులోనికి రావలసివచ్చింది.

క్రాస్ పరీక్షలో మొదటిసాక్షి అసలు డాక్టరే కాదని తేలిపోయింది. అతను డాక్టరుపరీక్ష ఏమీ ప్యాసు కాలేదు. ఒక ఆస్పత్రిలో కాంపౌండరుగా ఉండేవాడు. త్రాగుబోతు అవటంచేత ఆ ఉద్యోగం కాస్తా ఊడిపోయింది. నాటి నుంచీ క్వినైన్ మాత్రలు అమ్ముకుంటూ బ్రతుకుతున్నాడు. కామినీకాంతునికి కలకత్తానుంచి అప్పుడప్పుడు వేశ్యలను పిల్చుకవస్తూ ఉంటాడు. తారిణీబాబు చాలరోజులనుంచీ రోగగ్రస్తుడైయే వున్నాడని ఒప్పుకున్నాడు.

తరువాత రెండవసాక్షిని క్రాసుపరీక్ష చేయగా అతడీలాగున చెప్పాడు— "నేను కామినీకాంతుని ఆశ్రితుడను. కేవలం విల్లు రాయబడిననాడు మాత్రమే నేను ధర్మపురం వెళ్లాను. రమానాథ్ తారిణీబాబును కొత్తవిల్లు రాయవలసినదిగా బలవంతంచేసినట్టు నాకేమీ తెలియదు. కాని సనాతనపురంలో చాలామంది అలా అనుకుంటూఉంటే విన్నాను. అంతకన్నా నాకెక్కువేమీ తెలియదు."

విషమూలికనుగురించి సాక్ష్యంచెప్పిన స్త్రీకూడా క్రాస్‌పరీక్షలో ఇలా చెప్పింది—"నేను తారిణీబాబుగారింట దాసీనికాదు. తారిణీబాబుగారు చనిపోయినరాత్రి నేను వారింటికెళ్ళినమాట నిజమే. రమానాథబాబు నాకు ఒక మూలికయిచ్చి రసం తీయించినమాటకూడా వాస్తవమే. అయినా అది విషమూలికేనని నేను ఖచ్చితంగాచెప్పలేను. ఇన్‌స్పెక్టరుగారు వెదకితెచ్చి డాక్టర్‌చేత పరీక్షచేయించిన రసం, అప్పుడు నేనుతీసిన రసమేననికూడా చెప్పలేను."

ఆతరువాత ఇన్‌స్పెక్టరుగారిని క్రాస్ పరీక్షచేశారు. అతను ఈక్రింది విషయాలన్ని ఒప్పుకున్నాడు — "బాకర్‌గంజ్ జిల్లాలో ఒక పల్లెటూరు నా నివాసస్థానం. మొదట నే నక్కడే పోలీసు ఉద్యోగంచేశాను. తరువాత బాంకుడా జిల్లాలో కూలీ కంట్రాక్టుపని చేశాను. అందులో నాకు చాలా లాభం వచ్చింది. ఒక కాపురం చేస్తోన్న స్త్రీని లేవదీసుకు పోతూంటే పట్టుబడ్డాను. నామీద కేసుపెట్టారు. శిక్షవేశారు. ఆశిక్షఅయినతరువాత చాలకష్టంమీద కాన్‌స్టేబిల్ ఉద్యోగంసంపాదించాను. అప్పటినించీనమ్మకంగానే పనిచేస్తున్నాను. ఈ కేసుసందర్భంలో స్వయంగా నాసనాతనపురంవెళ్ళి పరిశోధనలు సలిపాను. సాక్షులనందరినీ కూడదీసి కామినీకాంతబాబు నాకు చాల సాయంచేశారు. విషమూలికనాకు తారిణీబాబుగారింట్లోనే దొరికింది. దాన్ని దాసీదే తెచ్చిపెట్టిందో, మరింకెవరైనా తెచ్చారో నాకైతే తెలియదు."

తారిణీబాబు శవం తగలబడుతూన్నప్పుడు రమానాథ్ హేమచంద్రులు మాటాడుకుంటూండగా విన్నానని సాక్ష్యం చెప్పిన పెద్దమనిషికూడా — ధర్మపురం గ్రామం ఎలాఉంటుందో, ఆవూరి స్మశానం ఎటువైపు ఉన్నదో— ఈమొదలైన వివరాలేమీ చెప్పలేకపోయాడు. తాను నిజంగా ఒక భూస్వామి కాదనీ; కలకత్తాలో కామినీకాంతుని బంగాళాలో ఉండేనౌకరునుమాత్రమే ననీకూడా ఒప్పుకున్నాడు.

ఈసంగతులన్నీ విని మేజస్ట్రీటు కలం బల్లమీదపెట్టి గడ్డం తడుముకుంటూ కూచున్నాడు. ఆయన విశేషంగా కాలజ్ఞుడు కాకపోయినా బుద్ధి

హీనుడు, హృదయశూన్యుడు కాదు. కేసు ఇలా మారిపోతూ ఉండటంచూచి అతడు చాల విచారించాడు. రమానాధుని చింతారహితశాంత పూర్ణవదనాన్ని చూచాడు. మేజస్ట్రీటు ముఖభావాలు గమనించి సబ్ ఇన్‌స్పెక్టరు చింతాక్రాంతుడైనాడు. అతనికి ముచ్చెమటలు పోశాయి. పోయి వరండాలో నిల్చున్నాడు.

చంద్రనాధబాబు కోర్టువారిని ఉద్దేశించి ఇలా పలికాడు — "రమానాథ్ నిరపరాధి; విద్వాంసుడు; ధర్మశీలి. దుష్టులైనవారి మోసంలో చిక్కుకుని అవస్థలపాలైనాడు. ఈ సాక్షులంతా కామినీకాంతుని అనుచరులేనని తేలిపోయింది! అతని ప్రోత్సాహం వల్లనే ఈ అబద్ధపుకేసు బనాయించబడినది. విషమూలికగాథ వట్టి అసత్యం, ఈ అసత్యాన్నే ఆధారంగా చేసుకుని సబ్ ఇన్‌స్పెక్టర్ రమానాథ్‌ను నేరస్థునిగా నిరూపించటానికి ప్రయత్నించాడు. ఇంకా కోర్టువారికి సందేహంగా ఉంటే రమానాథ్ పక్షంవారి సాక్షులద్వారా వివరాలు చెప్పిస్తాను.

"అభియోగం తెచ్చినవారి సాక్ష్యాలే నిలువలేకపోయినప్పుడు ఇంకా ఎదిరి పక్షంవారి సాక్ష్యాలు కూడా దేనికి?" — అన్నాడు మేజస్ట్రీటు;

"ఇతర కేసులలో అక్కర్లేకపోవచ్చు. కాని ఈకేసులో అవసరంవుంది. ధర్మపరాయణుడు, సచ్ఛీలుడు అయిన ఒక పెద్ద మనిషిని కోర్టుకు లాక్కొచ్చారు. ముసలితనంలో రోగంవచ్చి ఒకడు చనిపోతే, విషంపెట్టి చంపినారని అబద్ధాలు బనాయించారు. విషమూలిక ఎలావుంటుందో కూడా వీరెవరికీ తెలియదు. అయినా పోలీసులు పెట్టిన ఈకేసుకు ఆవిషమూలికే ఆధారం. డాక్టర్‌చేత దాన్ని పరీక్షచేయించారు. అది నిజంగా విషమూలికేనని రుజువు అయితే దోషం నిరూపణ అయినట్టే. రమానాథ్‌కు ప్రాణదండన విధిస్తారు; కాని రమానాథ్ నిర్దోషి అని రుజువు అయితే, కుత్సితులై యీ కేసును బనాయించినవారిని శిక్షించటం మీవంతు. కపటవర్తనులైన పోలీసు ఉద్యోగులు ఈదేశంలో చాలమంది ఉన్నారు. వారి అన్యాయాలు, క్రౌర్యాలూ రుజువైనప్పుడు, వారిని వెడలనడిపించి ప్రభుత్వం ప్రజలను న్యాయంగా పరిపాలించాలి. మీరు కేవలం న్యాయవిచారకులే కాదు; ఈజిల్లాకు శాసనకర్తలు కూడాను. ఇంకా నాకు రెండు గంటల వ్యవధి దయచేయించండి. మీ సందేహాలన్నీ పోగొట్టగలను. ఈ కేసు యదార్థస్వరూపం మీకు తెలియబరుస్తాను. ఆ తరువాత మీయిష్టం వచ్చినట్టు తీర్పు చెప్పండి. నా సాక్షులను కూడా నా వెంటనే తెచ్చాను. బైటవున్నారు. తమరు సెలవిస్తే పిలిపిస్తాను."

మేజస్ట్రీటు అందుకు అంగీకరించాడు.

27

కామినీకాంతునివంటి జమీందార్లు సాధారణంగా ఒక కేసు విచారణ చూడాలన్న కుతూహలంతో కోర్టులకురారు. కాని తన ఛాకచక్యం, పరాక్రమం రమానాథ్‌కు తెలియబర్చే అవకాశం ఇది. అందుచేత మహోల్లాసంతో తానుకూడా వచ్చాడు. కాని చంద్రనాథబాబు హేమచంద్రునితో సహా కోర్టులో హాజరయ్యేసరికి అతని ఉత్సాహం చాలవరకు చల్లబడి పోయింది. పైగా చంద్రనాథుని క్రాస్‌పరీక్షలద్వారా అసలు విషయం బయటపడేట్టు ఉంది: కామినీకాంతునికి వెర్రెత్తినట్టుగా ఉంది. సుమతిబాబు ఎప్పుడు వస్తాడా అని ఎదురుచూస్తున్నాడు. ఈ విపత్సమయంలో అతడింకా రాకండా ఉన్నాడే! సుమతిబాబు కలకత్తాలో పేరుపడ్డ వకీలు. కామినీ కాంతుని ఈ కేసు బనాయించటంలో వకీపట్లెటూర వ్యవహారం చేస్తున్నాడని మొదటినించీ ఎరిగివున్నాడు. అదీగాక చంద్రనాథబాబు రమానాథ్ పక్షాన ప్లీడరుగా వెడుతున్నాడు. అటువంటప్పుడు ఈ కేసు పర్యవసానం ఎలా వుండబోతుందో సుమతిబాబుకు ముందే తెలుసును. అందుచేత మునిగిపోయే పడవను శీఘ్రంగా ముంచివేయటమే తన కర్తవ్యంగా భావించాడు. హేమ చంద్రునికీ, చంద్రనాథబాబుకూ పరమమిత్రుడై రమానాథ్‌కు అనుకూలంగా సాక్ష్యం పోగుజేసి సహాయం చేశాడు. కామినీకాంతునికి మాత్రం ఒక టెలిగ్రాం పంపించాడు—"ఒక అవసరమైన పనిలో చిక్కుకున్నాను. అందుచేత బర్ద్వాన్ రాలేకపోయాను. మీ వ్యవహారాలు జయప్రదంగా సాగుతున్నాయని ఆశిస్తున్నాను"—అని.

రమానాథ్ పక్షాన సాక్ష్యం చెప్పేవారు కోర్టులోకి వచ్చారు. మొదటి సాక్షి తారిణిబాబు గురువు. సనాతనపుర నివాసి; మంచి విద్వాంసుడు; విద్యార్థులకు వ్యాకరణపాఠాలు చెప్పుతుంటాడు. ధర్మశాస్త్రం చదువుకున్నాడు. అందరూ ఆయన్ను మిక్కిలి గౌరవిస్తారు. డెబ్బయి సంవత్సరాల వయస్సు ఉంటుంది. జీవితంలో ఎన్నడూ కోర్టులో అడుగుపెట్టి యెరుగడు. ఈ నాటికి సుమిత్రా-యోగమాయల కన్నీళ్ళకు హృదయం కరిగి ఇలా వచ్చాడు. ఆయన చెప్పిన సాక్ష్యం—"రమానాథ్ కొన్నాళ్ళనించి సనాతన పురంలో వచ్చివుంటున్నాడు. సనాతనపురం జమీందారుకు ఆయనపై కోపం వచ్చి వెళ్ళగొట్టాలని ప్రయత్నించాడు. కాని రమానాథ్ జమీందారుకు ఏదో భయం పెట్టాడు. ఆ పైన జమీందారుకు మరీ కోపంవచ్చి—రమానాథ్‌ను

నాశనం చేయలేకపోయానంటే నేను సన్యాసం పుచ్చుకుంటాను"_ అని శపథం చేశాడు. తారిణీబాబు చాలరోజులనించీ తన భార్యతో ఎక్కువగా మాట్లాడ్డం మానివేశాడు. ఒకరకంగా ఆమె పట్ల ఆయనకు అసహ్యభావం కూడా ఉండేది. మాటిమాటికీ తన చనిపోయిన భార్యను తలచుకొని, సుధాసుమిత్రలను స్మరిస్తూ కన్నీళ్ళు పెట్టుకుంటూ ఉండేవాడు. తన ఆస్తిని భార్యకు ఇవ్వనని సుధాసుమిత్రలకే ఇచ్చి వేస్తానని నాతో చాలసార్లు చెప్పాడు. అందుకు హేమచంద్రుడు అంగీకరించేవాడు కాడు. శివచంద్రుడు కూడా ఆయన ఆస్తి తనకేమీ అక్కర్లేదనీ, భార్యకే రాసివెయ్యమనీ గట్టిగా చెప్పివెళ్ళాడు. అయినా తారిణీబాబు చనిపోతూ కొత్త విల్లు రాసి తన యావదాస్తినీ సుధాసుమిత్రలకే ఇచ్చాడు. అందుకు రమానాథ్ సాక్ష్యసంతకం చేశాడు. తారిణీబాబు చనిపోయిన తరువాత అతని భార్య సనాతనపురం వెళ్ళి అక్కడే ఉంటోంది. సుభద్ర తన భర్త మృత్యువును గురించి అర్జీ పెట్టుకున్నప్పుడు సనాతనపురంలోనే ఉన్నది".

తరువాత ఒక దాసీదవచ్చి సాక్ష్యం చెప్పింది. ఆమె చిరకాలంగా యోగమాయవద్ద నౌకరీ చేస్తూ ఉండేది _ "నేను నలభై సంవత్సరాలనించీ సనాతనపురం జమీందారుగారింట్లో నౌకరీ చేస్తున్నాను. ముప్పయిసంవత్సరాల పూర్వం వారి యింట్లో కమలాకాంత్ అను క్షత్రియుడు ఉండేవాడు. కమలాకాంతునికీ, కామినీకాంతునికీ ఒక దెబ్బలాట సంభవించింది. అందులో కమలాకాంతునికి దెబ్బలు తగిలాయి. అతను చనిపోయాడు. చాలకాలంనాటి సంగతి గనుక అందరూ మరచిపోయి వున్నారు. ఈ సంగతినే జ్ఞాపకంచేసి రమానాథ్ కామినీకాంతుని భయపెట్టటం నా చెవులారా విన్నాను. ఆ తరువాత కామినీకాంత్ జమీందారు రమానాథ్‌ను చాల ఆదరంగా చూస్తూ ఉండమని నౌకర్లకు ఆజ్ఞాపించి తాను కలకత్తా వెళ్ళారు."

ఆ తరువాత విలాసపురం ధనంజయబాబువచ్చి సాక్ష్యంచెప్పాడు. అతన్నిచూచి కామినీ కాంతుడు వొణికాడు. "తారిణీబాబు నాకు మామ వరుస ఔతాడు. ఆయన ఇంకా కొన్నాళ్ళకు చనిపోతాడనగా నేను చూడ్డానికి వెళ్ళాను. ఆయన ప్రథమభార్య దుఃఖంతోనే మరణించింది. రెండో భార్య చాల గడుసు. భర్త ఆస్తి అంతా తన పేర రాయించుకుంది. తారిణీబాబు చనిపోయాక ఒకసారి కామినీకాంతుడు కలకత్తాలో సుమతి బాబుగారింటికి వచ్చాడు. అప్పుడు నేను అక్కడే ఉన్నాను. తారిణీబాబుచేత రమానాథ్ కొత్త విల్లు రాయించాననీ, తన్నుకూడా వెనుకటిగాథ ఒకటి త్రవ్వి

తీసి భయపెడుతున్నాడనీ చెప్పి – అందుచేత అతనిమీద సుభద్రద్వారా ఒక ఖూనీ నేరంమోపి వాని పని పట్టించవలెనని అనుకుంటున్నాననీ చెప్పాడు."

ఆతరువాత ధనంజయబాబు తన దుర్వృత్తులను ఒప్పుకుని, పశ్చాత్తాపం ప్రకటించి, తారిణీబాబు ఆస్తి సుధా సుమిత్రలకు చెందటం తన కిష్టమేననీ చెప్పుకున్నాడు. అతని మాటలకు మేజస్ట్రీటు హృదయంకూడా ద్రవించింది.

తరువాత మున్నీజాన్ కూడా వచ్చి ఇలా సాక్ష్యం చెప్పింది– "నేను కలకత్తాలో ఒక వేశ్యను. జమీందారుగారికి వేశ్యలనాట్యం అంటే చాల ఇష్టం. అందుచేత వారు తరచు నాయింటికి వస్తూ ఉంటారు. నేను వారిని సంతోషపెడుతూ ఉంటాను. ఒకసారి నన్ను వారు కలకత్తాలో తమ బంగళాకు పిలిపించుకున్నారు. అక్కడ సుమతిబాబుకూడా ఉన్నారు"– అని చెబుతూ ఆసమయాన సుమతిబాబుకూ, కామినీ కాంతునికీ జరిగిన సంభాషణ యావత్తూ చెప్పేసింది.

మేజస్ట్రీటు వేలు కొరుక్కున్నాడు. కామినీకాంతుని వకీలు మున్నీజాన్ను లక్షించి– "జమీందారు నీతోకూడా సారాయం త్రాగినారని చెప్పావు కామా?"– అని ప్రశ్నించాడు.

"చిత్తం, త్రాగినారండి"

"జమీందారుగారు హిందూధర్మోద్ధారక సంఘానికి అధ్యక్షుడని నీకు తెలియదా ?"

"తెలియకేం?"

"కామినీకాంతుడు హేమచంద్రుని, శివచంద్రుని సమాజంనించి వెలి వేసిన సంగతికూడా ఎరిగివున్నావా ?"

"ఎరుగుదును"

"అటువంటి మనిషి నీతో కలిసి మద్యం త్రావుతాడా ?"

"నేనూ అదే ప్రశ్న వారినీ అడిగాను"

"వారు ఏమన్నారు ?"

"చాటుగా ఏమిచేసినా తప్పులేదన్నారు, ఆసంగతి మీకు తెలియదా?"

ఆమాటకు వకీలునోరు మూత పడిపోయింది.

చివరసాక్ష్యం మైమన్ సింగ్ లో జాయంటు మేజస్ట్రీటుగావున్న శివచంద్రునిది. అతన్ని చూచి చంద్రనాథ్, హేమచంద్రుడు ఆశ్చర్యపోయారు. అతడు ఎప్పుడు వచ్చాడు ? ఎవరు కబురు చేశారు ?

తారిణీబాబు సంపత్తిని కాజెయ్యాలన్న దురాశతో హేమచంద్రుడు రమానాథ్ ద్వారా రెండవవిల్లు రాయించాడన్న వాదన అబద్ధమని రుజువు చెయ్యటానికే శివచంద్రుడు వచ్చాడు. హేమచంద్రుని నిర్భీకత, న్యాయవర్తన ఉగ్గడించాడు. తారిణీబాబు యెడల, ఆయనభార్యపట్ల సుమిత్రాదేవి శ్రద్ధాభక్తులను వివరించాడు. తన యింటికి రావద్దని సుభద్ర నిషేధించినా ఉండబట్టలేక సుమిత్ర అప్పుడప్పుడు వెళ్ళి ముసలివానికి సేవలుచేసి వస్తూండేది. చిన్నప్పుడు అతిదరిద్రావస్థలో వున్న సుభద్రను కన్న తల్లిలా పోషించినది సుమిత్రే. ధనవంతుని భార్యనైనానుకదా అని సుభద్ర సుమిత్రను అనేకసారు లవమానించింది, కాని సుమిత్ర ఏమీ అనుకోకుండా చిన్నపిల్లకదా అనుకొని మామూలుగా తారిణీబాబుకు సేవాశుశ్రూషలు చేస్తూనే ఉండేది. హేమచంద్రుడు ఒత్తిడిచేసి తారిణీబాబుచేత రెండవవిల్లు రాయించలేదు. తారిణీబాబుతన భార్య స్వభావం బాగా తెలుసుకునే బుద్ధిమార్చుకున్నాడు_” అని చెబుతూ తారిణీబాబు ఆస్తిపై తనకు ఎలాంటి ఆశలూ లేవని హేమచంద్రుడు ఇదివరకు తనకు రాసిన ఉత్తరాలన్నీ దాఖలుచేశాడు.

తరువాత శివచంద్రుడు రమానాథ్‌ను గురించి చెప్పాడు_అతని పవిత్ర జీవితాన్ని, ధర్మపరతను వర్ణించాడు.

“అయితే అటువంటి దేవతుల్యుడైన మనుష్యునిపై జమీందారు ఈ షడ్యంత్రం పన్నినాడా? ఈ దేశహితైషిని వంచించేందుకే సుభద్ర కోర్టుకు ఎక్కిందా? మా పోలీసులు కేవలం జమీందారు తొత్తులైపోయారా? రమానాథ్! నిన్ను మహాదోషిగా పరిగణించాను నిన్న. ఇవాళ నీవు నిర్దోషివి, ధర్మపరాయణుడవు అని తెలుసుకున్నాను. నిన్ను వొదిలివేస్తున్నాను. నీపై అక్రమంగా కేసుపెట్టిన జమీందారుపై నీవు అభియోగం తేవచ్చును_” అన్నాడు మేజస్ట్రీటు.

న్యాయాలయమంతా నిశ్శబ్దమైపోయింది. ప్రేక్షకులంతా బొమ్మలవలె ఉండిపోయారు.

“మహాశయా! న్యాయము పాలించినందుకు ఈశ్వరుడు మీకు మేలు చేయుగాక! కాని నాది ఒక మనవి ఉంది”_అన్నాడు రమానాథ్ మేజస్ట్రీటును ఉద్దేశించి.

“ఏమిటది?”

"ఈ సాక్షులు చెప్పిన మాటలనుబట్టి ముప్ఫయి సంవత్సరాలపూర్వం కామినీకాంతుడు కమలాకాంతుడను ఒక బాలుని హత్యచేసినట్లు తెలుస్తున్నది. ఆ విషయమేమీ తేలలేదింకా ?

"ఎలా తేలుతుంది ? ముప్ఫయి సంవత్సరాల నాటిమాట! కళ్ళతో చూచినవాడెవడు ?"

"అందుకు తగిన సాక్ష్యం నావద్ద ఉంది. భ్రాతృహత్యా పాపంనించి ఇంతవరకూ ఈశ్వరుడే కామినీకాంతుని కాపాడినాడు. కమలాకాంతుడు ఆనాటి దెబ్బలాటలో దెబ్బలు తిన్నాడు; కాని మరణించలేదు. ముగ్గురు సేవకులు కమలాకాంతుని పడమటి ఊళ్ళకు తీసుకుపోయారు. తమ్ముని ఇప్పటికీ కామినీకాంతుడు గుర్తుపట్టగలడనుకుంటాను" _ అంటూ కామినీకాంతుని తీవ్రదృష్టిని అవలోకిస్తూ తన తలమీది జుట్టును తీసివేశాడు _ "కమలాకాంతుడు జీవించే ఉన్నాడు గట్టిగాచూస్తే తమ్ముణ్ణి గుర్తుపట్టవచ్చు_" అన్నాడు.

జటాముక్తమైన ఆ లలాటాన్ని కామినీకాంతుడు చూచాడు. ఆ ఎర్రటి నేత్రాలు చూచాడు. తేజఃపూర్ణ ప్రచండమూర్తిని అవలోకించాడు. ఆ నాటి క్రోధస్వభావబాలకుడు ఈ నాడు మహాశక్తిశాలి, బలిష్ఠుడు, విద్వాంసుడు, వీరపురుషుడు ఐ దర్శనమిచ్చాడు. కామినీకాంతుడు చూచి మూర్ఛపోయాడు. నౌకర్లు వచ్చి అతన్ని ఎత్తుకుపోయారు.

కచేరి అంతా కోలాహలంగా ఉంది. "అయితే నువ్వే కమలాకాంతుడివా? కామినీకాంతుడు నిన్ను చంపేందుకు కుట్రపన్నినాడా ? అయితే నువ్వు అతనిమీద కేసుపెట్టు." _ అన్నాడు మేజిస్ట్రేటు.

28

ఆనాడు కచేరీబైట జనం గుంపులుగుంపులుగా జమీందారు కమలాకాంతుని దివ్యమూర్తిని చూడాలని వచ్చారు. జాయింటుమేజిస్ట్రేటు అయిన శివచంద్రుని, చంద్రనాథ్‌నూ ప్రశంసించారు. ధర్మం జయించిందని సంతోషించారు. రమానాథ్ వారిద్దరినీ కౌగలించుకుని కృతజ్ఞత ప్రకటించాడు.

హేమచంద్రుడుమాత్రం జనసమ్మర్దం వదిలించుకుని ముక్తార్ గారింటికి వెళ్ళాడు. కాని ఆ యింటియజమాని ఇంకా కోర్టునించి రాలేదు. కనుక

వరండాలోనే ఒక కుర్చీలో కూలబడ్డాడు. మరికాసేపటికి ఒక యువతి ద్వారంవెనుకవచ్చి నిలబడింది. మేలిముసుగులో ఆమె ముఖం సరిగా కనిపించటంలేదు. హేమచంద్రుడు అటువైపు చూచాడు. ఆమె 'లోపలికి రండి' అన్నట్టుగా, గాజులగలగలతో చెయిఊపింది.

హేమచంద్రునికి అనుమానం కలిగింది. ఈ బర్ద్వాన్‌లో స్త్రీలు ఇంతేనాయేమిటి? వీరి ప్రవర్తన ఇంత మర్యాదాహీనంగానే ఉంటుందా? కాని ఎందుకు పిలుస్తున్నదో తెలుసుకుందామని హేమచంద్రుడు లోనికి వెళ్ళాడు. ఆమె తలుపు గడియవేసింది.

హేమచంద్రుడు పల్లెటూరిమనిషి; కల్ల, కపటం లేనివాడు. ఈ అపరిచితయువతి చేతిలో చిక్కిపోవాలా? ఏకాంతంగా ఈ పరస్త్రీతో ఇక్కడ ఉండటం ఉచితమేనా? ముక్తార్‌బాబుకు తెలిస్తే ఏమౌతుంది?

ఆ యువతి ఇంకా లోపలికివెళ్ళి మళ్ళీ రమ్మని సైగచేసింది. హేమబాబుకు ఏమీతోచలేదు. ఐనా లోనికి వెళ్ళాడు. ఆమె పీటవేసి, పళ్ళెం పెట్టి, హల్వా, పూరీలు, కూరలు వడ్డించింది. హేమబాబు చేతులు, కాళ్ళు కడుక్కొని భోజనానికి కూచున్నాడు. బర్ద్వాన్ స్త్రీల శీలమర్యాదలు ఏలాంటివైనా వంటమాత్రం రుచికరంగా చేస్తారుసుమీ! – అనుకున్నాడు.

వడ్డిస్తోన్న ఆ యువతి మేలిముసుగులో మాటిమాటికీ నవ్వుకుంటోంది. హేమబాబు పల్లెటూరివాడనీ – అనుమానిస్తూ భుజిస్తూండటము చూచీ – వ్యంగ్యంగా నవ్వుకుంటూన్నది కాబోలు! మొత్తానికి చలాకీమనిషేసుమీ!

హేమబాబు భోజనం ముగించగానే ఒక యువతి తమలపాకులపళ్ళెం తెచ్చి ముందుపెట్టింది. హేమబాబు ఆమెనుచూచి చటుక్కున చెయి పట్టుకున్నాడు; అదేమిపని! హేమబాబు సజ్జనుడుకదా! పరాయియింటి వంటలక్కను చెయిపట్టుకుంటాడా? "ఛీ, ఛీ, ఉండండీ"– అంటూ ఆమె విదిలించుకోబోయింది. హేమబాబు నవ్వుతూ – "చాల్లే; ఇంకా ఎందుకూ దాక్కోటం? నువ్వు అసలు ఇక్కడికి ఎలావచ్చావు?" అని అడిగాడు.

సుమిత్ర ముసుగు తీసివేసి దగ్గర కూచుంది. "యోగమాయ సనాతన పురంనించి దాసీదాన్ని తీసుకుని ఇక్కడికి వచ్చింది; ఆమెతోకూడా నేనూ వచ్చాను"– అని చెప్పింది.

"అయితే యోగమాయ ఈ యింట్లోనే వుందా?"

"ఔను. ముక్తార్ గారిభార్య మన్నుల్ని చాల ఆదరంగా చూస్తుంది; ఆమె చాల మంచిది."

"ఏమిమంచో, ఈ యింట్లో ఆడవాళ్ళ వ్యవహారం నాకేమీ బాగా లేదు. నన్ను లోపలకి తెచ్చి, భోజనంవడ్డించినమనిషి మరీ సిగ్గులేని—"

"కాదు, కాదు. ఆమె మంచి శీలవతి. అయితే ఇంకా చిన్నతనం పోలేదు. అదిగో ఇటేవస్తోంది; చూడండి"—అంటూఉండగానే ఆ యువతి ఒక మిఠాయిపళ్ళెంతెచ్చి ఆతనిముందు పెట్టింది.

హేమబాబు రుచిచూచి— "భేష్! ఈ మిఠాయి తయారుచేసింది ఎవరో నేను గుర్తించాను. ఇంకా ఆ ముసుగెందుకూ? తియ్యవేం?" అన్నాడు.

ఆ యువతి సుధ. ఆమె ముసుగుతీసి పకపకా నవ్వింది.

శివచంద్రుడు వస్తే ఉపాధ్యాయునికి చాల సహాయం చేయగలుగుతాడన్న ఆశతో సుమిత్ర తంతిద్వారా అతన్ని పిలిపించింది. ఒక పది రోజులు సెలవుపెట్టి శివచంద్రుడు సుధను తీసుకునివచ్చేశాడు. సుమిత్ర తెలివితేటలకు హేమబాబు సంతోషించాడు. "నీవంటి బుద్ధిశాలియైన ఒక వకీలు ధర్మపురంలో ఉన్నట్టు తెలిస్తే నేను కలకత్తా పరిగెత్తేవాడినేకాదే! రమానాథ్ బాబును నీవు ఎరుగుదువా?"— అని అడిగాడు.

"చాలరోజులనించీ ఎరుగుదును"

"ఎలా ఎరుగుదువు. కమలాకాంతుని గుర్తుపట్టటం కష్టంకాదూ!"

"ఔను; పురుషులు గుర్తుపట్టలేరు. భార్యనే గుర్తించలేరాయెను. మేలిముసుగు వేసుకున్నంతమాత్రాన మీరు నన్ను గుర్తించారూ? స్త్రీల విషయం అలా కాదుసుమండీ! యోగమాయ కమలాకాంతబాబునుచూడగానే గుర్తుపట్టేసింది, స్త్రీ తన భర్తను ఎన్నటికీ మరచిపోలేదు."

సుధ కుర్రవాణ్ణి ఒడిలోపెట్టుకుని అక్కడే కూచుంది. ఆమెకూడా అందుకుని— "ఔనే అక్కా! కమలాకాంతబాబును చూచినప్పటినించీ యోగమాయ ఆయన అన్నపానాదులవిషయంలో లోటురానీకండా సేవిస్తూవుంది. అంతమాత్రాన కమలాకాంతబాబు యోగమాయను సిగ్గుమాలినదాన్నిగా పరిగణించడుగదా!" అన్నది.

అక్కాచెల్లెళ్ళముందు హేమబాబు ఇక తన తర్కంపనికిరాదని ఓటమి అంగీకరించి నిరుత్తరుడై తనలో తాను నవ్వుకుని మిఠాయి తినటంలో పడ్డాడు.

29

యోగమాయకు పదేళ్ళ వయసులో వివాహమైంది. ఆవివాహం మహా వైభవంగా జరిగింది. ఆమెకు పన్నెండేళ్ళ వయసు వచ్చేసరికి భర్తృవియోగం సంభవించింది. అప్పటినించీ కమలాకాంతుని సుందర ముఖబింబమే స్మరించుకుంటూ కష్టం, దుఃఖం, ఇతర్ల అత్యాచారాలు, అవమానాలు - అన్నీ సహించింది. ఎలాగో ప్రాణాలు బిగపట్టుకుని బ్రతికివుంది. సుమిత్రకన్నా యోగమాయ పన్నెండేళ్ళు పెద్ద.

జటాధారి రమానాథ్ సనాతనపురం వచ్చి జమీందారున్నింట్లో ఆశ్రయం పొందిననాడు యోగమాయ ఆయన దర్శనార్థం వెళ్ళింది. ధర్మశాస్త్రం అధ్యయనం చేస్తున్నప్పటి ఆయన కంఠస్వర మాధుర్యం ఆమెను ఆకర్షించింది. ధ్యానపూర్వకంగా విన్నది; ఆ సుందరాకారం, శాంతస్వభావం చూచింది; ఆమెకు తన చిన్ననాటిరోజులు జ్ఞాపకంవచ్చాయి. ఆమెలో ఏమో మార్పులు కలగసాగినవి. తన అవస్థ తనకే అర్థం కాలేదు. ఇంటికి వెళ్ళి పడుకుంటే ఆ రాత్రి ఆమెకు నిద్రపట్టలేదు. ఏదో ఒక రకమైన వ్యాకులత! తన భర్త ముఖం జ్ఞాపకం వస్తుంది. గుండె పిసికేస్తున్నట్టుంది. ఏడ్చిఏడ్చి నిద్రపోయింది; నిద్ర కాదది స్వప్నం. తన కమలాకాంతుడు మోహనంగా ఏదో కీర్తన పాడుతున్నాడు. ఉలికిపడి మళ్లీ లేచిందామె. చూస్తే తెల్లవారిపోయింది. బాలసూర్యుని యెండలో నిల్చుని ఉపాధ్యాయుడు వేదగానం చేస్తున్నాడు.

నాటినుంచీ ఆమె ఉపాధ్యాయుని యింట్లో అన్నిపనులూ చేస్తూ, ఆయన్ను సేవిస్తూ ఉంది. ఆమె శాంతహృదయంలో చింతాతరంగాలు లేస్తూ ఉండేవి. రాత్రిళ్ళు చాల పొద్దుపోయేవరకూ రమానాథ్ వేదపాఠమో, పురాణమో, మహాభారతమో చదువుతూ ఉంటే యోగమాయ వివశయై కనులూ, చెవులూ వొప్పజెప్పి అలాగే కూచునేది. ఆయన చదువు పూర్తిఅయాక ఒక్క నిట్టూర్పు పుచ్చి యింటికి వెళ్ళిపోయేది. ఆమె హృదయంమీద వెయ్యి తేళ్ళు పాకుతూన్నట్టుగా ఉండేది. ఎందుకీ ఉద్వేగం? యౌవనంమూలాన్నా? కాదు. అది నూతన ప్రేమావేశమా? కాదు. ప్రేమపాఠం ఆమె ఎన్నాళ్ళు అయింది మరచిపోయి! వైధవ్యం వచ్చిననాడే ఆప్రేమాంకురం మాడిపోయింది. ఇప్పుడీ ఉపాధ్యాయుని చూస్తోంటే ఆమెకు ఏదో పూర్వవిషయం ఒకటి స్మరణకు వస్తున్నదేమో! మాటిమాటికీ ఆమె హృదయం చింతావివశమై, భావశబలితమై, ఆమె కనులు తెరచుకుని కూడా కలలు కంటున్నది.

హేమచంద్ర శివచంద్రులతో ఉపాధ్యాయుడు తన వృత్తాంతము చెప్పినప్పుడు యోగమాయ విన్నది. ఆమె విచారం అధికమైంది. ఆయన ధన వంతులబిడ్డ. పదేనిమిదేళ్ళ వయసున ఒక సంకటంలో చిక్కుకుని, పడమటి ఊళ్ళకు వెళ్ళిపోయాడు. తిరిగి ఈనాటికి సనాతనపురం వచ్చాడు. అయితే ఎవరీ ఉపాధ్యాయుడు? తానెప్పుడైనా ఈయన్ను ఇదివరకు చూచిందా? ఊహుఁ లేదు. లేదు. అది కేవలం తన భావన మాత్రమే.

తాను పాపమోహంలో చిక్కుపడకుండా, తనహృదయం విచలితం కాకుండా, తన ధర్మనిరతి చెడకుండా కాపాడమని ఆమె భగవంతుని ప్రార్థించుకునేది.

కాని ఆమె హృదయం నానాటికీ చింతావిచలితమౌతూ వచ్చింది. చివరకు ఒకనాడు ఉపాధ్యాయుడు కామినీకాంతునిభార్యతో కమలాకాంతుని వృత్తాంతము జ్ఞాపకంచేశాడు. ఇప్పటికి యోగమాయ హృదయం సందేహ రహితమై పోయింది. ఆయన చరణాలమీద వాలిపోయి ఆత్మసంతృప్తికోసం తహతహలాడింది. కాని ఆయన తన్ను స్వీకరిస్తాడా? తనంత తాను ముందుగా బయటపడటం ఉచితమేనా? ఆరాత్రి ఆమెకు నిద్రపట్టలేదు. ఉపాధ్యాయుని మూర్తి దృగ్గోచరమౌతూ ఉంది. ఆయనకు ఒకపెట్టె ఉంది. ఆపెట్టె తెరచి చూస్తే తప్పేముంది? తాళపుచెవి దిండు క్రింద పెట్టుకుని పడుకుంటాడాయన.

అర్ధరాత్రివేళ ఆమె లేచి వెళ్ళింది. మెల్లగా తాళంచెవి తీసింది. పెట్టె తెరచి చూడగానే ఆమెకు కన్నీళ్ళు వెల్లువగా వచ్చాయి. పెళ్ళినాడు యోగ మాయకు ఒక చంద్రహారం ఇచ్చింది అత్తగారు. దాన్ని ఆమె భర్తకు ఇచ్చింది భద్రంగా దాచుటకు. ఆదేవస్తువు ఇప్పుడు మళ్లీ ఈపెట్టెలో కనిపిస్తోంది. కమలాకాంతుడు పరదేశాల్లో పడిపంచల బ్రతికాడు; మరో వివాహం చేసుకున్నాడు. అయినా ఈచంద్రహారాన్ని మాత్రం భద్రంగా కాపాడుకున్నాడు. యోగమాయ ఆ హారాన్ని వక్షాని కదుముకుని కన్నీళ్లు విడుస్తూ అలాగే కూచుంది.

యోగమాయ తన భర్తను మరచిపోలేదని రమానాథ్ తెలుసుకున్నాడు. జడలు ధరించినా, గడ్డం పెంచుకున్నా ఆమె తన్ను గుర్తించింది. ఇంక దాగి యుండవలసిన అవశ్యకతలేదు, ప్రయోజనంలేదు. ఒకనాడు తన యావత్ వృత్తాంతం ఆమెతో చెప్పేశాడు. ఇన్నాళ్ళ తరువాత తన బాల్య కాల ప్రణయి నిని కౌగిలించుకుని, ముద్దుపెట్టుకుని, బాష్పాకులుడైనాడు_ "యోగమాయా! ఈసమాచారం ఎవరికీ తెలియరాదు సుమా! తెలిసినా నా ప్రాణంమీదికి

వస్తుంది. ఇంకా కొంత కాలం దాక మనం పూర్వాంపలెనే కాలం వెళ్ళబుచ్చాలి''- అన్నాడు.

యోగమాయ చంద్రబింబాన్ని చేతులతో పట్టుకుంది. కాని మరు క్షణమే అది తిరిగి మేఘాచ్ఛన్నమై పోయింది.

రమానాథ్‌పై దావా ఆరంభమైననాటినుంచీ యోగమాయ సగం చచ్చినమనిషిలా ఉంది. చివరకు ఇక ఉండబట్టలేక సుమిత్రవద్దకువచ్చి స్వాంతం చెప్పుకుని ఏడ్చింది. సుమిత్ర ఆమెను ఓదార్చి బర్ద్వాన్‌కు తీసుకువచ్చింది.

చివరకు అంతా సక్రమంగానే పర్యవసించింది. కమలాకాంతుని పేరే నలుదిక్కులా ప్రతిధ్వనిస్తోంది. అంతా అతని గుణగణాలే ప్రశంసిస్తున్నారు. యోగమాయ హృదయం ఆనందంతో పొంగులువారింది. కోర్టునుంచి కమలాకాంతుడు ముక్తార్‌గారింటికి వచ్చాడు. పరిగెత్తిపోయి యోగమాయ అతని పాదాలు కావలించుకుని ఏడ్చియేడ్చి శాంతపడ్డది.

చూచినవారి కన్నులుకూడా చెమ్మగిల్లినాయి. చిరకాల పునస్సమాగత దంపతులు! సుఖ గంగగా లోనికిపోయి కన్యారాశి ముద్దులతో కుమ్మరిస్తూ ఏడ్చింది. సుమిత్ర తన భర్త ఉత్తరీయంతో కన్నీళ్ళు తుడుచుకుంది.

కమలాకాంతుడు యోగమాయను బుజ్జగించి, లేవనెత్తి, కన్నీళ్ళు తుడిచాడు. తన కన్నీళ్ళు తుడుచుకున్నాడు. ఇన్నాళ్ళనుంచీ దాచిన ఆ చంద్రహారాన్ని ఆమె మెడలో వేశాడు.

30

కమలాకాంతుడు చాలరోజులు బర్ద్వాన్‌లోనే ఉన్నాడు. పెద్దపెద్ద వాళ్ళతో బాగా పరిచయం అయింది.

''మీరు కమలాకాంతుని జమీ-ఆస్తిభాగం అతనికి ఇచ్చివేసి క్షమాపణ వేడుకోవాలి; లేకపోతే ఇక మీకూ, మాకూ ఏమీ సంబంధం ఉండదు. మీ పక్షం వహించి బర్ద్వాన్‌లోని వకీళ్ళు అప్రతిష్ఠపాలైనారు''— అంటూ మిత్రులైనవారు కామినీకాంతునికి హితవు ఉపదేశించారు.

కామినీకాంతుడు నిజానికి చండప్రచండుడే. అయినా ఇప్పుడు గ్రహస్థితి బాగాలేదు. సుమతిబాబు సహాయంచేసేట్టు కనిపించదలేదు.

బర్ద్వాన్ వకీళ్లు తన్నే అసహ్యించుకుంటున్నారు. తనమీద కమలాకాంతుడు ఎదురుదావా వేశాడంటే ఏమిటి చేయటం? కనుక ఇదివరకు కాజేసిన ఆస్తిని కమలాకాంతునికి ధారాదత్తం చేశాడు. కాని హృదయం ప్రతిహింసాభావంతో వేగిపోతున్నది. కలకత్తావెళ్ళి 'జాతిసంరక్షకసమాజం' అంటూ ఒక సంఘాన్ని స్థాపించాడు. మనశ్శాంతికోసం మున్నీజాన్‌నే మళ్ళీ పిలిపించుకుని నాట్యం ఆడమని చూచి ఆనందిస్తూఉండేవాడు.

తారిణీబాబు రాసిపోయిన రెండవవిల్లునుగురించి కమలాకాంతుడు కొంత పరిష్కారం నెరపవలసివచ్చింది. శివచంద్రుడుగాని, హేమచంద్రుడుగాని తారిణీబాబు ఆస్తిని స్వీకరించేందుకు ఇష్టపడలేదు.

సుభద్రకు చిన్నతనం. వితంతువు. పైన పెద్దవాళ్ళెవరూ లేరు. కాబట్టి అంతపెద్ద ఆస్తిని ఆమెచేతిలో పెట్టేయటం మంచిదికాదు — అని కమలాకాంతుని అభిప్రాయం. చివరకు శివచంద్రుడు మేనేజిమెంటు చేసేట్టూ, వచ్చే ఆదాయం లెక్కజెప్పి ఆమెకు యిచ్చేట్టూ నిర్ణయమైంది. కాని సుభద్ర అందుకు అంగీకరించలేదు; అన్నను తీసుకుని ప్లీడర్ల సలహాకోసం కలకత్తా వెళ్ళింది. చాలరోజులతరువాత అన్నగారుమాత్రం తిరిగివచ్చాడు. సుభద్ర సంగతి యేమీ తెలియలేదు. రోజూసలహాకోసం సుమతిబాబుయింటికి వెళుతూవేస్తూవుందనిమాత్రం వారూ వీరూ చెబుతూవుండేవారు.

ఇక కమలాకాంతుని మూడవకార్యం — కొడుక్కు వివాహం చెయ్యాలి. హేమచంద్రుడు తన కూతుర్ని ఇవ్వటానికి అంగీకరించాడు. సుశీలను ముద్దుపెట్టుకుని పినతల్లి సుధ అన్నది— "గొప్పవారింటికోడలవై మమ్మల్ని మరచిపోకుసుమీ!"

బ్రాహ్మణుని కుమారుడు కాయస్థుల పిల్లను చేసుకోబోతున్నాడని నలుగురూ నాలుగురీతుల అనుకోసాగారు. కమలాకాంతుడుగాని, హేమచంద్రుడుగాని చలించలేదు.

శివచంద్రుడు ఉద్యోగానికి వెళ్ళిపోయాడు. సుధమాత్రం పెళ్ళికోసమని ఆగింది; సుమిత్రతోకూడా ధర్మపురం వచ్చింది. కమలాకాంతుడు యోగమాయతో సనాతనపురంలో నెలకొన్నాడు. ఎక్కడచూచినా కమలాకాంతుని కథే చెప్పుకుంటున్నారు. నీళ్ళరేవుదగ్గిర ఆడవాళ్ళంతా యోగమాయనుగురించే మాట్లాడుకుంటున్నారు.

కమలాకాంతుడు ఊళ్ళో ఇంటింటికీ మిఠాయిలు పంపించాడు. వస్త్రాలు, సొమ్ములు పంచిపెట్టింది యోగమాయ ఊళ్ళో స్త్రీలందరికీ.

ఒకనాడు ఊళ్ళోని పండితప్రకాండులంతావచ్చి కాయస్థులతో సంబంధం శాస్త్రనిషిద్ధమంటూ ధర్మోపదేశం చేశారు. కమలాకాంతుడు నవ్వుతూ ఇలా అన్నాడు—"ఈనాడు భిన్నజాతులవారు ఒకేబడిలో సరసన కూచుని విద్యాభ్యాసం చేస్తున్నారు. భోజనాలుచేస్తున్నారు. బహుభార్యాత్వము, బాల్యవివాహాలు నిషేధితములౌతున్నాయి. విధవావివాహాలు జరుగుతున్నాయి. జాతీయైక్యతకోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనవాళ్ళు దేశాంతరాలుపోయి విజ్ఞానార్జన చేస్తున్నారు. మీరంతా నిజానికి ప్రాచీన ధర్మాన్నే నమ్మి, దేశవృద్ధిని కోరి వ్యవహరిస్తుంటే—నిజంగా అది లాభదాయకమే ఔతుంది. కాని అలాగాక మీరు స్వార్థంలోనే మునిగివుండి అకర్మణ్యులై కాలక్షేపం చేస్తున్నారు. ఒక్కింత ప్రకృత ధర్మాన్ని అవలోకించండి. ప్రాచీన సిద్ధాంతాలను అలావుంచండి. అర్థసహితంగా వేదాధ్యయనం చెయ్యండి. వేదార్థం తెలియకండా, న్యాయశాస్త్రం చదవకండా సాంఘిక వ్యవస్థను శాసించటం మహాపాపం. దాని ఫలితం అమంగళమే."

తరువాత కామినీకాంతుడు కలకత్తానించి కొందరు మిత్రులను పంపించాడు, కమలాకాంతునికి బ్రాహ్మణధర్మం ఉపదేశించేందుకు. కమలాకాంతుడు వారితో ఇలా చెప్పి పంపించాడు— "నా అల్పబుద్ధికి తెలిసినంతవరకు నేను ఏదిచేసినా ధర్మానుసారంగానే చేస్తున్నాననుకుంటున్నాను. పవిత్రాచరణకలవాడే బ్రాహ్మణుడు. మీరు మా అన్నగారిచేత ప్రేషితులై వచ్చారు. ఆయన వారాంగనలను విడిచి ఇంటికివస్తే మా వంశధర్మాన్ని నిలుపబెట్టినవాడౌతాడు. పవిత్రమైన భార్యను విడిచిపెట్టినవాడు గాడిదచర్మంధరించి ఆరుమాసాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి — అని ఆపస్తంబసూత్రం."

ఈవిధంగా కమలాకాంతుడు చాలమంది నోళ్ళు కట్టేశాడు. ఒకసారి హేమచంద్రుడేవచ్చి ఇలా అన్నాడు— "సంఘం నన్ను ఏనాడో బహిష్కరించింది. అట్టి నాతో సంబంధం చేసుకుని మీరెందుకు కళంకితులు కావాలి?"

"అదా నీ అనుమానం! నీవంటి బంధువునుపొంది నన్ను సమ్మానితునిగా భావించుకుంటాను. నాకు తెలిసినంతవరకు ఈపని హిందూధర్మ విరుద్ధము కాదు"— అని నచ్చపలికినాడు కమలాకాంత్.

పెళ్ళికి సర్వసన్నాహాలు జరిగాయి. సుమిత్ర జమీందారుగారి వియ్యాపురాలు కాబోతున్నదని ఊరిలోని పేరంటాళ్ళు అంతా ఆమెయింటికి వచ్చారు. అందరికన్నా ముఖ్యంగా సుధ ఆనందంతో పొంగిపోతోంది. తన

పెళ్ళినాడు తన్ను వ్యభిచారిణి అని నిందించినవారంతా ఇప్పుడు —ఒక గొప్ప ఉద్యోగస్థుని భార్య కావటంచేత — అనునయవాక్యాలు పలుకుతూ తన్ను సంతోషపరచేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆమె హృదయంలో రోషంలేదు. ఇదివరకు శత్రువులుగా వుండిపోయినవారు ఇప్పుడు తమంతటతామే మిత్రులుగా దగ్గరకురావటం ఆమెకు ఆనందం కలిగించింది. ఆమె సుశీలను చక్కగా అలంకరించి పెళ్ళికూతుర్ని చేసింది. వైధవ్య దశలో ఉన్నప్పుడు ఆమె వంటచేస్తూ, ఇంట్లో చాకిరీఅంతా తనే నిర్వర్తిస్తూ కాలం గడిపేది. శివచంద్రుని వివాహం చేసుకున్నతరువాత ప్రణయమర్మం తెలుసుకుంది, వివాహమంటే ఏమిటోకూడా అవగాహన అయింది. ప్రపంచమేమిటోకూడా తెలుసుకుంది.

సుశీలను అలంకరిస్తూఉంటే ఆమెకొక స్వవిషయం జ్ఞాపకంవచ్చింది. తాను ప్రేమధనాన్ని పొందింది; పతివాల్లభ్యాన్ని సంపాదించి సుఖంగా ఉంది. అలాగే సుశీలకూడా ప్రేమనిధిని పొంది సుఖంగా ఉండవలెనని మనసా ఆమె మాటిమాటికీ ఆశీర్వదించింది. సుశీలకు చక్కగా జడ అల్లింది. కొత్త బంగారుగాజులు పెట్టింది. మెడలో హారం వేసింది. ఉచితమని తోచిన సింగారంఅంతా చేసింది. సుమిత్ర మాటిమాటికీవచ్చి త్వరగా కానిమ్మని తొందరచేస్తూఉన్నా — సుధ ఆ సింగారించటం ఎంతసేపటికీ పూర్తిచెయ్యదాయెను.

సనాతనపురంనించి బ్రాహ్మణులేవచ్చి వంటలు చేస్తున్నారు. బర్ద్వాన్ నించి మిఠాయిలు వచ్చాయి. స్త్రీలంతా ఇట్లో గుమికూడి, సుమిత్రకు పెళ్ళి పనులలో ఆప్యాయంగా సాయంచేస్తున్నారు. ఇవాళ సుమిత్ర కన్నా ప్రపంచంలో అదృష్టవంతురాలు ఎవరున్నారూ?

అంత ఉత్సవసమయంలోకూడా సుమిత్ర హృదయం రవంత విషాదాచ్ఛన్నమై ఉంది. పద్దొమిదేళ్ళపూర్వం తన తల్లి ఇద్దరు కూతుళ్ళను తీసుకుని ఈవూరు వచ్చింది. దారిద్ర్యం అనుభవిస్తూ పిల్లల్ని పోషించుకుంది. ఎలాగైనా సరే ఆమె మళ్ళీ ఇప్పుడు స్వర్గంనించి తిరిగివస్తే బాగుండునని సుమిత్ర కోరిక. ఆమె వస్తే హేమచంద్ర శివచంద్రులనుచూచి — ఇటువంటి అల్లుళ్ళు దొరికారుకదా అని ఆనందిస్తుంది. తన్నూ, సుధనూ ప్రేమతో కావలించుకుంటుంది. వివాహవేళ మనుమరాళ్ళని ఆశీర్వదిస్తుంది.

మంగళవాయిద్యాలు మోగుతున్నాయి. పేరంటాళ్ళు మంగళహారతులు పాడుతున్నారు. ఒకవంక గానసభలు జరుగుతున్నాయి. పెళ్ళిపీటమీద దయానాథ్ అందాలకుప్పలా ఉన్నాడు. సభికులంతా అతన్ని ఆశీర్వదించారు.

చివరకు స్త్రీలంతావచ్చి పెళ్లికొడుకును లోనికి తీసుకుపోయారు. అంతా అతనిచుట్టూచేరి ఆచారప్రకారం పరిహాసాలు ఆడటం సాగించారు. ఇటువంటి లాంఛనాలు కొన్ని ముగిసినతరువాత వధూవరులను తెచ్చి పీటల మీద కూర్చోపెట్టారు. యోగ్యుడైనవరుడు! యోగ్యురాలైనవధువు! అని అందరూ సంతోషించారు. ఆశీర్వదించారు.

వివాహం అయింది. అంతఃపురంలో పెళ్ళికూతురు చెలికత్తెలంతా విజృంభించారు. దయానాథ్ చుట్టూచేరి పరిచయానకాలు ఆరంభించారు. తండ్రితోకూడా దయానాథ్ చాలదేశాలుతిరిగాడు, అనేక కష్టాలెదుర్కొన్నాడు. కాని ఎన్నడూ ఇటువంటి విషమపరిస్థితి దాపురించలేదు. కుర్రవాడికి ఏమితెలుస్తుంది ఆడవాళ్ళ భావవిన్యాసం!

బంధువులు, మిత్రులు చాలమందివచ్చారు పెళ్ళికి. ఈపెళ్ళిఅంటే ఇష్టంలేని సనాతనపరులుకూడా కమలాకాంతుని ధర్మనిరతిని ఎరిగి, విశ్వసించి పెళ్ళికి వచ్చారు. అందరూకలసి భోజనంచేశారు.

భోజనంతరువాత హేమచంద్రుడువచ్చి— "మీకృపవల్ల నాకు చాల మేలుఅయినది. మీ పట్టుదలవల్ల బంధువులు, మిత్రులు అంతావిచ్చేసి నా యింట్లో భోజనంచేశారు. మీ మూలాన కాకపోతే ఈదరిద్రునియింటికి ఎవరు వస్తారు?"— అన్నాడు కమలాకాంతునితో.

ఇద్దరూకలిసి బైటకువెళ్ళారు. వెన్నెల కన్నుల పండువుగా కాస్తోంది. అది వసంతరుతువు. చలిగాలి మెల్లగావీస్తోంది. ఇద్దరూ ఒకమైలు నడచి పోయి ఒకమామిడితోటలో ప్రవేశించారు. అక్కడ కొన్నివేలమంది విందారగిస్తున్నారు. ఇది కమలాకాంతుడు స్వయంగాచేసినయేర్పాటు. వచ్చినవారందరికీ— పురుషులకు ధోవతులు, స్త్రీలకు చీరలు ఇచ్చారు. పిల్లలకు రూపాయ చొప్పున పంచిపెట్టారు. కమలాకాంతుడు రాగానే వారంతా లేచినిల్చుని జయశబ్దం పలికారు. ఆదీనజనుల ఉల్లాసం, భక్తి, స్నేహభావమూచూచి అతని నేత్రాలు అశ్రుసిక్తము లైనాయి.

కమలాకాంతుడు హేమచంద్రుని అక్కడినించి మరొకచోటికి తీసుకు పోయి యిలాచెప్పాడు— "చూశావుకదా! వీరందరివుల్లాసం, భక్తిబోధలు! వీరంతా నాఆత్మీయులే. నీవూ, నేనూవలె వీరంతాకూడా హిందువులే. హిందూధర్మానుయాయులే. ప్రాచీనయుగంలో హిందువులంతా కలసిమెలసి భోజనపానాదులు చేస్తూనే వుండేవారు; అంటుదోషం వుండేదేకాదు. కులాభి

మానమంటూ లేశమాత్రమూ లేదు. నేడు ఏవేవో నియమనిషేధాలంటూ విడి విడిగా చెదరిపోయాం; జాతి దుర్బలమై పోయింది. మనమంతాకలసి జాతి ఐక్యత సాధించగలిగితే మనగౌరవం ఖండాంతరాలకు ప్రాకదా? ఇలా మన వారంతా ఏకం కాకపోతే మనధర్మోపదేశాలూ, రాజనైతిక ఆందోళన_అంతా వ్యర్థమేసుమా! మనహిందూజాతి ఐక్యతసాధించుకోగలిగిననాడు మనసాంఘిక రాజకీయ ఔన్నత్యాన్ని ఎవరూ అడ్డుపరచలేరు. మనభవిష్యదున్నతి మన చేతుల్లోనేఉంది. చూచావుకదా! ఈపదివేలమందీ మనఆత్మీయులే. వీరంతా హిందువులే అయినప్పుడు వీరిని మనజాతీయులేఅని ఎందుకు అంగీకరించరాదు? మనం బ్రతికినంతకాలమూ హిందూజాతి ఐక్యతకోసం కృషిచేసితీరాలి. మన హిందువులంతా ప్రాచీనయుగంలోవలె ఏకంగాఉండి, ఏకంగా స్వోన్నతి కోసం కృషిచేయ్యాలి.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA111B154
పుస్తకం పేరు	ధర్మ విప్లవం
తారీఖు	26/10/24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	123
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	NO
తయారు చేసినది	pragathi
పేజీలు విడదీసినది	sowmya
స్కాన్ చేసినది	Thasin
పరీక్ష చేసినది	prathyusha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good